RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 93 | శనివారం , జూలై 19 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-

# ఉమ్మడి ఏపికన్నా.. కెసిఆర్ హయాంలోనే దోపిడీ

- పాలమూరు ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడు
- అక్కున చేర్చుకుని ఎంపిగా గెలిపిస్తే మోసం చేసిండు
- కెసిఆర్ మోసపూరిత విధానాల వల్లనే పాలమూరు వెనకబాటు
- శ్రీశైలం నిర్వాసితులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం
- కాళేశ్వరం మూడేళ్లకే కూలడం నిర్లక్ష్యం కాదా
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- కెసిఆర్పదేళ్ల పాలనపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



**కొల్లాపూర్,తెలంగాణ పత్రిక :** తెలంగాణలోని ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ సీఎం అయ్యాక ఎక్కువ అన్యాయం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. పాల మూరు ప్రజలు ఆయన్ను అక్కున చేర్చుకుని ఎం పీగా గెలిపిస్తే ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు సీఎం శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతా నికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కేసీఆర్ మోసపూరిత పాలన వల్లే పాలమూరు ప్రాంతం వెనుకబడింది.

మిగతా 2లో...

# పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభు త్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దే శంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిప డ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని శికోహ్‌పూర్‌లో భూ ఒప్పందానికి

మిగతా 2లో...



# హామీల అమలుతో రేవంత్ సత్తా

- పథకాలను గట్టెక్కించే యత్నం
- సత్తా చాటుకునే నేతగా ప్రయత్నం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఉచిత బస్సు వచ్చింది. రుణామాఫీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్లు మొదలయ్యాయి. బిసిల రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ తీసుకుని వస్తున్నారు. ఇలా ఒక్కో పథకాన్ని గట్టెక్కించేందుకు అధికార కాంగ్రెస్ బలాన్ని సమీకరించుకుంటోంది. ఇచ్చిన హామీల కోసం నానా తంటాలు పడుతోంది. ఎందుకంటే కెసిఆర్ పాలనలో లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టిపోయారు. వాటి వడ్డీలు మోయలేని భారంగా మారాయి. వాటిని తీర్చుకుంటూనే ముందుకు సాగాలి. సకాలంలో జీతాలు ఇవ్వాలి.

మిగతా 2లో...

# ఒక్క కేసులోనూ ఆధారం చూపలడం లేదు

- లేనిపోని ఆరోపణలతో డైవర్షన్ పాలిటిక్స్
- సిఎం రేవంత్‌పై కెటిఆర్ మరోమారు విమర్శలు



**ఖమ్మం,తెలంగాణ పత్రిక :** తనపై టన్నుల కొద్దీ కేసులు పెట్టారని.. చివరికి గుండు సూదంత ఆధారం చూపలేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఖమ్మంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో ఆయన పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. ధైర్యం ఉంటే ఏం ఆధారాలు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో...

# జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కెసిఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

**జనగామ,తెలంగాణ పత్రిక :** జలవివాదాలు పరిష్క రించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పు పడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమి



టీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సం బంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు

మిగతా 2లో...

# రాసిపెట్టుకో..మరో పదేళ్లు మాదే అధికారం

- పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా
- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సిఎం రేవంత్ ఉద్ఘాటన



**కొల్హాపూర్,తెలంగాణ పత్రిక :** పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరుప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక

మిగతా 2లో...

# వివాదరహితంగా నీటి సమస్యల పరిష్కారం

- పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేశాకనే బనకచర్లపై ఆలోచన
- ఇరు రాష్ట్రాల సిఎంలతో భేటీకి కేంద్రం చొరవ మంచిదే
- తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొడుతున్న బిఆర్ఎస్
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** రాష్ట్రాలు వివా దరహితంగా ప్రాజెక్టులు కట్టుకోవాలని సిపిఐ నేత నారాయణ తెలిపారు. ప్రాజెక్టుల విష యం లో కేంద్రం సమావేశం ఏర్పాటు చేయడా న్ని స్వాగతిస్తున్నామని, నీటి అంశాలను కావా లనే రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శు క్రవారం నారాయణ మీడియాతో మాట్లాడారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో బిఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారని, తెలంగాణకు రేవంత్ అన్యా యం చేయడంలేదన్నారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డిపై విమర్శలు మానుకోవాలని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల అంశా న్నిఅనవసరంగా తెరపైకి తీసుకొచ్చారని దుయ్య బట్టారు. వెనకబడిన ప్రాంతాలకు నీరు అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం కోసం కేంద్రం సహాయం తీసుకోవాలని, కొంతమంది ప్రాంతీయ ధోరణి తో రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజ మెత్తారు. గతంలో బనకచర్ల ప్రాజెక్టు కంటే



ముందు హంద్రీనీవా, వంశధార లాంటి ప్రాజె క్టులను పూర్తి చేయాలని నారాయణ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యను పరిష్కరించే ందుకు కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేయ డాన్ని సీపీఐ స్వాగతిస్తుందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. తెలుగు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై

మిగతా 2లో...

# బిసి సిఎంను చేసే దమ్ముందా

- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్



**మెదక్,తెలంగాణ పత్రిక :** బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందినవా రని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్

మిగతా 2లో...

## హైడ్రా చర్యలతో అనేక
# చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని, చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు-చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట

మిగతా 2లో...

# మామునూరు ఎయిర్‌పోర్టుకు సహకరించిన కెసిఆర్

- వేగంగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులు
- నేడుపనుల పరిశీలనకు వస్తున్న మంత్రి అశ్వినీ వైష్ణవ్
- యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిసి పొడిగింపునకు ఆమోదం
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** వరంగల్ విమానాశ్ర యానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవు. కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం వేగంగా పూర్తి చేస్తోంది. కాజీపేట యూనిట్‌ను కోచ్, వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లోని భాజపా కార్యాలయంలో ఏర్పాటు- చేసిన



మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ కూడా రూ.200 కోట్లతో ప్రారంభమై మరో రూ.200 కోట్లు- పెరిగింది. కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3వేల ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రానికి అనేక కొత్త రైళు మంజూరు అవుతున్నాయి.

మిగతా 2లో...

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

మూడు పబ్బసులపై ఈగిల్ టీమ్ కేసు

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

## ఉమ్మడి ఎపికన్నా..కెసిఆర్

98వ జీవోలో నిర్వాసి తుల సమస్యను ఆయన పట్టించుకోలేదు. శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా ఇళ్లు కోల్పోయిన ప్రజలకు సాయం చేస్తానని చెప్పి మోసం చేశాడని అన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతా మని హామీ ఇచ్చి, దానిని కూడా విస్మరించారని ఆరోపించారు.పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసీఆర్ సరైన చర్యలు తీసుకోలేదని, 2019లో కాళేశ్వరం నిర్మించి 2023లో కూలిపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. జూరాల రిపేర్లను పట్టించుకోకపోవడాన్ని కూడా విమర్శించారు. పాలమూరులో దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం యంగ్ ఇండియా స్కూల్ను నిర్మిస్తు న్నాం. ఈ ప్రాంత అభివృద్ధి మా ప్రాధాన్యం అని సిఎం అన్నారు. కాంగ్రెస్ 14 సీట్లు గెలిచి ఉంటే మరిన్ని మంత్రిత్వ స్థానాలు వచ్చేవని చెప్పారు. కేసీఆర్ పాలనలో పాలమూరుకు అన్యాయం జరిగిందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే పాలమూరు పచ్చబడేది, కానీ ఆయన 10 ఏళ్ళు అధికారంలో ఉండి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. పాలమూరు బిడ్డలు కేసీఆర్ను ఎక్కువ చేర్చుకుని పార్లమెంట్కు పంపారు. సీఎం అయిన తర్వాత ఈ గడ్డకు ఆయన చేసిందేమిటి.. శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎందుకు న్యాయం చేయలేదు. జీవో 98 ద్వారా ఇవ్వాల్సిన పరిహారం ఎందుకు ఇవ్వలేదు. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుస్తానని చెప్పి కేసీఆర్ ఎందుకు మాట తప్పారు. అలంపూర్, అచ్చంపేట, కొల్లాపూర్ ప్రాంతాల్లో ఉన్న ఈ వర్గాలకు ఎందుకు న్యాయం చేయలేదు. కరీంనగర్ నుంచి పారిపోయి పాలమూరు వస్తే అండగా నిలబడ్డాం. పదేళ్ల పాలనలో ఈ ప్రాంతానికి సున్నం పెట్టింది మీరు కాదా? ఇప్పుడు దుఃఖం వస్తోందని కేసీఆర్ అంటున్నారు. మాదిగల పిల్లలకు వైద్య విద్య సీట్లు వస్తుంటే దుఃఖం వస్తోందా? పాలమూరు బిడ్డ 20 ఏళ్లు సీఎంగా ఉండాలని ఈ జిల్లా కంకణం కట్టుకున్నందుకు దుఃఖమొచ్చిందా? పాలమూరు వాసులు చేపలు పట్టుకోవాలి.. చెప్పులు కుట్టుకోవాలా? మా పిల్లలు రాజ్యాలు ఏలాలా? పాలమూరు పచ్చగా మారుతుంటే ఎందుకంత విషం చిమ్ముతున్నావు? ఈ జిల్లా అంటే ఎందుకింత చిన్నచూపు? కేసీఆర్కి మద్దతిస్తున్న ఆ పార్టీ జిల్లా నేతలు శ్రీనివాస్గౌడ్, నిరంజన్రెడ్డికి సిగ్గుందా. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తిచేయలేదు? కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్సాగర్, జూరాల ప్రాజెక్టుల పరిస్థితి ఏమైంది? ఒక్క కాళేశ్వరం కోసం రూ.లక్ష కోట్లు- ఖర్చు చేశారు. 2019లో కడితే.. 2023లో అది కూలింది. చిన్నగుడిసె వేసుకునేవాడు అయినా పదేళ్లు ఉండేట్టు నిర్మించుకుంటాడని అంటూ ఘాటు విమర్శలుచేశారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు ఎన్ని వందలకోట్లు ఖర్చు అయినా.. ఈ ఏడాది డిసెంబర్ 9లోపు నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చి భూమి సేకరిస్తాం. రానున్న రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలని నిర్ణయించాం అని రేవంత్రెడ్డి అన్నారు.

## పదేళ్లుగా మా బావను



సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్పూర్లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

## జలవివాదాలపై విషం

మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్ల÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## ఒక్క కేసులోనూ ఆధారం

దుబాయ్లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలి. నేను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదు. సీఎం రేవంత్రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. నేను ఏం చేసినా.. బాజాప్త చేస్తా. నేను ఏపీ మంత్రి లోకేశ్ను కలవలేదు.. ఒక వేళ కలిసినా తప్పేంటి? నారా లోకేశ్ నాకు మంచి మిత్రుడు.. ఆయనతో సత్సంబంధాలు ఉన్నాయి. ఆయన పక్క రాష్ట్రం మంత్రి.. నాకు తమ్ముడి లాంటి వారు. డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యం. నా విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు. రేవంత్రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదు. గాసిప్ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? బనకచర్ల విషయంలో సీఎం రేవంత్రెడ్డి అడ్డంగా దొరికిపోయారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారు. దిల్లీ కేంద్రంగా రాష్ట్రానికి మరోసారి ద్రోహం చేశారు. చంద్రబాబుతో చీకటి ఒప్పందం చేసుకున్నారు. 420 హామీల విషయంలో కాంగ్రెస్తో ఫుట్బాల్ ఆడటం ఖాయం అని కేటీఆర్ అన్నారు. శుక్రవారం కెటిఆర్ ఖమ్మం జిల్లాలో పర్యటించారు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ కార్యకర్తలతో ఏర్పాటు- చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్రెడ్డి మంత్రుల ఫోన్లు ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు. తన ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేయించడం లేదా? అని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతా అని అన్నారు. రేవంత్ ప్రెస్మీట్కు యువత దూరంగా ఉండాలను సూచించారు. రేవంత్ పిరికి సన్నాసాని.. చర్చకు రమ్మంటే పారిపోతున్నాడని ఫైరయ్యారు. రేవంత్రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని... చిట్చాట్లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని అన్నారు. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారని అన్నారు.

## రాసిపెట్టుకో..మరో పదేళ్లు

ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు.

మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## వివాదరహితంగా నీటి సమస్యల

చర్చించడం శుభ పరి ణామమని అన్నారు. శుక్రవారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. నదుల్లో రెండు రాష్ట్రాల నీటి వాటాలు తేలాకనే నీటి ప్రాజెక్టులపై ముం దుకు వెళ్ళాలని సూచించారు. రాయలసీమకు నీళ్ళు అవసరం అని తెలిపారు. ఏపీ, తెలంగా ణలో నీటి అంశాలను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్గా మారిన తరువాత సెంటిమెంట్ ఎగిరిపోయిం దని.. ఇప్పుడు సెంటిమెంట్లు- లేవంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రతి అంశంపై సెంటిమెంట్లతో రెచ్చగొడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ తెలంగాణ సీఎం అని.. ఎన్నుకోబడిన నేత అని నామినేట్ చేయబడిన వ్యక్తి కాదన్నారు. తెలంగాణకు రేవంత్ అన్యాయం చేయలేదని.. పొట్టివాడు గట్టి వాడు అని అన్నారు. రేవంత్ను విమర్శిస్తూ రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. నీళ్ళను అడ్డుపెట్టు-కుని రాజకీయాలు చేయడం తల్లిని అడ్డం పెట్టు-కుని రాజకీయం చేయడమే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి నీళ్లను అడ్డుకోవద్దన్నారు. రెండు రాష్ట్రాల్రు నీటి పంపిణీ ప్రాజెక్టులు సమస్యలు పరిష్కరించుకోవాలని సూచనలు చేశారు. నీటి ప్రాజెక్టుల గురించి సీపీఐ ఎప్పుడూ సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతిమయం అయిందని ఆరోపించారు. బనకచర్లపై మొదట మాట్లాడింది తానే అని చెప్పుకొచ్చారు. బనకచర్ల గురించి చంద్రబాబు అతిగా మాట్లాడారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్లను తెర మీదికి తెచ్చారన్నారు. కాంట్రాక్టర్లు, రాష్ట్రం , కేంద్రం కలిసి ప్రాజెక్టు కడతామని చెప్పారని.. బనకచర్ల గురించి మొదట మాట్లాడాల్సింది తెలంగాణ ముఖ్యమంత్రితో అని.. అలా చేయకపోవడం వల్ల విమర్శలు వచ్చి తెలంగాణ సీఎం వ్యతిరేకించారని చెప్పుకొచ్చారు. బనకచర్ల ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్టు కాదన్నారు. మొదట పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలన్నారు. బనకచర్ల 80 వేల కోట్ల ప్రాజెక్టు కాదని.. 2 లక్షల కోట్లు- అవుతుందని తెలిపారు. వివాద రహితంగా ప్రాజెక్టులు కట్టు-కోవాలని నారాయణ సూచనలు చేశారు.

## హైడ్రా చర్యలతో అనేక చెరువులకు

బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్దఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు- స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్ మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం.

## బిసి సిఎంను చేసే దమ్ముందా

బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్లో జరిగిన కార్యక్రమంలోమాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ.. మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీ-లను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## హామీల అమలుతో రేవంత్ సత్తా

సకాలంలో పెన్షన్లు ఇవ్వాలి. ఇవన్నీ ఓ విషమ పరీక్షగానే చూడాలి. అయితే ఇవన్నీ కాంగ్రెస్కు ఎక్కడ మంచి పేరు తెచ్చి పెడతాయో..స్థానిక ఎన్నికల్లో తమకు పరాభవం తప్పదేమో అన్న భయం ఇప్పుడు బిఆర్ఎస్లో ఆవరించింది. అందుకే బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. చంద్రబాబుతో కుమ్మక్కయ్యారని అంటున్నారు. బనకచర్లతో తెలంగాణ వట్టిపోతుందని బాదుకుంటున్నారు. ఇలా రోజుకొక డ్రామాతో బిఆర్ఎస్ నేతలు ప్రజల ముందుకు వస్తున్నారు. రుణమాఫీ పూర్తిగా చేయలేదని కొందరికే అందిందని, అందరికీ అమలు కాలేదని అంటున్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించి పారిపోయారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు.

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**హైదరాబాద్,జులై 18:** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు- చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు- సూర్య పేరొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది

## మూమునూరు ఎయిర్పోర్టుకు సహకరించిన కెసిఆర్

జోధ్పూర్, కచ్, అహ్మదాబాద్కు నేరుగా రైలు సర్వీసులు వస్తాయి. ఎంఎంటీఎస్ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించాం. ఎంఎంటీఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని కిషన్రెడ్డి తెలిపారు. ఆ నాటి ప్రధాని పీవీ నరసింహారావు హయాం నుంచి వరంగల్లో కోచ్ ఫ్యాక్టరీ కావాలని అనేక పోరాటాలు జరిగాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తుచేశారు. కోచ్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కి ప్రధాని మోదీ భూమి పూజ చేశారని.. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ 60 శాతం పనులు పూర్తి అయ్యాయని అన్నారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ పనుల పురోగతిని పరిశీలిస్తారని చెప్పారు. రైలు ఇంజన్, కోచ్, వ్యాగన్స్ ఉత్పత్తి అయ్యేలా ప్లాన్ చేస్తున్నామని.. ముందుగా రైలు ఇంజన్ తయారీ చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి అన్నారు. రాదు అనుకున్న పరిశ్రమను మోదీ తెలంగాణకు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వరంగల్కు మెగా టెక్స్ టైల్ పార్క్ తీసుకురావడం జరిగిందన్నారు. హైదరాబాద్తో పాటు- వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాలకులు మాత్రం హైదరాబాద్ చుట్టే ఆలోచన చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. వరంగల్ విమానాశ్రయానికి భూమి సేకరించి ఇవ్వాలని కేసీఆర్కు అనేక లేఖలు రాసినట్లు- తెలిపారు. కేసీఆర్ రాళ్లు వేయడం, విమర్శించడం తప్ప.. భూమి సేకరించి ఇవ్వలేదని విమర్శించారు. రైలు మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ వచ్చే ఏడాది ఉత్పత్తి ప్రారంభించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వరంగల్లో ఆధునికమైన కోచ్లు తయారు చేసే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. సుమారు మూడు వేల మందికి ఉపాధి అవకాశం దొరుకుతుందన్నారు. ఇక్కడ నివసించే రాజస్థాన్ ప్రజలు రైలు కావాలని కోరుతున్నారని.. రాజస్థాన్కు -ట్రైన్ ప్రారంభిస్తున్నామన్నారు. ఎంఎంటీఎస్ రెండో పేజ్ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందానికి కట్టుబడి లేదని అన్నారు.



యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ను విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. కొమురవెల్లి రైల్వే స్టేషన్ జనవరిలో భక్తులకు అంకితం చేస్తామని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా వచ్చే సంవత్సరం ప్రజలకు అంకితం చేస్తామని ప్రకటించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు. తెలంగాణకు మోదీ ఏమి చేశారన్న వాళ్లు వినాలి.. కళ్ళతో చూడాలన్నారు. ప్రధాని శంకుస్థాపనకు వస్తే రాకుండా ఆ నాటి ముఖ్యమంత్రి ఫాం హౌస్లో పడుకున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సదుపాయం కల్పిస్తున్నామన్నారు.. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటే జోక్యం చేసుకుంది అంటున్నారని.. జోక్యం చేసుకోకపోతే.. ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారని కేంద్రమంత్రి అన్నారు.

ఇద్దరు ముఖ్యమంత్రులను కూర్చోపెట్టాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. జడ్జిమెంట్ ఇవ్వడానికి ఇద్దరు ముఖ్యమంత్రులను పిలవలేదని స్పష్టం చేశారు. బనకచర్ల సమస్య పరిష్కారం కోసం పిలిచామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఒక పాలసీ.. అధికారంలో లేనప్పుడు మరొక్క పాలసీ అవలంబిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక పాత్రలు పోషించారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రానికి జోక్యం చేసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందని.. ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశాన్ని బీఆర్ఎస్ తప్పు పట్టడం ఏంటి అంటూ ప్రశ్నించారు. ఒక రాష్ట్రానికి అనుకూలంగా.. మరొక రాష్ట్రానికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వరన్నారు. కృష్ణా, గోదావరి జలాలపైన ఇద్దరు ముఖ్యమంత్రులు వేరు వేరు ఎజెండాలతో వచ్చారని చెప్పారు. గోదావరి జలాల వినియోగంపైన రేవంత్ రెడ్డి ఏదైనా కార్యాచరణ రూపొందించారా అని ప్రశ్నించారు. కేంద్రాన్ని, మోదీని విమర్శించడమే పనిగా పెట్టు-కున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రాష్ట్రాలకు న్యాయం చేయాలనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూసే బాధ్యత కేంద్రానిదన్నారు. బ్రిటీ-ష్ కాలంలో ఉన్న రిజర్వేషన్లను ముస్లిం రిజర్వేషన్లు ఎట్లా అవుతాయని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ ముస్లింల పేరు మీద పది శాతం రిజర్వేషన్ ఇచ్చిందన్నారు. పది శాతం పోతే బీసీలకు దక్కేది 32 శాతం మాత్రమే అని అన్నారు. దీనివల్ల బీసీలకు మేలు జరుగుతుందా.. అన్యాయం జరుగుతుందా ఆలోచించాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పక్కన పెట్టి బీసీలకే ఇవ్వాలనదే బీజేపీ విధానమని స్పష్టం చేశామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు

## అనంతపల్లి స్కూల్లో సమస్యలపై స్పందించిన కాంగ్రెస్ మండల కార్యదర్శి హల్వాల ధర్మయ్య





**బోయినపల్లి(తెలంగాణ పత్రిక, జులై,18) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంత పల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు స్కూలులో నీటి సమస్య ఉందని తెలుసుకున్న బోయినిపల్లి మండల కాంగ్రెస్ కార్యదర్శి హల్వాల ధర్మయ్య ఈరోజు స్కూలుకు వెళ్లి సమస్యలు చూసి వాటిని పరిష్కరిస్తానని చెప్పడం జరిగింది బోరు నుండి నీరు ట్యాంకు పైకి వెళ్లే పైపులైన్స్ పగిలిపోవడం ముఖ్యంగా వంటగదిలో కరెంటు వైర్లు తెగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలుసుకుని పరిస్థితి చూసి సమస్యలు రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తానని కాంగ్రెస్ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య,చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఏదైనా పెద్ద సమస్య ఉంటే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని చెప్పడం జరిగింది.

## బాసర అమ్మవారిని దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు





**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూలై 18 తెలంగాణ పత్రిక :** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు శుక్రవారం ఉదయం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధికి వచ్చిన మంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు వేద మంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం అర్చకులు మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే మహంకాళి, దత్తాత్రేయ స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం వసతి గృహంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంత్రికి నిర్మల్ పెయింటింగ్స్



చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అన్ని ఆలయాలను దశలవారీగా అభివృద్ధి చేస్తోందని, బాసర నూతన ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలుపై ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అంతకుముందు ఐఐఐటి వసతి గృహంలో మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ పాఠక్, ఈవో సుదర్శన్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్షా,తొమ్మిది మందికి జరిమానా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18 :**మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 11 మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం సెకండ్ క్లాస్ మెజి స్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 09 మందికి 14500 /- రూపాయలు జరిమానా విధించారు. 1 నిజామాబాద్ ఆదర్శనగర్ లోని చల్లవరశోక్ కి ఒకరోజు జైలు శిక్ష ,2. మోపాల్ మండలంలోని భూమయ్య అను వ్యక్తికిమూడు రోజుల జైలు శిక్ష విధించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పలు కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. కాలనీలలో జరగబోయే బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్సీ కి అందజేశారు.

## యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు



**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై18 :**తల్లాడ మండలంలో తెల్లవారు జామునే సొసైటీ వద్ద రైతులు పడిగాపు. యూరియా కొరత రైతులను నిరాశకు గురిచేస్తుంది వ్యవసాయ సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు తల్లాడ సొసైటీకి కేవలం 2000 యూరియా కట్టలు మాత్రమే వచ్చాయి ఇందులో సగం రికమండేషన్ కు పోగా మిగిలినవి పెద్ద స్థాయి రైతులకు మాత్రమే అందినాయి. దీనిపై తల్లాడ మండల సీఈవో ను ప్రశ్నించగా 440 మంది రైతులకు మాత్రమే యూరియా అందించామని సమాచారం ఒకే కుటుంబం నాలుగు ఆధార్ కార్డ్స్ తీసుకురావడం వల్ల 5 నుంచి 10 కట్టలు తీసుకు వెళ్ళడం జరుగుతుంది అందువల్ల 1 లేదా 2 కట్టలు తీసుకోవాలి అన్న చిన్న రైతులకు యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్నారు. బయట షాపుల దగ్గర యూరియా కొనుగోలు చేద్దామంటే ఒక బస్తాకి 150 నుంచి 200 ఎక్కువ డబ్బు చెల్లించాల్సి వస్తుంది దీనిపై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

తెల్లవారుజాము నుంచి మూడు గంటల వరకు వేచి ఉన్న కొందరికి మాత్రమే యూరియా దక్కిందన్నారు. రైతులకు సరిపడా అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు ఇస్తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదు. వారానికి.

నెలకు మాత్రమే ఒక లారీ లోడు వస్తుందని అధికారులు తెలిపారు దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా అందేలా చూడాలని రైతులు తెలిపారు..

## మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులు అని కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటు

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్ ప్రజలు నమ్మబోరని కుత్బుల్లాపూర్ బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చూపిస్తూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడంపై మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ కొంపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు వివిధ పన్నుల రూపంలో చెల్లించిన నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకోవడడం కాంగ్రెస్ నాయకులకు తగదన్నారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానంలో ప్రతిపాదించిన పనులకు కొంపల్లి మున్సిపల్ పరిధిలోని ఇళ్ల రిజిస్ట్రేషన్ల ద్వారా మున్సిపల్ కు వచ్చే ఆదాయం



ద్వారా వచ్చే నిధులను నేడు ప్రత్యేక నిధులుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు అసలు ఏ నిధుల కింద ఈ అభివృద్ధి పనులను మంజూరు చేయించారో ప్రజలకు తెలియజేయాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు అబద్ధపు హామీలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుంటే, కుత్బుల్లాపూర్ లోని నాయకులు మున్సిపల్ నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తూ "యథా లీడర్… తథా క్యాడర్" అనే రీతిలో తయారయిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా అబద్దాలు చెప్పడం మానుకొని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అభివృద్ధి విషయంలో అధిష్టానంతో మాట్లాడి ఎన్ని నిధులు తెస్తారో చెప్పాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రత్యేక నిధులు తెప్పించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామంటే నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం విషయంలో పార్టీలకతీతంగా అభివృద్దే ఎజెండాగా ముందుకు వచ్చి పనిచేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చింతల దేవేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ మధు యాదవ్, మాజీ వార్డు సభ్యులు గిరి యాదవ్, మహేష్ యాదవ్, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల లక్ష్మణ్, సీనియర్ నాయకులు నరహరి నత్తి, సన్న వేణు, మహమ్మద్ ఖాదర్ షన్ను భాయ్, మురళీ, విజయ్ కుమార్, చంద్రకాంత్, రియాజుద్దీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల కంట నీరు తుడిచే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18:** ఈ రోజు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి జిల్లా బీజేపీ నాయకులు కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డి ని కలసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావం, సాగునీటి కొరతతో నిజామాబాద్ జిల్లాలో రైతన్నలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. భూములు ఎండిపోయాయి, విత్తనాలు వేసిన పొలాలు బూడిదైపోతున్నాయి. ఈ గంభీర పరిస్థితిని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం గాఢ నిద్రలో ఉంది. రైతుల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోంది. నిజాంసాగర్



కెనాల్ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు."రైతు బతుకుబండిని చీల్చే విధంగా వ్యవహరిస్తోంది ప్రభుత్వం. ఇది ఎంతకాలం చూసి ఊరుకుంటాం? విత్తనాలు వేసిన రైతన్నలు నీరు లేక నిలువెల్ల నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలి. లేకపోతే రైతుల పక్షాన బీజేపీ వారం రోజుల్లో ఆందోళనలు చేపడుతుంది."బీజేపీ రైతులకు అండగా ఉంది. రైతు ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు రైతులను మరిచిపోయింది. ఇది శోచనీయం. అవసరమైతే, ప్రతి మండలంలోని రైతులతో కల్సి కలెక్టరేట్ వద్ద ధర్నాలు, రాస్తారోకోలు చేస్తాం. తెలియచేశారు ఈ కార్యక్రమం లో రూరల్ కకన్వీనర్ పద్మారెడ్డి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయ కులు మాస్టర్ శంకర్, పంచారెడ్డి శ్రీధర్, ప్రమోద్,జగన్ రెడ్డి, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- స్నేహ సొసైటీ సిద్దయ్య, స్నేహ సొసైటీ అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 18 :**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేది బోనాలు అని స్నేహ సొసైటీ సిద్దయ్య,స్నేహ సొసైటీ అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. శుక్రవారం నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఆవరణంలో సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మొదట స్నేహ సొసైటీ ఆవరణలో డప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారికి బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆడపడుచులకు తాంబూళం అందజేసి ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో బోనాల




పండుగ ఘనంగా జరిగింది. డప్పు చప్పుళ్లు, నృత్యాల నడుమ మహిళలు తలపై బోనాలు మోసుకుంటూ స్నేహ సొసైటీ నుండి హౌసింగ్ బోర్డు కాలోనీ పోచమ్మ మందిరానికి ఊరేగింపుగా తరలివెళ్లారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ఒడిబియ్యం, వస్త్రాలు,నైవేద్యాలు సమర్పించారు. నిజామాబాద్ జిల్లా ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని,మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఆనందోత్సహాల మధ్య ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు. స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బోనాల పండగ నిర్వహించడం ఎంతో శుభ సూచకమని అమ్మవారి దయ వివిధ విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు,అవరోధాలు లేకుండా ఎలాంటి మహమ్మారిలు రాకుండా చూడాలని కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి సిరిసంపదలతో విరజిల్లాలని కోరుతూ అమ్మవారికి బోనాలను సమర్పించుకోవడం జరిగిందని అన్నారు. దేశ రైతులు, సైనికుల తో పాటు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందులో మనం ఉండాలని కోరుకున్నారు. బోనాలు కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్లు వంశీ ప్రియ, సుచి మరియు ప్రశాంతిలు బోనాలు ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి కోఆర్డినేటర్ కిరణ్మయి స్నేహ టీవీ ప్రోగ్రాం మేనేజర్ బాలరాజు ట్రాంజెండర్ల నాయకులు జరీనా,గంగా,శ్యామల, ఆరతి,పాల్గొన్నారు. వీరితోపాటు స్నేహ టి ఐ జిఎన్ఎమ్ కౌన్సిలర్ అవుట్ రీచ్ వర్కర్లు,ఫీల్ ఎడ్యుకేటర్లు,మహిళ సెక్స్ వర్కర్లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు అధైర్య పాడదొద్దు అండగా ఉంటాం బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు

**జహీరాబాద్ ప్రతినిధి జులై 18(తెలంగాణ పత్రిక) :**గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో జహీరాబాద్ పట్టణంలోని హెూతికే వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 36 కోట్ల వ్యయంతో 660 డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించడం జరిగింది రాజకీయాలకతీతంగా అధికారులు లాటరీ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది2023 సంవత్సరం అక్టోబర్ 7 అప్పటి జిల్లా మంత్రివర్యులు హరీష్ రావు గారు స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు గారితో కలిసి లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలను అందజేశారురెండు సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఇప్పటికీ అధికారులు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అప్పజెప్పలేరు ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ సీనియర్



నాయకుడు నామారవి కిరణ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్లను లబ్ధిదారులకు అందజేయడంలో ప్రస్తుత ప్రభుత్వ అధికారుల అలసత్వం తగదని అన్నారు గతంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందించిన కూడా తిరిగి అధికారులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయడం వల్ల లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు అని అన్నారు లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ లను అప్పజెప్పాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు బండి మోహన్ పట్టన పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ యాకూబ్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు రాకేష్ ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప సినియర్ నాయకులు తులసి పూరషోత్తం రెడ్డి నర్సింహా రెడ్డి అలీ గణేష్ నరేష్ రెడ్డి దీపక్ అప్పి ప్రవీణ్ మెస్సి తదితరులు పాల్గొన్నారు

## జూలై 23న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాలు

**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 18:**తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు.

కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద వామపక్ష విద్యార్థి



సంఘాల ఆధవర్యంలో బంద్ జయప్రదం చేయాలని వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి. ఖాళీగా ఉన్న టీచర్,ఎమ్ ఈ ఓ ,డి ఈ ఓ పోస్టులను భర్తీ చెయ్యాలని .ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి .పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి. విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని .ఈ బంద్ విజయవంతానికి విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాలు సహకరించాలని వారు కోరారుఈ సమావేశంలో ఏ ఐ ఎస్ ఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్ ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్పిడిఎస్ యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుతాటి రాణా ప్రతాఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు కేశబోయిన రాము యాదవ్ ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి అసంపెల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సింహవాణి మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పణ

- వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలి
- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 18తెలంగాణ పత్రిక :**లాల్ దర్వాజా సింహవాణి మహంకాళి అమ్మవారికి బోనాలు సందర్భంగా శుక్రవారం పాతబస్తీ లోని లాల్ దర్వాజా సింహవాణి శ్రీ మహంకాళి దేవాలయంలో బంగారు బోనంను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అధికారులు,అర్చకులు,ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేదీ19, 20, 21 లలో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు రావడం జరుగుతుందని, వచ్చే భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా



పటిష్ట చర్యలు చేపట్టాలని అలాగే విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది అందు బాటులో ఉండాలని అలాగే నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అదేవిదంగా లాల్ దర్వాజా ప్రాంతంలోని చేపట్టిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులను వివరాలు తెలుసుకొని ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు.

లాల్ దర్వాజా సింహ వాణి దేవాలయం తో పాటు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాల్లో కూడాపండుగ శోభ కనపడే విధంగా అన్ని ఏర్పాట్లు ఘనంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఆలయ చైర్మన్ బి.మారుతి యాదవ్,తహసీల్దార్ ప్రవీణ్ కుమార్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్ Epaper.Telanganapatrika.in



# విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 23,న విద్యాసంస్థల బంద్

- ప్రభుత్వ విద్య రంగం పరిరక్షణకై ఉద్యమిద్దం
- ఫీజులు నియంత్ర చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ప్రభుత్వ పాఠశాల కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు, ఏఐఎఫ్ డి ఎస్




**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): విద్యారంగ సమస్యల పరిష్కారానికై :**ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజులను నియంత్రించాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు స్థానిక తొర్రూరు శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాలలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్ జిల్లా నాయకులు ఎండి అమీర్ , జిల్లా నాయకులు బానోతు రవీందర్ , గుగులోత్ అరుణకుమార్ మాట్లాడుతూరాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపించడం లేదని విమర్శించారు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల మీదున్న ప్రేమ ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యాసంస్థల మీద లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం లాలూచీ విధానానికి నిదర్శనం అన్నారు ఎవరికివారు ఇష్టానుసారంగా వారికి నచ్చిన విధంగా ఫీజులు నిర్ణయించుకొని విద్యార్థుల నుండి మొక్కుపిండి వసూలు చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు పాఠశాలలో వ్యాపార కేంద్రాలుగా మార్చుకొని స్టేషనరీ సైతం తమ పాఠశాలలోనే విక్రయిస్తూ విద్యావ్యవస్థకే మచ్చ తెచ్చే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల తీరు కనిపిస్తుందన్నారు డొనేషన్ల పేరుతో పాటు ఫీజులు అధికంగా వసూలు చేయడంతో పాటు యూనిఫాంలో పుస్తకాలు తమ వద్ద కొనుగోలు చేయాలంటూ తల్లితండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు. 23న జరిగే బంద్ కు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థి తల్లిదండ్రులు బంద్ కు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లకావత్ సతీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, పిడిఎస్యు నాయకులు శ్యామ్, ఏఐఎఫ్డిఎస్ రామ్ చందర్, విష్ణు, మనోజ్, రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు

# భూ అక్రమణ పై చర్య తీసుకోవాలి బిజెపి భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్రెడ్డి డిమాండ్ చేశారులి



**అక్కంపేట మండల్ 18 తెలంగాణ పత్రిక :**సిద్దిపేట జిల్లా జనగాం జిల్లా సరిహద్దు భూమినీ అక్కన్నపేట్ మండల్ పరిధిలోని సరిహద్దు లో గల భూమిని జనగాం జిల్లా కు చెందిన బొత్తలపర్రె గ్రామానికి చెందిన వారు 150 నుండి 200 ఎకరాల వరకు అక్రమించుకున్నారు కానీ అక్కన్నపేట మండలానికి చెందిన రెవెన్యూ శాఖ వారు పలుమార్లు వివరణ కోరిన దాటవేత ధోరినితో మొద్దు నిద్రపోతున్నారు తప్ప సరైన సరిహద్దులు పెట్టి అట్టి భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన రెవెన్యూ వారు నిమ్మకు నీరు ఏతిట్టుకూడా వ్యవహరిస్తున్నారు తేదీ 22 /05/ 2025 నాడు రెండు జిల్లాల సర్వేలు పంచనమ్మ చేయగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట్ మండలానికి చెందిన 150 నుండి 200 ఎకరాలు భూమిని బోతలపర్రే గ్రామానికి అప్పగించడం జరిగింది అందులో గిరిజనులకు పట్టా ఇచ్చిన భూమిలో కూడా తరిగొప్పుల మండలానికి అప్పగించడం జరిగింది ఈ యొక్క సర్వేర్లు జనగాం సర్వేర్ లకు కుమ్మకై అక్కన్నపేట మండలానికి చెందిన భూమిని తప్పుడు పంచనామా ను ఇవ్వడం జరిగింది ఆ యొక్క పంచనాలను ఆపి మళ్లీ రీసర్వ్ పెట్టాలని లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి అధికారులకు డిమాండ్ చేశారు ఆర్ ఐ ఎమ్మార్వో సర్వేర్ లకు ఏమాత్రం సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు వాస్తవాలు గ్రహించి తప్పుడు పంచనామను ఆపి రిసర్వ్ చేయించాలని కోరారు 2008 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ కరీంనగర్ జిల్లాకు చెందిన జిల్లా కలెక్టర్లు చెప్పిన హద్దులను పక్కనపెట్టి ఇప్పుడు వచ్చిన దొంగ సర్వేర్లు తప్పుడు పంచనామాలు ఇచ్చి ఈ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు అన్యాయం జరుగుతుందని కోరారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ పార్టీ నాయకులు మోహన్ నాయక్ కళ్యాణ్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ది విద్యార్థుల మహా ప్రదర్శన




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 18 :** పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ఎన్ఈపీ 2020 నీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ,వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థి మహా ప్రదర్శన బోధన్ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్: కర్క గణేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పెండింగులో ఉన్న సుమారు 8వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఫీజు బకాయిల చెల్లింపులో కేసీఆర్ ప్రభుత్వం అవలంబించిన నిర్లక్ష్య పద్ధతులనే,కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించడం బాధాకర మన్నారు.వేల కోట్ల రూపాయల ఫీజులు బకాయిలతో ఇబ్బందులు పడుతున్న యాజమాన్యాలు, విద్యార్థుల వద్ద ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయన్నారు. ఫీజులు కట్టలేని విద్యార్థులు, సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిణామాలు పేద, మధ్యతరగతి విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతను తెలియజేస్తున్నాయని ఆరోపించారు.విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోవైపు గురుకులాలు, కేజీబీవీలు సమస్యలకు నిలయాలుగా మారాయన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలు సౌకర్యాలు కల్పించకుండా,ఫీజుల దోపిడికీ పాల్పడుతున్నాయన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలన్నారు.ఇంటర్ విద్యార్థు లకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. యూనివర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఫీజుల బకాయిలను చెల్లించాలని,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే పీ.డీ.ఎస్.యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో పుస్తకాల పంపిణీ ఇంకా పూర్తి కాలేదన్నారు. బెస్ట్ అవైలబుల్ 200 కోట్లు ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ విద్యార్థులకు వెంటనే పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు.అన్ని గురుకులాలు,కేజీబీవీలకు సొంత భవనాలు,ప్రభుత్వ స్కూళ్లల్లో టాయిలెట్స్, స్వచ్ఛమైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల డిమాండుకు అనుగుణంగా సీట్లను పెంచాలన్నారు.సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థులకు ఫ్రీ బస్ పాసులు ఇవ్వాలని,అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా కన్వీనర్ మోసిన్,ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు నాగరాజు, పి.డి.ఎస్.యు.జిల్లా నాయకులు నసీర్, సందీప్, సృజన్,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు దినేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు,పిడిఎస్యు జిల్లా నాయకులు సాయినాథ్, శ్రీకాంత్,ఏఐఎస్బి జిల్లా నాయకులు శంకర్,రాజన్న,నాగరాజు, విద్యార్థులు,విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపిని గెలిపిస్తాం బిజెపి మండలం అధ్యక్షుడు హరీష్





**తెలంగాణ పత్రిక/కొల్చారం/వచ్చే :**స్థానిక సంస్థల ఎన్నికల్లో కొల్చారం మండలాన్ని కైవసం చేసుకుంటామని మండల బిజెపి అధ్యక్షుడు పంతులు హరీష్ పటేల్, కొల్చారం మండల ఇన్చార్జి చంద్రం గౌడ్ లు అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం కు భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన తర్వాత మొట్టమొదటిసారి జిల్లా పర్యటనకు వచ్చిన భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కు శుక్రవారం భాజాపా కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొల్చారంలో భాజపా కార్యకర్తలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ను శాలివాలతో సన్మానించారు. అనంతరం కొల్చారం నుండి ఏడుపాయల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలని సమాయత్తం చేయడానికి జిల్లా పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు వల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సామల యాదగిరి, కొల్చారం, కౌడిపల్లి మండల శాఖ అధ్యక్షులు పంతులు హరీష్ పటేల్, కాజీపేట రాకేష్, బిజెపి నాయకులు రాజేందర్ గౌడ్, శేఖర్ యాదవ్, పూల్ సింగ్, చిట్కుల గిరి, నాని, లింగం, వెంకట్, అరుణ్, మహేష్, ప్రకాష్, తమ్మలి సంతోష్, గంగరాజు, అరుణ్ గౌడ్, అనిల్, చంద్రశేఖర్ కొల్చారం, కౌడిపల్లి, నర్సాపూర్, హత్నూర, చిలిపి చెడ్ మండలాలకు చెందిన పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు, సూపర్ స్టార్ సూపర్ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్నమలై అంజిరెడ్డి ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

# ప్రభుత్వ భూములు ప్రైవేట్ వెంచర్ రోడ్లకి

- అధికారుల సహకారం లేనిదే ప్రభుత్వ భూముల్లో రోడ్లు ఎలా నిర్మిస్తారు ఆకుల సతీష్






**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ప్రైవేటు రోడ్లు వేయడానికి రెవెన్యూ అధికారులు అండ పుష్కలంగా ఉందని ఆకుల సతీష్ ఆరోపించారు. సర్వే నెంబర్ 166/3 లో లవాన్ పట్టా భూమిలో రెవెన్యూ అధికారులు అనుమతి లేకుండా దాదాపు 5 ఎకరాలలో 40 ఫీటిలో రోడ్డు నిర్మాణం జరుగుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా వారికి సహకరిస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని దుండిగల్ ఎంఆర్ఓ కమిషనర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ప్రైవేట్ వెంచర్లైన రుద్ర/జే ఎన్ ఎస్ కన్స్ట్రక్షన్ కోసం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఎమ్మార్వోకి లెటర్ రాయడం, రెవెన్యూ అధికారులు సర్వే చేసి సహకరించడంతో ప్రభుత్వ సర్వే నెంబర్ 166/3 లో దాదాపు 5 ఎకరాల స్థలంలో కలెక్టర్ నుంచి ఎన్ఓసి లేకుండానే ప్రైవేట్ వెంచర్ వాళ్ళు రోడ్డు నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారుల అండ లేకుండా ఎలా కొనసాగుతుందన్నారు. సర్వే నెంబర్ 166/3 లో గత ఫిబ్రవరి నెలలో రైతులు చిన్నపాటి నిర్మాణాలు చేపడితే నోటీసులు ఇచ్చి కూల్చివేసిన ఎమ్మార్వో నేడు ఇంత పెద్ద రోడ్డు జరుగుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అంతేకాకుండా మల్లంపేట నుంచి బాచుపల్లి వరకు, బౌరంపేట నుంచి ప్రగతి నగర్ వెళ్లే దారికి మాస్టర్ ప్లాన్ ఉన్నా ఆ రోడ్డు ఏర్పాటుకు, రోడ్డు వేయడానికి శ్రద్ధ చూపని కమిషనర్ ప్రైవేట్ వెంచర్ వారి కోసం హడావిడిగా లెటర్లు రాయడంలో ఆంతర్యం ఏంటని అన్నారు. ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేట్ వెంచర్ రోడ్డు నిర్మాణానికి పై స్థాయి నాయకులతో ఫోన్లు చేయించి నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నిర్మాణ పనులకి ముఖ్యమంత్రి ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చిందని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. ఓవైపు ప్రభుత్వ భూములను కాపాడాలని హైడ్రా చర్యలు తీసుకుంటుంటే మరోవైపు స్థానికంగా ఉన్న ఓ కాంగ్రెస్ లీడర్ సీఎం ఆఫీస్ పేరు చెప్పి అక్రమాలకు సహకరించడం ఎంత వరకు సమంజసం అన్నారు. ప్రభుత్వ భూముల్లో ప్రైవేట్ వెంచర్ వాళ్ళు రోడ్డు నిర్మాణాలు చేపడితే వాటిని ఆపడమే కాకుండా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే గతంలో ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తూ వారికి సహకరిస్తున్న దుండిగల్ కమిషనర్, ఎమ్మార్వో పై నిబంధనలకు అనుగుణంగా, శాఖాపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నేరేడుచర్ల (తెలంగాణ పత్రిక) జూలై 18 :**నేరేడుచర్ల మండల కమిటీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి,కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో దొండపాటి అప్పిరెడ్డి అరబండి సురేష్ బాబు నాగాండ్ల శ్రీధర్ చిత్తలూరి సైదులు రాపోల్ నవీన్ ఇంజమూరి రాములు అనంతు శ్రీను పిచ్చిరెడ్డి చిన్నబోయిన సైదులు పల్లెపంగా నాగరాజు ఇంజమూరి రాజేష్ నేరేడుచర్ల మండల మరియు పట్టణ టిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ మోపాల్ మండల కార్యకర్తల సమావేశాల కరపత్రాలు విడుదల



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18 :**నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి డా:నిరడి లక్ష్మణ్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 7 మండలాల కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తామని,21వ తేదీన నిజామాబాద్ మండలం,23 న మోపాల్ మండలం ఇలా వరుసగా 7 మండలాల కార్యకర్తల సమావేశాలను 30వ తేదీ వరకు పూర్తి చేసుకొని వచ్చే ఆగస్టు 5వ తేదీన నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మోపాల్ మండల కార్యకర్తల సమావేశాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పోతే ప్రవీణ్,ఉపాధ్యక్షుడు షకీల్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి నరేష్,కార్యదర్శి ప్రభు,నిజామాబాద్ మండల అధ్యక్షుడు రవి,మోపాల్ మండల అధ్యక్షుడు రోడ్డ అనిల్ పాల్గొన్నారు.

# వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల స్వామి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పీట్ల శ్రీదర్ ను గ్రేటర్ హైదరాబాద్ వడ్డెర సంఘం అధ్యక్షుడు దండుగుల స్వామి గురువారం మర్యాద పూర్వకంగా కలిసారు. జాతీయ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన శ్రీధర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని వడ్డెర కులస్తులను ఎస్టీల జాబితాలో చేర్చాలని కోరారు. ఇందుకోసం వడ్డెర కులస్తులంతా ఏకమై జాతీయస్థాయిలో పోరాటాలు చేసి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లను గుర్తించి అన్ని పార్టీలు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వడ్డెర్లు ఐక్యమత్యంతో ఉద్యమించి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నారు.

# పట్టా పాస్ బుక్కులున్నలి లిరైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపుకా



**అక్కన్నపేట మండల్.18. తెలంగాణ పత్రిక :**ర్దులు తప్పనిసరిగా చేసుకోగలరు లేనిచో ప్రభుత్వానికి సంబంధించిన పథకాలు అయినటువంటిలి పి ఎం కిసాన్(2000) డబ్బులు, సబ్సిడీ పై ఇస్తున్న ఎరువుల బస్తాలు,పంట దిగుబడి కొనుగోళ్లకు మద్దతు ధర మరియు పంట రుణాలు నిలిపివేయబడతాయి కావున ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.ఈ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతుకి ఆధార్ నంబర్ వలె ప్రత్యేక గుర్తింపు నంబర్ ఇవ్వబడును .దీనికి కావలసినవి: 1. రైతు ఆధార్ కార్డు 2. ఆధార్ లింక్ ఉన్న ఫోన్ కొరకు ఇట్లుమీ వ్యవసాయ విస్తరణ అధికారిలి సబిహ అక్కన్నపేట

## నల్లపోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి చంద్రగిరి నగర్ లో బోనాలు సందర్భంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో అభిషేకం మరియు ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, సాయి ప్రతాప్, మురళీకృష్ణ, చందు, వెంకట్, సాయి, పాండు, విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నా బాహు సాటే 54వ జయంతి వేడుకలు



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 18 :-**భారతీయ సాహితీ సామ్రాట్ తన సాహిత్యంతో దళిత సమాజాన్ని ఏకం చేసి ఏకతాటిపై నిలబెట్టిన మహోన్నత వ్యక్తి అన్నా బాహు సాటే అని అన్నా బాహు సాటే సంగం నాయకులు మరియు దళిత సంఘాల నాయకులు అన్నారు. అన్నా బాహు సాటే 54వ జయంతి కార్యక్రమం ఇచ్చోడా పట్టణంలోని అన్నా బాహు సాటే చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో అన్నా బాహు సాటే సంఘం అధ్యక్షులు జన్నారపు సాహెబ్రావ్. ప్రధాన కార్యదర్శి దుబ్బాక సుభాష్. సభ్యులు కాశిపాక విష్ణు.కల్లేపల్లి రాజు.జెల్ల నర్సయ్య. రేణిగుంట సురేష్. కొల్లూరి శేఖర్. మరియు మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంగి దేవేందర్ ను పరామర్శించిన ఈరావత్రి అనిల్,మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18:ఈ రోజు వేల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అనుచరులు తెరాస గుండాల చేతిలో దాడికి గురై నిజామాబాద్ లోని మెడి కవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూన్న రాష్ట్ర ఎన్ ఆర్ ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు నంగి దేవేందర్ ను రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ చైర్మన్ ఈరావత్రి అనిల్ , రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పరామర్శించినారు.

## టీయూ డబ్ల్యు జే హెచ్ 143 జిల్లా నూతన కార్యవర్గం





మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :టియూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక జరిగినట్లు ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ తెలిపారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసినా కార్యక్రమంలో ఆయ న జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అడ్లగట్ట గంగాధర్ కోశాధికారిగాకటుకం రాజేశ్ ఉపాధ్యక్షులుగా కనుక సంజీవ్.. అర్గనైజింగ్ సెకరెట్రీగా తోకల పవన్ ప్రచార కార్యదర్శిగా రుద్ర రాంప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శికారి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ఎలాక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ నూతన కార్యవర్గనికి అభినందనలు తెలిపారు.

## వేములవాడ పట్టణంలో హంసిని డిజి స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు





వేములవాడ, జూలై,18, తెలంగాణ పత్రిక :వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్ ,ధార్మిక లిటిల్ జీనియస్ స్కూల్ విద్యార్థులను భీమేశ్వర గార్డెన్స్ లోని బాక్స్ క్రికెట్ ,స్విమ్మింగ్ పూల్ , షటిల్, ఫుట్ బాల్ , ఇతర ఆటలు ఆడించారు, ముఖ్యంగా బాక్స్ క్రికెట్ అనేది ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా ఆడుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ ఇది రెండు రోజుల షెడ్యూల్ అని ఇందులో భాగంగా హై స్కూల్ పిల్లలు ఇవాల , ప్రైమరీ ,ధార్మిక స్కూల్ పిల్లలు రేపు ఉత్సాహంగా పాల్గొంటారని వీటివల్ల పిల్లలు ఎంతో ఆనందంగా ఫీల్ అవుతున్నారని హంసిణి అంటేనే ఒక యూనిక్ క్వాలిటీ సింబల్ అని అన్నారు కార్యక్రమంలో విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జూలై 18 :-బోథ్ మండలం లోని పట్నాపూర్ లోని ఆశ్రమ బాలుర హాస్టల్ లో సోనాల వైద్యాధికారి నవీన్ రెడ్డి ఆధ్వర్యం లో శు క్రవారం రోజునా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.
విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే సీజనల్ వ్యాధుల గురించి వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏం ఎల్ ఎచ్ పి డాక్టర్ ప్రియాంక, ఏ ఎన్ ఏం స్వప్న, హెల్త్ అసిస్టెంట్ గోవింద్, ఆశ ,యశోద తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఆకస్మిక తనిఖీలు



మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధి లో యూరియా విక్రయాలను జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ శుక్రవారం నాడు ఆకస్మికం గా తనిఖీ చేశారు. చిట్టాపూర్, సిర్పూర్, మల్లాపూర్, ముత్యం పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో యూరియా విక్రయాల తీరు డీసీవో పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, పివోయెస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు. రైతులకు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల ద్వారా పంట విస్తీర్ణం ఆధారం గా యూరియా విక్రయించాలని సూచించారు. జిల్లా సహకార అధికారి వెంట మెట్పెల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఏం. శ్రీనివాస్, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సహకార సంఘాల కార్యదర్శులు రవితేజ, రాజేశ్వర్, రమేష్ తదితరులు ఉన్నారు.

## వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో కోర్టు స్టే ముగిసిన భవనాలను తొలగిస్తున్న అధికారులు



వేములవాడ, జూలై,18, తెలంగాణ పత్రిక :వేములవాడ పట్టణం లో రాజన్న గుడికి వెళ్లే ప్రధాన రహదారి విస్తరణలో కోర్టు స్టే ముగిసిన భవనాలను తొలగిస్తున్న అధికారులు. రాజన్న ఆలయం ముందు నుండి బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణలో 243 మంది నిర్వాసితులుగా గుర్తించిన అధికారులు. హైకోర్టును ఆశ్రయించి స్టే పొందిన 88 మందిని మినహాయించి గత వాటినీ గత నెల 16న కూల్చివేతలు ప్రారంభించిన అధికారులు.మరో ఆరు మందికి జూలై 23 వరకు కోర్టులో స్టే ఉండగా వారిని మినహాయించి మిగతా 82 భవనాలను శుక్రవారం కూల్చివేస్తున్న అధికారులు రెండు అంచల భద్రతతో కూల్చివేతలను ప్రారంభించిన అధికారులు.
భారీగా ప్రధాన రహదారి విస్తరణలో పనులు వద్దకు చేరుకున్న పోలీసులు,అధికారులు.

## పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీని గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్



తెలంగాణ పత్రిక జూలై 18 రాయికోడ్ మండల : కేంద్రంలోని రాయిపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్ పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేయడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలోనే . ఇందిరమ్మ ఇండ్లు 500 గ్యాస్ రైతు భరోసా మహిళలకు ఒక మహిళ కోటి మంది మహిళలతో చేయడమే ప్రభుత్వం లక్ష్యమని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కృషితోటి అందోల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు

# మహిళలు వ్యాపారంలోనూ రాణించాలి

- ఇందిరా మహిళ శక్తి కింద ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు
- రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 కేటాయింపు
ఆవునూర్ లో గాయత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో
- ఎరువులు పురుగు మందుల దుకాణాల ఏర్పాటు
కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







ముస్తాబాద్ ప్రతినిధి జూలై 18(తెలంగాణ పత్రిక) :మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.ఇందిరా మహిళా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాలోని ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో గాయత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువులు పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం వాటిని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.త్వరలో రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ముందుగా 3 ప్రారంభించామని, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమ మని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు,పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు,పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్లు,స్థానిక నాయకులు,మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ధి చేకూరుస్తున్నాం ప్రణవ్

- కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే
- సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
- పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ.
- మ్మికుంట పట్టణ,వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోనీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- ఏకే 47 అయి జనాలను హింసిస్తావా
- కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..






హుజురాబాద్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెటుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగ కల్పన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ టౌన్,రాపాక శంకర్,జూలై18(తెలంగాణ పత్రిక): మానకొండూర్ మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో మండలానికి సంబంధించినలబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలకులు దోచుకో,దాచుకో చందంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలను ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేని అనేక సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లోనే చేసి చూపించిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు, ఇతర ప్రయోజనాలు పొందేందుకు అవసరమైన రేషన్ కార్డులను పదేళ్ల కాలంలో ఇవ్వకుండా బీఆర్ఎస్ పాలకులు ప్రజలకు అన్యాయం చేశారన్నారు.ఎంతో ప్రాధాన్యతను గుర్తించే రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టిందని ఆయన వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 2.4లక్షల కొత్త రేషన్కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా11.30లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. మానకొండూర్ మండలానికి మొదటి దఫా లో 346 కార్డులు, రెండో దఫాలో 1697 కార్డులు వెరసి మొత్తం 2043 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, వాటిని ఇప్పుడు పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంటుందని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అందుతుందని, కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహసీల్దార్ కె. విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, మానకొండూర్, అన్నారం, ఈదుల గట్టెపల్లి, ముంజంపల్లి, చెంజర్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు నరేష్, బి.మహేందర్, సదయ్య, పి.కనుకయ్య, గొల్లెన కొమురయ్య, పార్టీ నాయకులు కనకం అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, గోపు రవీందర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాయకల్ప అవార్డు 24 -25 స ఎంపికైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు









వరంగల్ జిల్లా జులై 18 తెలంగాణ పత్రిక :కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద దేవి సూచనలతో వరంగల్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు తీర్చిదిద్ది ఆరోగ్య సేవలు అందిస్తున్న క్రమంలో గురువారం రోజు ఇంక్వాస్ పరిశీలించి ఈ క్రింది ఇనిస్ట్యూట్స్ లను కాయకల్ప అవార్డుకు నమోదు చేసినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సంబంధిత మెడికల్ ఇన్స్టిట్యూట్ ల సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గీసుకొండ, పర్వతగిరి ,సంగెం, నెక్కొండ, నల్లబెల్లి ,మేడ పెల్లి ,కేశవాపూర్, అలంకానిపేట, పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీర్తి నగర్, దేశాయిపేట, చింతల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నర్సంపేట 3, అశోక్ నగర్ 1, తిమ్మంపేట్, రెడ్లవాడ, ఇటికాల పెల్లి, ధర్మవరం అమీనా బాద్, కోనాపురం, తూర్పు తండా ,గవిచర్ల కాయకల్ప అవార్డు 2024 2025 సంవత్సరానికి ఎంపిక కావడం గర్వించదగిన విషయమని తెలిపినారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ , కలెక్టర్ ఆదేశాలను పాటించి వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని . జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపారు.

# ప్రాథమిక వైద్య కేంద్రంను పరిశీలించిన అడిషనల్ డీ ఎం హెచ్ వో

- సిబ్బంది సమయ పాలన పాటించక విధులు
- అశ్రద్ధగా చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటాము
- అడిషనల్ డీ ఎం హెచ్ వో డాక్టర్ సైదులు



చర్ల జులై 18 (తెలంగాణ పత్రిక) :మండల పరిధిలో ఉన్న కొయ్యూరు ప్రాథమిక వైద్య కేంద్రంను అడిషనల్ డి ఎం హెచ్ వో డాక్టర్ సైదులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డ్స్ పరిశీలించి తగిన సూచనలు చేసారు.కొయ్యూరు ప్రాథమిక వైద్య కేంద్రం డాక్టర్ శ్రీధర్ ఏజెన్సీ ప్రాంతంలో చేస్తున్న వైద్య సేవలను తెలుసుకొని అభినందించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, విధులు అశ్రద్ధ గా చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. వర్షాకాలం సీజన్ అవ్వడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, అతిసార వ్యాధి, మొదలగు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, సిబ్బంది జాగ్రత్తలు వహించాలని వారికి సూచించారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేసి జ్వరాలు ఎక్కువ ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ వో డాక్టర్ చైతన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# టీచర్ల డిప్యూటేషన్ ఉత్తర్వులను సవరించాలి

■ మండల విద్యాధికారుల తప్పుడు రిపోర్టుల వల్లే సమస్యలు

**జమ్మికుంట జూలై 18 (తెలంగాణ పత్రిక) :**పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టము చేయాలని ఉద్దేశంతో పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మండల విద్యాధికారులకు అవగాహన లేకపోవడం వలన పూర్తిగా లోపాయికారిగా మారి ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు చాలా నష్టపోయే ప్రమాదం ఉందని టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ తెలిపినారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయులను నిర్ణయించడం కాకుండా తరగతికొక ఉపాధ్యాయుడు ఉండాలని ఉపాధ్యాయ సంఘాల భావనను పూర్తిగా విస్మరించి తక్కువ విద్యార్థులు ఉన్నారు అనే నెపముతో తీసివేయడం జరుగుతున్నది. మండల విద్యాధికారులను అడిగినప్పుడు మేము పూర్తిగా ప్రభుత్వ నిబంధనకు లోబడే పనిచేస్తున్నామని చెప్పడం జరుగుతున్నది కానీ, ఇల్లంతకుంట మండలము లక్కాజిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసే ఒక ప్రాథమిక ఉపాధ్యాయ టీచర్ను అక్కడి



నుండి విద్యార్థులు లేరా నేపముతో తీసి కనపర్తి హై స్కూల్ కు ఇవ్వడం మరి ఎంతవరకు నిబంధనలకు సరి అయినదో తెలియజేయాలని వారు ప్రశ్నించారు. ఎస్జిటి లు హై స్కూల్ లలో ఎ ఉండరాదు అనే భావన నిబంధనలో ఉన్నప్పటికీని ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ప్రాథమికోన్నత పాఠశాలను ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలగా విభజించి ప్రాథమిక పాఠశాల సంఖ్యకు అనుగుణంగా ఇద్దరు ఉపాధ్యాయులనుంచి అందులోకి వెళ్లి ఒక ఎస్జిటి టీచర్ను హైస్కూల్ కు పంపడం సరైన విధానం కాదని వారు తెలియజేశారు. అదే పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పుడు నలుగురు ఉపాధ్యాయులకు సరిపోయేటువంటి సంఖ్య పాఠశాలలో ఉన్నప్పుడు ఆ నలుగురు టీచర్లు సర్దుబాటు చేయాలి తప్ప ఇద్దరిని తీసివేసి మరో ఇద్దరిని కొత్తవారిని తీసుకోవడం వల్ల విద్యా సంవత్సరంలో విద్యార్థులు గందరగోళానికి గురి అయ్యే అవకాశం ఉన్నదని తెలియజేశారు. ఇటువంటి సంఘటనలను పునః పరిశీలించి ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను సరిచేయాలని వారు డిమాండ్ చేశారు.

# బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

■ మారిన ఆహారపు అలవాట్లతోనే అనారోగ్యాలు

**హుజురాబాద్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :**రసాయన ఎరువులతో పండించిన పంటలు విచ్చలవిడిగా క్రిమిసంహారక మందుల వాడకం పెరిగిపోయిన ఈ తరుణంలో కనీసం స్వచ్ఛమైన గాలి, నీరు కూడా లభించడం దుర్బలమైపోయిందని కార్తికేయ ఆసుపత్రి వైద్యులు ముక్కా శరత్ బాబు, ముక్కా మౌనికలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లంతకుంట మండలం కనగర్తి గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో శ్రీ కార్తికేయ ఆసుపత్రి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన ఆహార అలవాట్లతో



పాటు శారీరక శ్రమ చేయకపోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం యోగ, ఎక్సర్సైజులు విధిగా చేయడం అలవర్చుకోవాలని కోరారు. ప్రతి జబ్బుకు మందుల పైనే ఆధారపడకుండా సహజసిద్ధంగా తగ్గించుకో వడానికి ప్రయత్నాలు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆరోగ్యాలు మహిళల చేతుల్లో ఉంటాయని మహిళలు చైతన్యవంతులై సాత్వికాహారం వండడం అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజం ఆవిర్భవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాలవికాస సంస్థ ఉచితంగా పంపిణీ చేసిన కూరగాయల విత్తనాలతో ప్రకృతి సేద్యం చేసి లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ సుమలత శ్రీ కార్తికేయ హాస్పిటల్ స్టాఫ్ రాము, అలేఖ్య, శృతి, కనగర్తి గ్రామ యువ నాయకుడు దరుగుల రాకేష్, గ్రామ పంచాయతీ సహాయకులు ఉప్పుల నారాయణరెడ్డి మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేని పాలకులు

■ ఇంటి స్థలాలు,పట్టాలు, ఇండ్లు,మౌలిక సదుపాయాలు కల్పించాలని జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన

■ ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**నర్సంపేట జూలై 18 తెలంగాణ పత్రిక :**సమస్యలతో సతమతమవుతున్న పేద మధ్యతరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని రాజకీయాల కోసం హామీలు గుప్పిస్తూ ఆచరణలో గాలికి వదిలేస్తు న్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఆరోపించారు. జిల్లాలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని జూలై 22న జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎం సి పి ఐ యు వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ తరగతుల



ప్రజానీకం అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని స్థానికంగా కనీస మౌలిక సదుపాయాలు సైతం కల్పించ పోవడం సిగ్గుచేటని అన్నారు. పేదలు ప్రభుత్వ భూములను గుర్తించి కాపాడాలని అలాగే నిలువ నీడ కోసం గుడిసెలు వేసుకొని పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని గత అనేక దశాబ్దాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప పేద ప్రజలకు మాత్రం ఇండ్లు ఇండ్ల స్థలాలు పట్టాలు అందని ద్రాక్షగానే మిగిలాయని అన్నారు. పేదల నివసించే కాలనీలు వాడల్లో మంచినీటి సౌకర్యం డ్రైనేజీ రోడ్లు వీధిదీపాలు సైతం సరిగా లేని పరిస్థితి నెలకొన్నదని ఇలాంటి పరిస్థితుల్లో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పేదల నివసించే కాలనీలలో సందర్శించి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు వారి కుట్రలను గమనించాలని కోరారు. ఈ క్రమంలో పేరుక పోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 22న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టినట్లు బాధిత ప్రజానికం పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఆ దిశలో ప్రజలను చైతన్యం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాలోత్ సాగర్ ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతం నాగేష్ మాలోత్ ప్రత్యూష గణిపాక ఓదె లు నలివెల రవి పరిమళ గోవర్ధన్ రాజు తాటికాయల రత్న ం సింగారపు దాసు ఎండి అక్బరుద్దీన్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ దాదా ఎంబీబీఎస్‌లు.. జన్నారం మండల్ ఫేక్ డాక్టర్ల దందా

**మంచిర్యాల జిల్లా తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) జులై 18 :**నకిలీ వైద్యులు రెచ్చిపోతున్నారు. శంకర్ దాదా ఎంబీబీఎస్ ల అవతరమెత్తుతున్నారు. అర్హత లేకున్నా.. డాక్టర్ గా చలామణి అవుతూ మెడికల్ దందాకు పాల్పడుతున్నారు. ఎలాంటి లైసెన్స్ లు లేకుండానే బోర్డులు పెట్టుకుని హాస్పిటల్స్, క్లినిక్స్ ఓపెన్ చేసి అందిన కాడికి దండుకుంటున్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ నకిలీ వైద్యుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. వీరంతా నియమాలకు విరుద్ధంగా క్లినిక్ లలో పడకలు నిర్వహించడం, రోగులకు సెలోన్ లు పెట్టడం, యాంటీబయోటిక్ మందులు ఇవ్వడం, స్టెరాయిడ్ ఇంజిక్షన్స్ ఇవ్వడం, ఆయుర్వేదిక్ వైద్యులు నియమాలకు విరుద్ధంగా గర్భిణిలకు అలోపతి మందులు ఇవ్వడం, హై డోస్ యాంటీబయోటిక్ మందులు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు.కొందరు తమ క్లినిక్ లలోనే రోగ నిర్ధారణ పరీక్షల పేరిట డబ్బులు గుంజుతూ.. తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారు. వాటిని నమ్ముకుంటున్న జనాలు ప్రాణాల మీదకు





తెచ్చుకుంటున్నారు. ఈ మధ్య కాలంలో పలు దవాఖానల్లో తరచూ వైద్యం వికటించి రోగులు మృత్యువాత పడుతున్నరు... నకిలీ వైద్యులు పేషంట్లకు ఇష్టానుసారంగా ట్రీట్మెంట్ చేస్తూ ప్రాణాలు తీసేస్తున్నారు.ఫిజియోథెరపిస్టులు మొదలు ఆర్ఎంపీ, పీఎంపీలతో పాటు సీనియర్ డాక్టర్ల వద్ద పనిచేసే కాంపౌండర్లు సైతం డాక్టర్లుగా చెప్పుకుంటున్నారు. ఎమెర్జెన్సీ సమయాల్లో పేషెంట్స్ వస్తే ఎదో ట్రీట్ మెంట్ చేస్తున్నట్లు హడావిడి చేస్తూ.. రూ.వేలల్లో డబ్బులు వసూలు చేస్తున్నారు. తమ వల్ల కాదని , అధిక కమీషన్ ఇచ్చే మరో డాక్టర్ వద్దకు రెఫర్ చేస్తున్నారు.ఈ నకిలీ వైద్యులు ఏకంగా అసోసియేషన్లు ఏర్పాటు చేసుకుని ఆస్పత్రులు, డాక్టర్ల వద్ద పెద్ద మొత్తంలో కమీషన్ తీసుకుం టున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి ఆస్పత్రి డాక్టర్లపై విచారణ జరిపి తక్షణమే వాటిని సీజ్ చేయాలని స్థానిక ప్రజలు కోరారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

■ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్(తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో సంఖ్యాపరంగా మున్నూరు కాపు జనాబా లెక్కలలో స్పష్టత లేదని, అన్ని రంగాల్లోనూ మున్నూరు కాపు కులస్తులు, వెనుకబడిపోయారని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్‌లో శుక్రవారం మున్నూరు కాపు జిల్లా కమిటి ఆద్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో గంగుల కమలాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా మున్నూరు కులస్తుల లెక్కలను తామే తీసి బహిర్గతం చేస్తామన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తుల మీద దాడులు జరుగుతున్నా యన్నారు. మున్నూరు కాపు ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాదింపు చర్యలతో ఎసిబి దాడులు చేపడుతున్నారన్నారు.జైల్లో పెడుతున్నారని అన్నారు. మున్నూరు కాపులు వెనుకబడిన కులానికి చెందినవారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు ముందుకు రావాలని పిలుపుని చ్చారు. మున్నూరుకాపు కులుస్థులు రాజకీయంగా మరింత ముందుకు దూసుకుపోవాలని రాజకీయాలను ప్రక్షాళన చేసే స్థాయికి ఎదుగాలని పిలుపునిచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపు కులస్థులు



ఐక్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం మున్నూరు కాపు కులగనన చే పట్టాలి, మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు కల్పించాలని, మున్నూరు కాపు అధికారులపై దాడులు ఆపాలని, కాచిగూడ పరిధిలో ఉన్న మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహాన్ని ప్రభుత్వ అదీనం నుండి తీసివేసి ట్రస్ట్ కు అప్పగించాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ జెన్ వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుక్క వేణుగోపాల్,జిల్లా అధ్యక్షులు గంగుల సుధాకర్, అధ్యక్ష కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధా



కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, పురుమళ్ళ శ్రీనివాస్ బొమ్మ, రాత్రి రాజేశం జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, నియోజవర్గ కోఆర్డినేటర్ మడ్లపల్లి శ్రీనివాస్, గంప వెంకన్న పొనుగంటి మల్లయ్య, గాజుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఇన్చార్జులు ముప్పిడి, సునీల్, సత్తినేని శ్రీనివాస్,బొల్లం లింగమూర్తి, దామెరకొండ సంతోష్,బండి దీపక్ ప్రశాంత్, మున్నూరు కాపు ఎంపీటీసీఎల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్రటరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెక్రటరీ అడ్వకేట్ ప్రెసిడెంట్ సెక్రటరీ నాయకులు, గ్రామ మండల పట్టణ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతంను క్లాప్ కొట్టి ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్ తెలంగాణ పత్రిక జూలై 18:** సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన, గానం, దర్శకత్వం లో రూపుదిద్దుకుంటున్న "ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం ను శుక్రవారం రోజున కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు , బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పి కిషన్, డైరెక్టర్ అక్కెన భాస్కర్, కొరియోగ్రాఫర్ శ్రీనివాస్ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, దుబాయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## షాప్ ల ముందు చెత్త వేసిన మునిసిపల్ సిబ్బంది





**కరీంనగర్ తెలంగాణ పత్రిక జులై 18:**కరీంనగర్ పట్టణం లో ని గీత భవన్ నుండి రాం నగర్ వాణిజ్య షాప్ ల యజమానులు తమ షాప్ ల లోని చెత్త ను చెత్త బుట్ట లో వేయమని మునిసిపల్ సిబ్బంది ఎన్ని సార్లు చెప్పిన వినకుండా రోడ్డు పైనా వేయడం తో మునిసిపల్ సిబ్బంది శుక్రవారం వారం ఉదయం మునిసిపల్ సిబ్బంది షాప్ యజమానులు రోడ్డు పై వేసిన చెత్తను తీసి తిరిగి షాప్ షెటర్ ముందు పోసినారు. మళ్ళీ ఇలాగే షాప్ యజమాను లు ఇలానే చేస్తే భారీ మొత్తం లో ఫైన్ వేయడం జరుగుతుంది అని షాప్ యజమానులను మునిసిపల్ సిబ్బంది హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు

■ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



**మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :**మల్లాపూర్ మండల కేంద్రంలోనీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అందజేశారు. జూనియర్ కాలేజ్ మరియు మోడల్ స్కూల్ లో బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు 4,00,000/- నాలుగు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు.

## మొగిలిపేట పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

**మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ :**మండలంలోని మొగిలిపేట ప్రాథమిక పాఠశాల కు 19000 విలువ గల సౌండ్ సిస్టమ్ ను కథలాపూర్ మండలం ఇప్ప పెల్లి నివాసి అయిన మార్గం గోపి బహూక రిం చడం జరిగింది. పాఠశాలలో జరిగే వివిధ సాం స్కృతిక కార్యక్రమాలకు ఉపయోగ పడుతు ందని ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు కృష్ణవేణి, రాజేందర్, సుమిత్రాదేవి, మంజుల, స్రవంతి, నందిని, రాకేష్ లు పాల్గొన్నారు.



# వానదేవా కరుణించు



**భీమారం తెలంగాణ పత్రిక జూలై 18 :** జగిత్యాల జిల్లా భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలోని ఆడపడుచులు బతుకమ్మ ఆడుతూ వానదేవా కరుణించు అంటూ వనదేవున్ని వేడుకుంటున్నారు, వరుణుడి కరుణ కోసం అన్నదాతలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.సాధారణంగా మే నెల చివరిలో గాని,జూన్ తొలి వారంలో గాని తొలకరి పలకరించేది.అలా సమృద్ధిగా వర్షాలు కురిసి ఇప్పటికీ పంట సాగయ్యేది.కానీ ఈ సారి వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు పంటల సాగుకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికే పంటపొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసుకున్నారు.వానలు పడడమే ఆలస్యం..సిద్ధం చేసుకున్న ఎరువులు,విత్తనాలు వర్షాల కోసం రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు..

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**మల్లాపూర్ ఎంఈఓ దామోదర్ రెడ్డి :**మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వాల్కొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ఆకాస్మికంగా తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.



## నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి భూమి పూజ



**వెల్గటూర్ జూలై 18(తెలంగాణ పత్రిక) :**వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎంపీడీఓ జక్కుల శ్రీనివాస్ జిపి స్పెషల్, ఎమ్మార్వో ఆర్. శేఖర్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు నూతన జిపి నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, నక్క మౌనిక - రవితేజ, దాసరి సత్తయ్య, ఎఎంసి డైరెక్టర్ జూపాక ప్రవీణ్, మాజీ ఉప సర్పంచులు గుండాటి సందీప్ రెడ్డి, పోరండ్ల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, నక్క లక్ష్మణ్, మన్నే జితేందర్, మన్నే సురేష్, గుమ్ముల వెంకటటేష్, రాపాక రాజయ్య, జోగం పోచన్న, నక్క పోచయ్య, రాపాక సత్తయ్య, కుశనపెల్లి లక్ష్మణ్, మూగల శేఖర్, ఆర్.ఐ రాంరెడ్డి, పిఆర్ ఎ.ఈ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, మరియు కోటిలింగాల గ్రామస్తులు పాల్గొన్నారు

# నా గుండెను కాపాడండి



**రాయికల మండలం జగిత్యాల జిల్లా జూలై 18(తెలంగాణ ప్రతిక) :**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సామల్ల లక్ష్మీనారాయణ గత కొన్ని రోజులుగా గుండే సంబంధిత తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు తక్షణ చికిత్స అవసరమవుతున్నది అని వైద్యులు సూచించారు. ఆయన కుటుంబ పరిస్థితి దారుణంగా ఉండటంతో అవసరమైన మందులు కొనడం,చికిత్స చేయించుకోవడం సాధ్యపడడం లేదు ఈనేపథ్యంలో ఆ కుటుంబానికి తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కోరారు.మీరు చూపించే చిన్న సహాయం కూడా ఆ కుటుంబానికి పెద్ద ఆధారంగా నిలుస్తుంది. మానవతా దృష్టితో ముందుకొచ్చి,బాధితుడికి మన వంతు సహాయం చెయ్యగలరని అకౌంటు నెంబర్ 28471010007283 7ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 9177289967అకౌంట్ నెంబర్ కానీ పంపవలసిందిగా కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల నియోజకవర్గం జులై 18 తెలంగాణ పత్రిక :**గీసుగొండ మండలం విశ్వనాధపురం గ్రామపంచాయతీ పరిధి లోని నర్సంపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంగడి వరకు 52 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు,నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.గ్రామాలలోని ప్రతి వార్డులోను ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడంతోపాటు, గ్రామాలలో మౌలిక వసతులను అభివృద్ధి పరచడం కోసం, అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవ ర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.గ్రామాల్లోని అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో బురద మయమైన గ్రామాలు నేడు సి సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామన్నారు

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన వోడితల ప్రణవ్ బాబు



**వీణవంక ప్రతినిధి, జులై 18( తెలంగాణ పత్రిక).**వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 12 గ్రామాలలో 26 మంది లబ్ధిదారులకు 10 లక్షల 23 వెయ్యిలు రూపాయల చెక్కులు రావడం జరిగింది.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదిగా శుక్రవారం వినాయక గార్డెన్ జమ్మికుంట లో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,చదువు జైపాల్ రెడ్డి, పంజాల సతీష్,నల్ల కొండల్ రెడ్డి, చిన్నాల ఐలయ్య, మేకల ఎల్లారెడ్డి, మధుసూదన్, లక్ష్మణ్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, ఓరె%శీ% శ్రీనివాస్ డైరెక్టర్ లు కామిడి శ్రీపతి రెడ్డి,మాదాసు సునీల్, నల్లగొని సతీష్,కిరణ్, పోతరవెన సతీష్,గురు, పానుగంటి మధుకర్, రాజు, బిక్ష పతి తదితరులు పాల్గొన్నారు.

# టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ని సన్మానించిన సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల



**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 18 :-** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉప అధ్యక్షురాలుగా ఆత్రం సుగుణక్క ను నియమించిన సందర్భంగా టిపిసిసి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ భత్తుల వారి నివాసంలోఆత్రం సుగుణక్క ను కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ నాయకులకు పార్టీ ఉన్నత పదవులను ఇస్తుంది అనడానికి సుగుణక్క ఉదాహరణ అని రానున్న రోజుల్లో సుగుణక్క ఉన్నత పదవులు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొడ్డు నవీన్, భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవ గీతంను క్లాప్ కొట్టి ప్రారంభించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్,రాపాకశంకర్ (తెలంగాణ పత్రిక) :**సినీ గేయ రచయిత గుండేటి రమేష్ రచన,గానం,దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైభవ గీతం ను శుక్రవారం రోజున కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా దర్శకులు గుండేటి రమేష్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ వైభవ షూటింగ్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆగస్టు 2న గుండేటి మ్యూజిక్, మూవీస్ ద్వారా ఆల్బమ్ రిలీజ్ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షులు , బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, డాక్టర్ పి కిషన్, డైరెక్టర్ అక్కెన భాస్కర్, కొరియోగ్రాఫర్ శ్రీనివాస్ కార్పొరేటర్ బండరమణ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, దుబాయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు కేంద్ర హెూంశాఖ సహా య మంత్రి .బండి సంజయ్ అన్న. అక్కన్నపేట్ మండలంలో కలవడం జరిగింది



**అక్కంపేట మండల్..18. తెలంగాణ పత్రిక :** టు సభ్యులు కరీంనగర్ నుండి జనగాం వెళుతున్న మార్గమధ్యలో అక్కన్నపేటలో ఆగి కార్యకర్తలతో కలిసి వెళుతున్న సందర్భంగా . అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ . బిజెపి సిద్దిపేట జిల్లా మోర్చా మాజీ అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్. జంగపల్లి శ్రీనివాస్. జన్నరపు కళ్యాణ్ విష్ణు. దూలం మల్లేశం వంగల భాస్కర్ రెడ్డి జైపాల్ రెడ్డి మాధవరెడ్డి చాడ శ్రీనివాస్ రెడ్డి కాశబోయిన శ్రీనివాస్ తదితరులు కలిసినరు.

# నవోదయ ప్రవేశానికి ఉచితంగా అప్లై చేసుకోండి

- విద్యార్థులు ఉత్తమ విద్యను ఎంచుకోండి
- ఉన్నతమైన శిఖరాలను అధిరోహించండి

**యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్ రెడ్డి**



**వీణవంక ప్రతినిధి, జులై 18( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలంలోని విద్యార్థులకు నవోదయ విశ్వ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైందని, యుఫ్ టివి సీఈవో పాడి ఉదయ్ రెడ్డి తెలియ జేస్తూ..ప్రస్తుతం 2025-26 సం"రానికి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు జూలై- 29 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవ చ్చునని, వీణవంక లో ని ఆధునిక గ్రామ దర్శిని కంప్యూటర్ సెంటర్లో నవోదయ అడ్మిషన్ కోసం ఆన్లైన్లో ఉచితంగా అప్లైచేయడం జరుగుతు ందని, 2014 మే నెల నుండి 2016 జూలై నెల మధ్యలో జన్మించిన విద్యార్థులు మీ యొక్క పాస్ ఫోటో, స్టడీ సర్టిఫికెట్,బీసీ విద్యార్థులకు ఓబీసీ సర్టిఫికెట్, ఎస్సీ, ఎస్టి విద్యా ర్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, స్టూడెంట్ సంతకం, పేరెంట్స్ సంతకం, విద్యార్థి అపార్ నెంబర్/పెన్ నెంబర్ అవసరం ఉంటు ంది. కావున మంచి అవకాశం విద్యార్థులు అందరూ అప్లై చేసుకొని డిసెంబర్ 13 తేదీన ప్రవేశ ఉంటుంది. ఈ పరీక్షలో మంచి మార్కులు సాధించి అడ్మిషన్ పొంది నాణ్యమైన మంచి ప్రమాణాల ఉత్తమ విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలనన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వోడితల ప్రణవ్ బాబు



**వీణవంక ప్రతినిధి,జులై 18( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కర్ణకంటి కమలమ్మ, చింతల భాగ్యమ్మ మృతి చెందగా వారి కుటుంబలను పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి రాజి రెడ్డి, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, చిన్నాల ఐలయ్య, మేకల ఎల్లారెడ్డి నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి నల్ల కొండల్ రెడ్డి,చదువు జైపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కండె మహేందర్,పోతారవేన సతీష్,సాగర్,డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దశ దిన ఖర్మ కార్యక్రమానికి హాజరై న మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నల్లబెల్లి జులై 18 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం శనిగరం గ్రామానికి చెందిన అనంతుల కిషోర్ గౌడ్, ప్రదీప్ గౌడ్ ల తండ్రి, మాజీ సర్పంచ్ అనంతుల సధానందం గౌడ్ దశ దిన ఖర్మ కార్యక్రమం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గౌడ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు పులి మోహన్ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్,అనంతుల సమ్మయ్య గౌడ్, గుండెబోయిన సుధాకర్ గౌడ్,పోశాల రమేష్ గౌడ్,తిప్పని లింగమూర్తి గౌడ్, పెరుమాళ్ళ రాజు గౌడ్,అనంతుల రమేష్ గౌడ్,అనంతుల విజయ్ కుమార్ గౌడ్, పబ్బు చంద్రశేఖర్ గౌడ్,ఓరుగంటి రఘు గౌడ్,వడ్లకొండ రాజేష్ గౌడ్,కదురు రాజు గౌడ్,తిప్పని కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18:**
నిన్నటి రోజు వేల్పూర్ గ్రామంలో జరిగిన సంఘటనకు ప్రశాంత్ రెడ్డి స్పందిస్తూ నాపై నిరాధారమైన తప్పుడు ఆరోపణలు చేయడం జిల్లా ప్రజలు బాల్కొండ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారు. ఎందుకంటే గతంలో ఎప్పుడు కూడా ఎదుటివాడిపై దాడులు చేసే ఆలోచన ఉన్న వాడిని కాదు నేను అన్నది నిజమం కదా. గల్ఫ్ బాధితుల విషయంలో ప్రశాంత్ రెడ్డి అన్న మాటలు తప్పు అని వాటినీ సాక్షాలతో రుజువు చేస్తానని చెప్పడం జరిగింది కానీ ప్రశాంత్ రెడ్డి దానిని తప్పుగా నేను దాడికి వస్తున్నట్టు చిత్రీకరించి మాట్లాడడం ఆయన నైతిక విలువలు తగ్గించుకోవడమే. ఇటీవల కేటీఆర్ రేవంత్ రెడ్డి గారిని ప్రెస్ క్లబ్ కు చర్చకు రమ్మని సవాల్ చేసి అక్కడికి వెళ్లి కూర్చున్న కేటీఆర్ పై కాంగ్రెస్ నాయకులు గుండాల మాదిరి దాడి చేయలేదని, అందులో మీరు కూడా ఉన్నారని మీకు గుర్తు చేస్తున్నాను. గతంలో కేటీఆర్ హరీష్ రావు ఇప్పుడు ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అవమానించే ప్రయత్నం చేస్తున్న విధానాన్ని తిప్పి కొట్టడామే నా ప్రయత్నం మాత్రమే మేము చేసింది. ప్రశాంత్ రెడ్డి అన్నట్టు రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజం అనుకుంటే ఎందుకు టిఆర్ఎస్ గుండాలతో పత్రిక సమావేశాలు ఏర్పాటు చేసి విమర్శలు చేయించారు. అదేవిధంగా ఎందుకు మీ తమ్ముడిని ఒక రోజు ముందు మీ ఇంటిలో 30 మంది గంజాయి గుండాలతో దాడికి సిద్ధంకమ్మని ఉంచారు ప్రజలకు చెప్పాల్సిన అవసరం మీ పైన ఉంది. నిన్న జరిగిన సంఘటనకు పూర్తి బాధ్యత ప్రశాంత్ రెడ్డిది ఎందుకంటే టిఆర్ఎస్ గుండాలను దాడికి పాల్పడే విధంగా ఇంటిలో ఉంచిన వ్యక్తి ప్రశాంత్ రెడ్డి అని అన్నారు. ప్రశాంత్ రెడ్డి నిన్న మాట్లాడుతూ నాకు కొన్ని సూచనలు చేయడం జరిగిందని వాటిని స్వీకరిస్తున్నానని, కానీ ప్రశాంత్ రెడ్డి చెప్పిన 12 మందికి త్వరలోనే గల్ఫ్ బాధిత సహాయం అందుతుందని,ఎందుకంటే ఏదైనా సంఘటన జరిగినప్పుడు దానిపై విచారణ జరిగిన తర్వాతనే ఫలితం వస్తుందని ఆ విషయం ప్రశాంత్ రెడ్డికి తెలవకపోవడం విడ్డూరం అని మానాల మోహన్ రెడ్డి గుర్తు చేశారు. మీరు చెప్పిన 12 మందితో పాటు ఇంకా ఎవరైనా గల్ఫ్ లో ఇబ్బందులు పడ్డ వారు ఉంటే వారికి సహాయం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా



ఉంది. నేను ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ఎప్పుడు కూడా ప్రజల కోసం ఆలోచించే వ్యక్తిని అని రాజకీయాలలో కొందరికి అవకాశాలు రావచ్చు కొందరికి రాకపోవచ్చు కానీ రాజకీయ అనుభవంలో నాకు ప్రశాంత్ రెడ్డి కంటే ఎక్కువ అనుభవం ఉంది ప్రశాంత్ రెడ్డికి అవకాశం వచ్చి ప్రశాంత్ రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే అయ్యాడని గుర్తుంచుకోవాలి. మీ తమ్ముడు ఇంకా అధికారం ఉంది అనుకోని చేస్తున్న ఆహంకారపు పనుల వల్ల మీ కార్యకర్తల జీవితాలు కూడా ఇబ్బందులు పడతాయని మీకు తెలియజేస్తున్నాను. అక్రమంగా కేసులు పెట్టడం దాడులు చేయించడం నీకు అలవాటు ప్రశాంత్ రెడ్డి, ఎందుకంటే గతంలో మానాల గ్రామంలో దసరా రోజు లంబాడాలు లంబాడేతర భేదం లేకుండా ఉంటున్న ప్రజల మధ్య లంబాడా పిల్లగాడితో అట్రాసిటీ కేసు పెట్టించిన చరిత్ర నీది. అదేవిధంగా పాలెం గ్రామంలో ప్రవీణ్ అనే రైతును పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి మీ టిఆర్ఎస్ గుండాలు చితిక బాదిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నాను. అదేవిధంగా బాల్కొండ గ్రామంలో మైనారిటీలు రోడ్డు కావాలని వస్తే వారిపైకి కారు ఎక్కించే ప్రయత్నం చేసింది నీవు కాదా. ఎంతో మందిని నీవు అధికారంలో ఉన్నప్పుడు పోలీసులతో బెదిరించి గుండాగిరి చేసింది ప్రశాంత్ రెడ్డి కాదని ప్రశ్నిస్తున్నాను. నిన్నటి రోజు నంగి దేవేందర్ రెడ్డి దాడికో మీపై దౌర్జన్యం చేయడానికి మీ ఇంటికి రాలేదు ఒకవేళ అలా దాడికి వచ్చేవాడు అయితే ఒంటరిగా వచ్చేవాడు కాదు కేవలం అతను మీరు ఉన్నారు అనుకొని మీకు పేపర్లు ఇచ్చి వెళ్లడానికి వస్తే మీ తమ్ముడు అతని చంపేయండి అంటూ మీ టిఆర్ఎస్ గుండాలను రెచ్చగొట్టి అతనిపై మరియు అతని డ్రైవర్ పై తీవ్రంగా దాడి చేశారు. సాయంత్రం వరకు లేని మీ ఇంట్లో చిందరవందర సాయంత్రం తర్వాత ఎలా వచ్చింది అది కేవలం మీ టిఆర్ఎస్ గుండాలు నిన్న రోజు మొత్తం తాగి చేసిన చిందరవందర మాత్రమే. నేను ఏ రోజు కూడా దాడికి పాల్పడే వాడిని కాదు మీరు ప్రతిపక్ష నాయకుడిగా ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటాను కానీ ప్రశాంతంగా ఉన్న బాల్కొండ నియోజకవర్గంలో అబద్ధపు మాటలు మాట్లాడుతూ అబద్ధాలు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తూ ఉంటె ,టిఆర్ఎస్ గుండాలతో ఘర్షణ వాతావరణం సృష్టిస్తే ఉరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నాను. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధంగా మా రాజ్యాంగం అమలు చేస్తే అధికారులు ప్రతిపక్షాల స్వేచ్ఛను మేము హరిస్తే నిన్నటి రోజు నేను గృహనిర్బంధం అయ్యేవాడిని కాదు అని, మీ తమ్ముడు సంసారానికి పనికి రాకుండా చేసేవాడినని కానీ మేము గాంధీయవాదులమని గాంధీ మార్గంలో నడిచే వాళ్ళం కావున గాంధీ విగ్రహం దగ్గరికి వచ్చి సమాధానం చెప్పాలని సవాల్ చేశాను తప్ప దాడికి పాల్పడాలని ఆలోచన లేదు అని, మేము ఎవరిపై దాడి కి వెళ్ళేవాళ్ళం కాదు కానీ మాపై ఎక్కడికి వస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నాను. మూడుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని కానీ అబద్ధపు ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నాను. నేను ఎల్లప్పుడూ ప్రతిపక్షంలో ఉన్న అధికారంలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం ఆలోచించే వాడిని అంతేకానీ దాడులకు దిగేవాడిని కాదు అని మరొక్కసారి నాపై ప్రభుత్వానీపై తప్పుడు ఆరోపణలు కోరుకునేది లేదు అని హెచ్చరిస్తున్నాను.

# చెరువులు,నాళాల పరిరక్షణకు పటిష్ట చర్యలు : హైడ్రా కమిషనర్ రంగనాథ్

- బతుకమ్మ చెరువు వద్ద హైడ్రా ప్రథమ వార్షికోత్సవ: జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
- బతుకమ్మ చెరువు ను నాలుగు నెలల్లో పూర్తి చేశాం
- హైదరాబాద్ నగరంలో ఉన్న చెరువులకు పునర్జీవం కల్పిస్తాం
- హైడ్రా ఆఫీస్ ను ఏర్పాటునేటికీ ఒక సంవత్సరం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్







**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 18తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ మహానగరంలో నాళాలు, చెరువులకు పునర్జీవం కల్పిస్తామని హైడ్రా కమీషనర్ రంగనాథ్ అన్నారు. శుక్రవారం అంబర్పేట్ తిలక్ నగర్ లో హైడ్రా ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బతుకమ్మ చెరువు వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో ఆక్రమణకు గురైన చెరువులు,నాళాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని వాటన్నింటికి కూడా పునర్జీవం కల్పిస్తామని అన్నారు. అంబర్పేట తిలక్ నగర్ లో డంపింగ్ యార్డ్ గా ఉన్న బతుకమ్మ చెరువుకు పునర్జీవం కల్పించి ఈ ప్రాంత వాసులు,పాఠశాల విద్యార్థులకు అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా గొప్ప పార్క్ గా తీర్చిదిద్దడంతో పాటు ఒక ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం జరుగుతుందని దీనితోపాటు మరికొన్ని చెరువులను త్వరలో ఇదే తరహాలో పునర్జీవం కల్పిస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. ఇప్పటికీ ఆక్రమ దారుల కేసుల వలన కొంత ఆలస్యం జరిగిందని, హైదరాబాద్ నగరంలో ఒక లక్ష్యంతో హైడ్రా పని చేస్తుందని,అందుకు ప్రజలు పూర్తి సహకారాలు అందిస్తున్నారని,ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదేవిదంగా నగరంలో పేదల ఇండ్లు,నివాస గృహాలను కాకుండా ఆక్రమణకు గురైన చెరువులు నాళాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.జులై 19 న రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా ఆఫీస్ ను ఏర్పాటు చేయటంతో నేటికీ ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా బతుకమ్మ చెరువు వద్ద ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆస్తులు,చెరువులు,నాళాలు కబ్జాలు చేయటం నేరమని అన్నారు.చెరువుల ఆక్రమణతో అభివృద్ధికి నిలయమైన మహానగరంలో నీటి నిల్వలు రోజురోజుకు తగ్గిపోవడం తప్పదని, భవిష్యత్ తరాలకు ఒక శాపంగా మారే అవకాశం ఎంతో ఉందని పర్యావరణ పరిరక్షణతో పాటు, కాలుష్యాన్ని నివారించుటకు ప్రకృతి ప్రసాదించిన చెరువులను కాపాడుకుందాం అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి మాట్లాడుతూ బతుకమ్మ చెరువు వద్ద ఇంత గొప్పగా హైడ్రా వార్షికోత్సవ కార్యక్రమం చేపట్టటంచాలా సంతోషాన్ని ఇచ్చిందని, గతంలో ఇక్కడ ఒక డంపింగ్ యార్డ్ ఉండేదని అట్టి డంపింగ్ యార్డ్ తొలగించి ఒక అద్భుతమైన చెరువును చూపిం చడం అందరికీ ఉపయోగపడే విధంగా నాలుగు నెలల్లో పూర్తి చేయటం గొప్ప విషయమని, నీటి నిల్వలు పెంచుకోవడంతో పాటుభవిష్యత్ తరాలకు ఇలాంటి చెరువులు ఎంతగానో ఉపయోగపడతాయని, హైదరాబాద్ మహానగరంలో నీటి కొరత లేకుండా ఉండేందుకు అన్ని చెరువులకు పునర్జీవం కల్పించాలని హైడ్రా అధికారులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరి చందన అభినందించారు.అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు మాట్లాడుతూ 1960 లో బతుకమ్మ చెరువు 14 ఎకరాల్లో ఉండేదని రాను,రాను ఆక్రమదారులు చెరువును కబ్జా చేయడంతో ప్రస్తుతం ఐదు ఎకరాల వరకు ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి దూరదృష్టితో ఆక్రమణకు గురైన చెరువులు నాళాలకు తిరిగి పునర్జీవం కల్పించే విధంగా హైడ్రాను ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందని అన్నారు. బతుకమ్మ కుంట పునర్జీవంతో మిగిలిన చెరువులు కూడా ఇదే తరహాలో చేపట్టాలని ఆయన అన్నారు. తదుపరి నగరంలో చెరువుల రక్షణ పై ప్రతిజ్ఞ తోపాటు పాఠశాల విద్యార్థులు,ప్రాంతవాసులు, హైడ్రాధికారుల తో కలసి చెరువుల రక్షణ కోసం హైడ్రా, పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత, భావితరాలకు హైడ్రా,బంగారు భవిష్యత్తుకు హైడ్రా అనే నినాదంతో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హైడ్రా ఎస్.పి అశోక్ కుమార్,జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికుమార్,హైడ్రా అధికారులు, ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు..

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## పోలీసుల ప్రతిభ వెలికి తీసేందుకు డ్యూటీ మీట్



సంగారెడ్డి జూలై 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పోలీసుల ప్రతిభ వెలికి తీసేందుకు డ్యూటీ మీట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ అన్నారు. సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో జనరల్ స్థాయి పోటీలను ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. డ్యూటీ మీట్ అంటే కుక్కలచే డ్యూటీలు చేయించడం అనేది కుక్కలకు నేర్పించడం డ్యూటీ మీట్లో పాల్గొని పోలీసులకు కుక్కలను పట్టుకొని బాంబు స్క్వాడ్ గాని ఇతర మత్తు పానీయాలను గాని పట్టుకునేందుకు వీలుంటుందని వారు తెలిపారు. డ్యూ టు మీట్ లో పోలీసులు ప్రతిభ కనబరిచి వారు రస సాయికి ఎంపిక కావాలని అలాంటప్పుడే పోలీసుల ప్రతిభ తెలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపు ఎస్పీ సంజీవరావు. మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో విద్యార్థులు చదువుకోవాలి



జన్నారం భోజనపు సురేందర్ 18 జూలై (తెలంగాణ పత్రిక): ఆత్మ విశ్వాసంతో విద్యార్థులు బాగా చదువుకోవాలని పిసిఆర్ (పూర్ణచంద్రావు) ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ కోరారు. జన్నారం మండలంలోని అక్క పెల్లి గూడ పాఠశాలకు చెందిన జాదవ్ ఉమేష్ అనే విద్యార్థికి ఫౌండేషన్ సభ్యులు సైకిల్ ని అందజేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సకాలంలో పాఠశాలకు వచ్చేందుకు సైకిల్ ఇవ్వడం జరిగిందని వారు వెల్లడించారు. ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జాజల శ్రీనివాస్,ఫౌండేషన్ సభ్యులు రాగుల శంకర్, మూల భాస్కర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కీ.శే.ఠాకూర్ బంగారమ్మ చిరస్మరణీయులు: మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట జూలై 18 తెలంగాణ పత్రిక :నర్సంపేట పట్టణ 21 డివిజన్ కు చెందిన రిటైర్డ్ టీచర్ కీర్తి శేషులు ఠాకూర్ బంగారమ్మ హిందీ పండిట్ గా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ప్రజలందరికీ సుపరిచితులుగా, సౌమ్యురాలిగా ప్రజలందరి మనసుల్లో చిరస్మరణి యురాలుగా నిలిచిపోతుందని నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కొనియాడారు. శుక్రవారం రోజు అనారోగ్యంతో ఠాగూర్ బంగారమ్మ మృతిచెందగా వారి బౌద్ధకాయానికి నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకేస అరుణ, కొంకిస కిరణ్, మాజీ వార్డ్ మెంబర్ గాజుల రమేష్, పెద్దపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వేముల కట్టస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ





కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 18 :కోటగిరి లైన్స్ క్లబ్ డైమండ్ ఆధ్వర్యంలో.కోటగిరి మండల కేంద్రంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ ఆధ్వర్యంలో ఎనర్జీ కూల్డ్రింక్స్ ను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రంలోని బీడీ కారా?నాలో మహిళలకు ఎనర్జీ కూల్ డ్రింక్స్ ను అందించారు.,, బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు హమాలీ కార్మికులకు ఎనర్జీ డ్రింక్స్ ను అందించడం జరిగింది. లైన్స్ క్లబ్ పంపిణీ చేసిన డ్రింక్స్ ను అందజేసినట్లు లైన్స్ క్లబ్ కోటగిరి డైమండ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ అధ్యక్షులు తెల్ల రవికుమార్ హనుమంతరావు పటేల్ కోయుగూరు శ్రీకాంత్ మహమ్మద్ అలీ దామరంచ సంతోష్ వడ్ల ఉమాకాంత్ రఘువీర్ కిషన్ గోండా బర్ల అర్పిత్ కుమ్మరి హనుమాన్లు కుమ్మరి నాని మహిళలు తదితరులు పాల్గొన్నా.రు

## అమృత్ పథకంలో చేపట్టిన పనుల ను పర్యవేక్షించిన కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జూలై 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆకస్మికంగా శుక్రవారం కామారెడ్డి పట్టణంలో పర్యటించి వివిధ డిపార్ట్మెంట్స్ యొక్క పనులను పర్యవేక్షించినారు ముందుగా కామారెడ్డి పట్టణంలో అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేయబడుతున్న పైపు లైన్ పనులను కళాభారతి వద్ద సంబంధిత పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ మరియు మెగా సంస్థ వారితో కలిసి పర్యవేక్షించి పనులను వేగవంతంగా చేయవలసినదిగా ఆదేశించినారు మరియు నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటి లైన్ ను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించినారు అనంతరం కొత్త బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ పూడిక తీయు కార్యక్రమాన్ని పరిశీలించి కూడికనుండి తీసిన వ్యర్థాన్ని వెంటనే అక్కడి నుండి తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించినారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి అక్కడ సిబ్బంది హాజరు మరియు విద్యార్థుల హాజరు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం మొక్కలు నాటారు ఇట్టి కార్యక్రమంలో డీఈవో ఎంఈఓ మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై జరుగుతున్న అరాచకాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు



తెలంగాణ పత్రిక జూలై 18 దండేపల్లి :దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారిచే విద్యార్థి ,విద్యార్థులకు క్రమశిక్షణపై, బాలికల పై జరుగుతున్న అరాచకాలపై, చైల్డ్ లేబర్, డ్రగ్స్ వినియోగం తదితర అంశాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు లిప్సిక, జెండర్ స్పెషలిస్ట్ విజయ , పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రూపా చారి మరియు ఉపాధ్యాయుల బృందం , పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.,

## ఇందిరా మహిళా శక్తితో మహిళలకు ఆర్థిక ప్రగతి డీఆర్డీఓ శేషాద్రి

- జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు
- రుణాలు, ప్రమాద, లోన్ బీమా చెక్కులు పంపిణీ





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 18 :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారని డీఆర్డీఓ శేషాద్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబురాలు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించగా, సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలోని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు, జిల్లా సమాఖ్య, ఆయా మండలాల సమాఖ్య బాధ్యులు, వీ ఓ లు హాజరయ్యారు.ముందుగా వివిధ మహిళా సంఘాల వీఓ ల విజయాలను, తమ సంఘం ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడుతూ... మహిళల ఆర్థిక ప్రగతి కోసం ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పెరటి కోళ్ల పెంపకం, డెయిరీ యూనిట్, పిండి గిర్నీ, మూడు సీ హెచ్ సీ లు, స్కూల్ యూనిఫామ్ ఇతర స్వయం ఉపాధి పథకాలకు ఆర్థికంగా భరోసా అందిస్తుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి.. ధాన్యం సేకరించగా రూ. 1 కోటి 6 లక్షలు కమిషన్ వచ్చిందని తెలిపారు. 46037 మంది విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ లు కుట్టిస్తే రూ. 48 లక్షల ఛార్జీలు చెల్లించామని వెల్లడించారు. నియోజకవర్గం లోని 4250 సంఘాలు రుణాలు సకాలంలో చెల్లించడంతో రూ. 5 కోట్ల 90 లక్షల వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించిందని వెల్లడించారు. రుణాలు చెల్లించడంలో జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు.ఇల్లంతకుంట మండల ఆదర్శ మహిళా సమాఖ్య ఉత్తమ సేవలతో జాతీయ పతకానికి ఎంపిక అయిందని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ఉచిత బస్సు, విద్యుత్, సబ్సిడీ పై గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నదని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కింద అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాము ఉపాధి పొందుతూ మిగతా వారికి పని కల్పించే స్థాయికి ఎదుగుతున్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికతో.రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాలకు దాదాపు 23 ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, పలు పెట్రోల్ బంక్ లు ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని పలు మండలాల్లో త్వరలో సోలార్ ప్లాంట్లు ప్రారంభించనున్నట్లు వివరించారు.అనంతరం ధాన్యం కొనుగోలు, వ్యాపారాల నిర్వహణ, స్కూల్ యూనిఫాంలు తదితర రంగాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళా సంఘాల సభ్యులను సన్మానించి, వారి సేవలను కొనియాడారు. పలు సంఘాలకు రుణాలు, లోన్, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపారెడ్డి, సబేరా బేగం, కొమిరిశెట్టి విజయ, రాణి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, అడిషనల్ డీఆర్డీఓ సీ హెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి

- కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి ,జూలై 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.జిల్లా కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో సంభాషిస్తూ ప్రతిరోజూ పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని ఐ ఐ ఐ టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానిలోపాధ్యాయులు ఎఫ్ ఆర్ ఎస్ , యూనిఫారం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఎల్ ఐ పీ తప్పనిసరిగా ఆన్లైన్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఐ ఎఫ్ పీ ప్యానెల్స్ వినియోగించాలని, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ పెట్టీ ఉన్నత ఫలితాలు సాధించాలని ఆయన ఆదేశించారు. వన మహోత్సవం లో భాగంగనాయం మొక్కలు నాటారు. నాటి మొక్కలు పరిరక్షించాలని, పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులహాజరు మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిత సెంటర్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, మున్సిపల్ కమీషనర్ రాజేందర్, విద్యాశాఖ సమన్వయకర్త వేణుగోపాల్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 22 న ఛలో గన్ పార్క్ హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

- పిలుపునిచ్చిన తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి



వేములవాడ, జూలై,18, తెలంగాణ పత్రిక :తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 22- 7- 2025 మంగళ వారం రోజున మధ్యాహ్నం 1:00 గంటలకు హైదరాబాద్ లోని గన్ పార్క్ నందు జరుగు సమావేశమునకు 33 జిల్లాల ఉద్యమకారులు ఉద్యమ కళాకారులు కళాకారిణిలు కవులు రచయితలు, సాహితీవేతలు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు కన్వీనర్లు మహిళా కళాబృందాల అధ్యక్షురాలు మహిళా కళాకారిణీలు ఉద్యమా నాయకులు గాయకురాళ్లకు ఇదే మా ఆహ్వానంగా భావించి పాల్గొనవలసిందిగా తెలియజేస్తూ కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనైనది.కళాకారులు వారి కళలు ప్రదర్శించేవారు తేదీ 21- 7- 2025 సాయంత్రం లోపు కళాకారులు వారి కళా బృందాల పేర్లు 9290093676 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేసి నమోదు చేసుకోగలరు. ఇట్టి కార్యక్రమాలు విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతలు తీసుకొని అందరూ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య ఉద్యమ కళాకారుల న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉద్యమ కళాకారుల రాజన్న జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీ నారాయణ నృత్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ బుర్రి శంకరయ్య గుమ్మడి రాజేశం ఉద్యమ కళాకారుల విభాగం వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కామారెడ్డి రూరల్ మండల లంబాడా హక్కుల పోరాట సమితి కమిటీ ఎన్నిక



కామారెడ్డి ,జూలై 18( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :లంబాడ హక్కుల పోరాట సమితి కామారెడ్డి రూరల్ మండల అధ్యక్షులు విస్లావత్ గోపి నాయక్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా శ్రీను నాయక్, ఉపాధ్యక్షుడు విస్లావత్ దామల , గౌరవ అధ్యక్షుడు మోతీరామ్ లో కార్యదర్శి రాందాస్, సర్మన్, యూజన ప్రెసిడెంట్ భూక్యా గోవిందు , యూత్ ప్రధాన కార్యదర్శి భూక్యా ఫిర్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందుక్యాషియర్ శ్రీను , ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు జాతీయ వ్యవస్థాపకులు భేలయ్య ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరికు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ నియామక పత్రాలు అందించారు మండలంలో అన్ని కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు పోడు భూములుగిరి వికాస్ గురించి ప్రజలకు చైతన్యం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రాథోడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ నాయక్,కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి నాయక్.
గౌరవ అధ్యక్షులు రూప్ సింగ్ నాయక్. వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఉపాధ్యక్షుడు దేవి సింగ్ నాయక్ జిల్లా నాయకులు భూక్యా రాజు నాయక్
విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్
వివిధ ప్రజా సంఘా నాయకులు పాల్గొనారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు ఎస్ఐ వెంకటకృష్ణ



తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై18 :తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో అక్రమ ఇసుక డంపింగ్ పై ఎస్సై వెంకట్ కృష్ణ. ఆరా తీశారు. ఎటువంటి పర్మిషన్స్ లేకుండా 25 ట్రిప్పులు డంపు చేసిన విషయం తెలుసుకుని మండల తాసిల్దార్ కు సమాచారం ఇచ్చారు ఎస్సై వెంకటకృష్ణ. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు.ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక ర వాణా చేసినా, డంపింగ్ చేసినా కఠిన చర్యలు తప్పవనితెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో నుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్ర మంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీస్‌శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తుందన్నారు. ఇప్పటివరకు అనేక ప్రాం తాల్లో దాడులు నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసిన ట్లు ఎస్ఐ వెంకటకృష్ణతెలిపారు. అక్రమ రవాణా చేసే వారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ(పీడీపీపీ) చట్టం, మైన్ అండ్ మినరల్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నవారి కి మ్రామే ఇసుక రవాణా చేయడానికి, విక్రయించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇత రులెవరైనా ఇసుక అక్రమ రవా ణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఇసుక అక్రమ రవాణా గురించి పోలీసులకు సమాచారం ఇవా ్వలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లకు
పర్మిషన్స్ తీసుకుని ఇసుక రవాణా చేసే వారికి ఎటువంటి ఇబ్బంది ఉండదని ఎస్ఐ తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలి . జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య





తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు వట్టిపల్లి మండల :మండల పరిధిలోని దేవనూర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య లబ్ధిదారులకు సూచించారు శుక్రవారం వట్టిపల్లి మండలం, దేవనూరు గ్రామంలో బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ లో వున్నా ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఎంత త్వరగా పూర్తిచేస్తే అంత త్వరగా బిల్లులు లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు. స్వయం సహాయక బృందాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వడ్డీ లేని రుణాల ద్వారా ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తామని తెలిపారు . క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు . ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తేవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు.
ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణం పనులు పూర్తి చేయడంలో జిల్లాను అగ్రగామి గా నిలపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు , సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే, కలెక్టర్

- ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా మెరుగైన శిక్షణ అందించాలని హితవు







నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై :18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాలిటెక్నిక్ కళాశాలలను శుక్రవారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రిన్సిపాల్స్, అధ్యాపకులతో సమావేశమై, ఒక్కో విభాగం వారీగా నమోదైన ఫలితాలను, అధ్యాపకుల ఖాళీలు, అవసరమైన మౌలిక సదుపాయాలు తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం తరగతి గదులు, వర్క్ షాప్ లను సందర్శించి, పనితీరును పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులతో భేటీ అయ్యి, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెకానికల్, సివిల్స్ తదితర వర్క్ షాప్ లలో యంత్ర పరికరాల పనితీరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దోహదపడేలా విద్యార్థులకు నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని హితవు పలికారు. సాంకేతిక విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా వివిధ డిప్లొమా కోర్సులలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తే, విద్యార్థిని, విద్యార్థులు చక్కటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొంది, సాంకేతిక నైపుణ్యాన్ని ఏర్పర్చుకుంటే, యువత స్వయం ఉపాధి పొందేందుకు కూడా అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా బోధనా సిబ్బంది అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తూ, అవసరమైన బోధనా సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే, వాటిని సవరించుకుని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణను మరింతగా మెరుగుపర్చాలని సూచించారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో కేవలం ఉత్తీర్ణత సాధిస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రతిభను కొలమానంగా గుర్తిస్తూ ఆయా సంస్థలు ఉపాధి కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించే పోటీ పరీక్షలలో సైతం నెగ్గుకురావాలంటే అత్యుత్తమ ప్రతిభను చాటాల్సిన ఆవశ్యకత నెలకొని ఉందన్నారు. డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వెంటనే ఆయా సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించేలా విద్యార్థిని, విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు. డిప్లొమా అనంతరం పై చదువులు చదివే వారికి మంచి ప్లేస్ మెంట్ లతో కూడిన ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీలలో ప్రవేశాలు దక్కేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని హితవు పలికారు. ఇకనుండి తాను క్రమం తప్పకుండా ప్రతి మూడు మాసాలకు ఒకసారి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల నిర్వహణ, ఫలితాల సాధనపై సమీక్ష జరుపుతానని కలెక్టర్ స్పష్టం చేశారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్, బోధనా సిబ్బంది ఉన్నారు.

# పచ్చదనాన్ని పర్యావరణ నీ పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

- ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి, జులై 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :పతి ఒక్కరు వారి ఇంటి పరిసరాలలో పొలం గట్ల వద్ద చెట్లను నాటి పర్యావరణ ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది అని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు అన్నారు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగంగా, అటవీ శాఖ అధికారులు లింగంపేట్ బీట్ పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటారు మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు పర్యావరణ సంరక్షణ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూపచ్చదనం పెంచడం అనేది ఈ తరం బాధ్యత మాత్రమే కాదు, భవిష్యత్ తరాల భద్రతకు మనం వేసే బోన్సాయి. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కనీసం ఒక్కో మొక్క నాటి దాన్ని సంరక్షిస్తేనే వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు.అటవీ శాఖ అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు. మొక్కలు నాటడం అనంతరం వాతావరణ మార్పుల ప్రభావం, చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు కూడా నిర్వహించారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు

- ఉచిత బియ్యం పంపిణీ తో కడుపు నిండా తిండి తింటున్న పేదలు.మంత్రి ధనసరి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) జులై18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉందని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ లో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు.రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని, నేడు అర్హులైన వారందరికీ నూతన్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులనుఅభినందించారు. సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోనీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు.అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు.బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు.అడవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ మన్సూర్ నాయక్, డి ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ

- రైతులందరికీ ప్రభుత్వం ఆసరా మంత్రి సీతక్క






ఏటూరునాగారం(ములుగు) జులై 18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువఆదాయంపొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463/-నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు.రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 %డ% 3 టన్నుల దిగుబడి, ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు.అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎ యాదయ్య



తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: విద్యార్థులు సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ యాదయ్య అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని నేరుపెల్లి ప్రాథమిక పాఠశాలను ఉదయం జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠ్యపుస్తకం లోని అంశాల ఆధారంగా పరీక్షించారు .విద్యార్థుల సామర్థ్యాల పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు .రెండవ జత యూనిఫామ్ లు ఆగస్టు 5వ తేదీలోగా పాఠశాలకు చేరుకునేలా ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని కోరారు. మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని పండే పరిసరాలను పరిశీలించడం జరిగింది పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు

## మాజీ ప్రభుత్వ విప్ కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేత

కామారెడ్డి, జిల్లా 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కామారెడ్డి లో శుక్రవారం మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ని భిక్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుంచాల శేఖర్ కలిసి తన చిన్న కూతురు వివాహం సందర్భంగాపెండ్లి పత్రిక అందజేసి వధూ,వరులను ఆశీర్వదించాలని కోరారు.ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య నాయకులకు కూడా పెండ్లి పత్రిక అందజేసి ఆహ్వానించడం జరిగింది.వారి వెంట దోమకొండ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంధ్ర మధుసూదన్ రావు,మాజీ ఎంపీపీ కానుగంటి శారదా నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, మండల పార్టీ యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్,నాయకులు బొబ్బసాని శంకర్ తదితరులు ఉన్నారు.

## యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి వినతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18:నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి యాదవ సంఘ సభ్యులు యాదవ సంఘ కమ్యూనిటీ భవనం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ని కోరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, యాదవ సంఘనికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఇందల్వాయి మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్,ఇందల్వాయి యాదవ సంగం అధ్యక్షులు గొల్ల లింగం,యాదవ సంఘ మండల సెక్రెటరీ బొట్టు శీను, గొల్ల రాంబాబు, జక్కుల లింబాద్రి, భోగం ప్రశాంత్, కాంట్రాక్టర్ మోతిలాల్, లోకని గంగారాం ఉన్నారు.

## సాహేద్ నగర్ గ్రామంలో డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య రెడీ



సంగారెడ్డి తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 18 :డిజిటల్ సర్వే నిర్వహణ వేగంగా పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య వట్టిపల్లి మండలం సాహేద్ నగర్ గ్రామంలో డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామంలోజరుగుతున్న డిజిటల్ రిసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పరిశీలించారు రైతుల సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కరించడానికి డిజిటల్ రిసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ డిజిటల్ రిసర్వే పైలట్ ప్రాజెక్టు గా రాష్ట్రంలో ములుగు, ఖమ్మం ,జగిత్యాల, మహబూబ్ నగర్ , సంగారెడ్డి జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది.వాటిలో సంగారెడ్డి జిల్లా, వట్టిపల్లి మండలం, సాహేద్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు . గ్రామంలోని రైతులతో మాట్లాడారు. భూసమస్యలు ఉంటె డిజిటల్ సర్వే లో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు . ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐ నే ష్ ఆర్ డి ఓ పాండు ,రెవెన్యూ అధికారులు మండలపరిషత్ అధికారులు సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు

## సుద్దులంలో పొలం బాట కార్యక్రమం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 18 : కోటగిరి మండలంలోని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కొత్తపల్లి సెక్షన్లోని సుద్దులం డిస్ట్రిబ్యూషన్లో పోలం బాట, భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి భద్రతా చర్యలు అండ్ ఏజీఎల్ మోటార్లకు కెపాసిటర్ల ప్రయోజనాలు, విద్యుత్ వినియోగంపై పలు విషయాలను వివరించారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు 1912 టోల్ఫ్రీ నంబర్ సౌకర్యం పై వివరించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి విద్యుత్ శాఖ ఏఈ బుజ్జి బాబు కొత్తపల్లి సీనియర్ లైన్మెన్ రాజా గౌడ్ విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఈ-చలాన్ వెబ్సైట్ల తో తస్మాత్ జాగ్రత్త హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగర పౌరులకు హెచ్చరిక

సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 18తెలంగాణ పత్రిక : ఆన్లైన్లో చలామణి అవుతున్న నకిలీ ట్రాఫిక్ ఈ-చలాన్ వెబ్సైట్ల గురించి హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక జారీ చేశారు, పౌరులు అధికారిక సైట్, ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాలని కోరారు. వంటి మోసపూరిత వెబ్సైట్లు చట్టవిరుద్ధమైన చెల్లింపులను అంగీకరిస్తున్నట్లు సమాచారం. ఏదైనా అనధికారిక ప్లాట్ ఫామ్లలో చెల్లింపులు చేయవద్దని పోలీసులు గట్టిగా సలహా ఇస్తున్నారు.ట్రాఫిక్ జరిమానాలను అధికారిక వెబ్సైట్ ద్వారా మాత్రమే ధృవీకరించాలని, ఏదైనా అనుమానాస్పద లేదా నకిలీ వెబ్సైట్లను హైదరాబాద్ సిటీ పోలీసులకు నివేదించాలని పౌరులను ప్రోత్సహిస్తున్నారు. 1930 కి కాల్ చేసి వ్యక్తులు ఫిర్యాదు చేయవచ్చు.ట్రాఫిక్ జరిమానాలకు సంబంధించిన ఆన్లైన్ చెల్లింపు మోసం నుండి ప్రజలను రక్షించడంమే లక్ష్యంగా

## ఉచిత మెగా వైద్య శిభిరంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ జులై 18(తెలంగాణ పత్రిక):-హయత్ నగర్ డివిజన్లోని రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని,వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది.సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ,భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో గల అలీయావర్ జంగ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్,హియరింగ్ డిజేబిలిటీస్,సికింద్రాబాద్,భారతీయ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ,ప్రాంతీయ కార్యాలయం,సికింద్రాబాద్ వారు ఈ యొక్క వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.వినికిడి సమస్యలు,కీళ్ళ నొప్పులు,వెన్ను నొప్పి సమస్యలకు పరీక్షలు నిర్వహించి,ఉచితంగా చక్రాల కుర్చీలు,వినికిడి యంత్రాలు,నెక్ బెల్టులు,నడుము బెల్టులు,నీ క్యాప్స్,చేతికర్రలు ఉచితంగా ఇవ్వనున్నారని వారు తెలిపారు.కావున ఈ యొక్క అవకాశాన్ని కాలనీవాసులందరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలపడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,సీనియర్ సిటిజన్ సభ్యులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు సికెల్ సెల్ రక్త పరీక్షలు




చర్ల జులై 18 (తెలంగాణ పత్రిక):మండలం పరిధిలో తేగడ జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో శుక్రవారం గిరిజన విద్యార్థులకు పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం జీ జ్యోతి ఆధ్వర్యంలో సత్యనారాయణపురం వైద్య సిబ్బందిచే 20 మంది గిరిజన విద్యార్థులకు సికెల్ సెల్ రక్త పరీక్షలు నిర్వహించారు. సికిల్ సెల్ అనీమియా అనేది వంశపారంపర్య వ్యాధులలో ఒకటని, ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణంపై ఎక్కువగా ప్రభావం చూపి, శరీరం అంతటా ఆక్సిజన్ను రవాణా చేస్తుందని, రక్త ప్రవాహాన్ని నెమ్మదిగా అడ్డుకుని, దీని వలన రక్తహీనత వస్తుందని వైద్యులు తెలిపారు. వర్షాకాల సీజన్ వలనవ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే చర్ల మండలంలో సికిల్ సెల్ వ్యాధి సోకినవారు 1000 మందికి పైగా ఉన్నారని ముందస్తు చర్యల్లో భాగంగా రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జ్ప్రధానోపాధ్యాయురాలు టీ జ్యోతి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సురేష్ బాబు, జయ, మంజుల, వాణి, కళ్యాణి, సీ ఆర్ పీ శ్రీలత, ఏఎన్ఎమ్ లు సమ్మక్క, రాజ్య లక్ష్మి, దేవాయని, పార్వతి, సారమ్మా, రమాదేవి, పద్మావతి పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 18 :ఏన్కూర్ మండలానికి కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు ప్రక్రియ జారీ చేసినది ప్రజలు రేషన్ కార్డు కొరకు ఎప్పుడెప్పుడా అని వెయ్యి కలుద్దాం ఎదురుచూస్తున్న ప్రజలకు నూతన రేషన్ కార్డులు ప్రతి లబ్ధిదారులకి పంపిణీ కొరకు రేషన్ షాప్ డీలర్ లకు ఇవ్వడం జరిగింది. రేపు వైరాలో మార్కెట్ యార్డ్ లో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అలాగే ఇందిరా మహిళా శక్తి సంబరాలు సంబరాల్లో భాగంగా పంపిణీ కార్యక్రమం జరగనుంది కావున లబ్ధిదారులందరూ పాల్గొని కొత్త రేషన్ కార్డు పొందిన ప్రజలు మీ మీ డీలర్లను ఉన్న రిజిస్టర్ లో సంతకం చేసి మీ రేషన్ కార్డులు పొందగలరని,తహాశీల్దార్ సి హెచ్ శేషగిరిరావు తెలిపారు.

## ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ఆద్వర్యంలో బోనాల వేడుకలు

- హాజరైన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యం లో బోనాల వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆషాఢమాసం లో జరిగే బోనాల పండుగ సందడి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ లో అంబరాన్ని అంటాయి.అమ్మవారికి బోనం సమర్పించడం తో పాటు పోతురాజుల విన్యాసం,భవిష్యవాణి రంగం తదితర అంశాలు పిల్లలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య పున్నారెడ్డి ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ కు సన్మానం



తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: .కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్, లయన్స్ క్లబ్ మెంబెర్, కొమురం భీమ్ జిల్లా బి. జె. పి. మాజీ అధ్యక్షులు కొత్తపల్లి. శ్రీనివాస్ నూతన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుక్రవారం కాగజ్ నగర్ కిమ్స్ హాస్పిటల్ కమ్యూనిటీ హాల్ నూతన బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేసినారు. కొత్త పల్లి. శ్రీనివాస్ మాట్లాడుతూ నన్ను నూతనంగా బాల్ బాడ్మింటన్ అధ్యక్షులు ఎన్నుకున్నందుకు నూతన కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అసోసియేషన్ తరుపున క్రీడాకారులకు. క్రీడాకారిణికులకు క్రిడను మెరుగుపరిచేందుకు తన వంతు ఆర్థికంగా పరంగా సహాయ %శీ%సహాకారాలు చేస్తామని తెలిపారు. ఈ నూతన ఎన్నికైన సందర్భంగా ఏమైనా అంతర్ జిల్లాల బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్ చేస్తే ఆర్థికంగా పరంగా తన వంతు సహాయ సహకారాలు చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బాడ్మింటన్ చీఫ్ పాట్రాన్. ఆర్. నారాయణ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎస్. తిరుపతి,.కోశాధికారి. యూ. శంకర్, వైస్ ప్రెసిడెంట్. వి. మహేందర్, కె. భాస్కర్,జాయింట్ సెక్రటరీ . ఎమ్. వెంకటేశ్వర్లు,ఏల్. హరిలాల్, అడ్వైసర్. ఆర్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, ఎమ్. చందర్, ఆర్ రామకృష్ణ రెడ్డి, కే. మల్లేష్ పాల్గొన్నారు

## భాగ్యలత బీడీఎల్ కాలనీ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ జులై 18?తెలంగాణ పత్రిక):- హయత్ నగర్ డివిజన్లోని భాగ్యలత బీడీఎల్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని వారి నివాసంలో కలవడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ బీడీఎల్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపుతూ కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అదేవిధంగా బీడీఎల్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఈ ఆదివారం రోజున కాలనీలో అంగరంగ వైభవంగా నిర్వహించే బోనాల పండుగలో కార్పొరేటర ని ముఖ్య అతిథులుగా పాల్గొనవలసిందిగా ఆహ్వానించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బాబు,కొండల్ రెడ్డి,శ్రీనివాస్,బాల సిద్ధులు,చంద్రశేఖర్,జనార్దన్ రెడ్డి,జంగారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,కృష్ణారెడ్డి,మోహన్ రెడ్డి,లింగం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మునిపల్లి విశ్వనాథం పట్టణ పద్మశాలి సేవాసమాజంపై చేసిన అసత్య ప్రచారాన్ని ఖండించిన పట్టణ పద్మశాలి సేవాసంఘం సభ్యులు

సదాశివపేట, జూలై 18, ( తెలంగాణ పత్రిక ) :సదాశివపేట పట్టణం చేనేతసహకార సంఘభవనము నందు పట్టణపద్మశాలి సేవాసమాజము అధ్యక్షులు మేకల జనార్దన్ అధ్యక్షతను వహించగా ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం ఆధ్వర్యంలో పత్రికా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే తేది :16-07-2025 బుధవారము రోజున మునిపల్లి విశ్వనాథం పోలీస్ స్టేషన్లో ఇచ్చినటువంటి దరఖాస్తుకు గాను పత్రికా ముఖంగా ఇస్తున్నటువంటి వివరణ ఇది. ఇక్కడ అతను చెప్పిన నాలుగు గల్లీల పూర్వ పెద్దమనుషులు, పట్టణ పద్మశాలి యువజన సంఘం %=వస్త్ర. చీశీ%.131/1982 సదాశివపేట డాక్యుమెంట్ ద్వారా స్థలమును కొని, ఇట్టి స్థలమును పద్మశాలి కమ్యూనిటీ భవనము కట్టుటకొరకు వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. దానిని దృష్టిలో ఉంచుకొని మన స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పద్మశాలి కమ్యూనిటీ భవనము నిర్మించుట కొరకు చొరవ తీసుకొని ఇట్టి స్థలము నందు కూర్చోవడానికి ఒక హాలును నిర్మించినారు. ఈ భవన నిర్మాణం ఇంకా పూర్తికావల్సి ఉంది. దానిని పూర్తి చేయడానికి ప్రభుత్వం నుండి నిధులసేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఇందుకు ఇతర గల్లీల కులపెద్దలు కూడా



ఏకీభవించారు.ఒక్క మునిపల్లి విశ్వనాథం లోపలికోటకు చెందిన కొంతమంది వారి అనుచరులు తప్ప మిగిలిన మూడు దైవాల కులపెద్దలు ఎం.ఎల్.ఎ చింతా ప్రభాకర్, గోపాల్ గారికి సపోర్టుగా ఉండి ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయించుకోవాలని కృషి చేస్తున్నారు. ఇట్టి మంచి కార్యక్రమానికి రాజకీయ స్వలాభాపేక్షతో, ఈర్ష్యాభావంతో దీనిని రాజకీయ కుట్ర చేయాలని వారు ప్రయతిన్నిస్తున్నారు. మునిపల్లి విశ్వనాథం ఇప్పటికైనా మీరు చేసే తప్పుడు ప్రచారాన్ని మానుకొని మాతో ఏకీభవించి భవన నిర్మాణం పూర్తి అయ్యేలా నాలుగు కుల దైవాల పెద్ద మనుషులు సూచించిన విధంగా పట్టణ పద్మశాలి సేవాసంఘం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని సూచించడం జరిగింది. ఈ భవనం అన్ని గల్లీల పద్మశాలీయులకు సంబంధించినది. ఇట్టి భవనము పూర్తి అయ్యాక అన్ని గల్లీల పద్మశాలీయులు ఉపయోగించుకోవచ్చని తెలియజేయుచున్నాము. ఇట్టి స్థలము గొల్లకేరిలో ఉండడం వలన భవన నిర్మాణ పనులను మరియు దాని సంరక్షణ కొరకు గొల్లకేరి పద్మశాలీయులు ముందుడుటకు గాను అన్ని గల్లీల కులపెద్దలు తీర్మానించారు.చింతా గోపాల్, మధునాల నర్సింలు, చింతా ఆనంద్ లు మునిపల్లి విశ్వనాథంపై దౌర్జన్యానికి పాల్పడ్డారని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇది అసత్య ప్రచారము, అవాస్తవమని, అతను పద్మశాలీలను తప్పుతోవపట్టిస్తూ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, గోపాల్ గారిని బదలాం చేయుటకు ప్రయత్నిస్తున్నాడని మిగిలిన మూడు కుల దైవముల కుల పెద్దలు పత్రికాముఖంగా తెలియజేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణపద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మేకల జనార్ధన్, గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వానాథం, ప్రధాన కార్యదర్శి యెన్నం మల్లేశం, ఉపాధక్షులు మధునాల నర్సింలు, చిల్వేరి వెంకటేశం, వెంకటాపురం నగేష్, గుజ్జరి ఆంజనేయులు, కొంగరి ప్రభు, చిల్వేరిరవి, అడ్డగట్ల మనోహర్, శంకర్, గాజుల శ్రీనివాస్, సోమ శంకర్ మరియు పద్మశాలి మూడు గల్లీల కులసంఘం పెద్దలు పాల్గొన్నారు.

## పోషమ్మ గుడి నిర్మాణానికి ఉదారవంతుల విరాళం

- లింగంధన మాజీ సర్పంచ్. రాంరెడ్డి నుంచి 1,02,116 విరాళంగా అందినట్లు ఆలయ కమిటీ ప్రకటన
- గ్రామ అభివృద్ధిలో భాగంగా దేవాలయానికి సహకరించటం హర్షణీయమని కమిటీ సభ్యులు

కేశంపేట మండలం, జూలై 18 (తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలానికి చెందిన లింగంధన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోషమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ ఎడమ రాంరెడ్డి గారు రూ.1,02,116 (ఒక లక్ష రెండువేల నూట పదహారు రూపాయలు)ను విరాళంగా



అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..”గ్రామ దేవతగా పూజించే పోషమ్మ తల్లి ఆలయాన్ని స్వయంగా గ్రామస్తులే నిర్మిస్తున్న ఈ పవిత్ర కార్యక్రమానికి రాంరెడ్డి ఇచ్చిన విరాళం ఎంతో స్ఫూర్తిదాయకం. ఇటువంటి దాతలు మరెందరికైనా ఆదర్శంగా నిలవాలి” అని పేర్కొన్నారు.దాత ఎ. రాంరెడ్డి మాట్లాడుతూ..

“పోషమ్మ తల్లి ఆశీస్సులతోనే ఈ స్థాయికి వచ్చాను. నాకు ఈ ఊరి మీద ఎంతో గౌరవం ఉంది. గ్రామస్థులు కోరగానే ఆలయ నిర్మాణానికి నా వంతు సహకారం అందించడం నా బాధ్యతగా భావించాను” అని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కావాలి గుమ్మడయ్య, నాగిళ్ళ చిన్న రామస్వామి, ఎన్. పెద్ద కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. సురేందర్, ఎన్. భాస్కర్, ఎన్. బాలస్వామి, ఎన్. ఇస్తరి, ఎన్. బాలయ్య, ఎన్. చంద్రయ్య, ఎన్. బాబు, ఎన్. నరసింహ, ఎన్. చెన్నయ్య, ఎన్. శ్రీశైలు, పంది శ్రీనివాస్ రెడ్డి, కె. సత్యనారాయణ రెడ్డి, నాగిళ్ళ విష్ణు, నెల్లికంటి అంజయ్య, ఎన్. ఇస్తరి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే ది మా ప్రజాప్రభుత్వం

- ఎమ్మెల్యే మదన్ మోహన్

కామారెడ్డి ,జూలై 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొత్త రేషన్ కార్డులను శుక్రవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ గారి చేతుల మీదుగా గాంధారి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డ్ మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ,ृ ప్రభుత్వం పేదల ఆకలి తీరుస్తోంది.




గతంలో రేషన్ షాపుల ద్వారా దొడ్డ బియ్యం పంపిణీచేసినప్పుడు ప్రజలు ఆసక్తి చూపేవారు కాదు. ఇప్పుడు నాణ్యమైన సన్న బియ్యం అందించడంతో ప్రతి కుటుంబం ఉపయోగం పొందుతోంది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం, అదనపు కుటుంబ సభ్యుల పేర్లను జతచేయడం ద్వారా పేదల జీవితాలలో మార్పు తీసుకువస్తోంది.రేషన్ కార్డు పొందిన దశనుంచే సన్న బియ్యం పొందవచ్చని వెల్లడించిన ఎమ్మెల్యే గారు,ృ రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఇది ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది,అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, లింగంపేట, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట,గాంధారి మండల సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మండల బిజెపి నాయకులు

- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 18 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ యొక్క ఎంపీ నిధులతో నేడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో నర్మాల గ్రామంలో రజక సంఘ భవన నిర్మాణం కోసం ఐదు లక్షల నిధులు, గంభీరావుపేట మున్నూరు కాపు సంఘం బ్యాలెన్స్ వర్క్ కోసం ఐదు లక్షలు, సముద్ర లింగాపూర్ గ్రామంలో 5 లక్షల రూపాయల నిధులతో ముదిరాజు సంఘం భవనానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి హాజరయ్యారు అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాల అభివృద్ధి





ధ్యేయంగా బండి సంజయ్ కుమార్ అభివృద్ధి చేయడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్ళు పంపిణీ తో పాటు ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి మోడీ కిట్ అందిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్, పత్తి స్వామి రాజ్ రాజు గౌడ్, ఎల్లారెడ్డిపేట మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, గంభీరావుపేట్ మండల శాఖ నాయకులు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, దేవేందర్ యాదవ్, ఎలేందర్, మోహన్ స్వామి, డాక్టర్ సత్యనారాయణ, రాజిరెడ్డి, దేవరాజ్ ,పుల్య నాయక్ , నరేష్, నారాయణ, నర్సింలు, ఎల్లం, రమేష్, రాజు, దేవా గౌడ్, రాజేష్, రాజు, దేవేందర్ నాయక్ తో పాటు రజక సంఘం కమిటీ సభ్యులు, మున్నూరు కాపు కమిటీ సభ్యులు, ముదిరాజు సంఘం కమిటీ సభ్యులు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆదివాసి గ్రామాల్లో రోడ్లు వంతెనలు నిర్మించాలి

- మరియు కనీస సౌకర్యాలు కల్పించాలి

వాంకిడి జూలై 18 (తెలంగాణ పత్రిక):-కొమరం భీం జిల్లాలో 15 మండలంలోని చాల గ్రామాలు ఇప్పటికి అనేక సమస్యలతో కొట్టు మిట్టా డుతున్నాయి.ప్రభుత్వాలు ఆదివాసుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న, ఆదివాసి గ్రామాలకు దక్కు తున్నదిమాత్రం శూన్యం. ఇలాంటి పరిస్థితి కొమురం భీం జిల్లా వాంకిడి మండలం లోని చాలా ఆదివాసి గ్రామాలలో నెలకొన్నది.మండలంలోని ఆదివాసి గ్రామాలు ఇంకా అభివృద్ధికి నోచు కోకుండ ఆమడు దూరం లోనే ఉన్నాయి. మండలంలో అనేక గ్రామాలకు బీటి రోడ్లు, వంతెనలు లేకపోవడంతో మట్టి రోడ్లు ఉండటంతో వర్షాకాలంలో గ్రామస్థులు చాలా ఇబ్బంది ఎదుర్కోవల్సి వస్తున్నది. వర్షం వస్తే మట్టి రోడ్ల మీద మొత్తం బురద ఏర్పడి, మోకాల లోతు వరకు దిగబడి ఎటు కదలలేని పరిస్థితి ఉంటుందని,





బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగి పోతాయని, ఏమైన అత్యవసర పరిస్థితులు వస్తె పరిస్థితి చాలా దారుణంగా మారుతుందని, మరియు మండల, జిల్లా కేంద్రాలకు వెళ్ళడానికి చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని గిరిజన ఆదివాసుల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సోయం గూడ, చిత్తరీట్ మరియు రింగారిట్ మూడు గ్రామాలకు బీటి రోడ్డు,వంతెనలు నిర్మించాలని, చాలా సార్లు ప్రజా ప్రతినిధులకు ,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళిన మా సమస్యను ఎవరు పట్టించుకో లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కావున 3 గ్రామాల ప్రజలు చందాలు జమ చేసి మట్టి రోడ్డు కు మరమ్మత్తులు చేసి, బురద నీటి గుంతల్లో ట్రాక్టర్ల ద్వారా ఇసుక ను వేసి రోడ్డుకుమరమ్మత్తులు చేయించి, భవిష్యత్తులో గుంతలు పడకుండా రోడ్డు ను చదును చేయించారు. రోడ్డు మరమ్మత్తుల కోసం సుమారుఅరవై వేలు ఖర్చు వచ్చిందని గ్రామస్తులు తెలిపారు .ఇకనైన పాలకులు ప్రజల కోసం వచ్చిన సొమ్మును దోచుకుని, దాచుకోకుండా గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల కోసం ఖర్చు చేయాలని,మా మూడు గ్రామాలకు బీటి రోడ్డు , వంతెనలను నిర్మించి తమ కష్టాల ను దూరం చేయాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులను మరియు మండల , జిల్లా సంబంధిత అధికారాలను కోరుకుంటున్నారు.

## డిగ్రీ కాలేజీలో ఘనంగా బోనాల ఉత్సవాలు

గంగిరావుపేట తెలంగాణ పత్రిక జులై 18 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈరోజు బోనాల ఉత్సవాలను డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ శ్రీమతి.వి వాణి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీమతి. విజయలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభిస్తాయని తెలియజేశారు.ఈ




కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు బోనాలను చక్కగా అలంకరించి ఆటపాటలతో అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్, ఐక్యువేసి కో ఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి, టాస్క్ కో ఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రావణ్ కుమార్, లైబ్రరీ అండ్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె వి బిక్షమయ్య, శ్రీనివాస్, సుచరణ్, మహేష్, కృష్ణ ప్రసాద్ జగన్నాథం శైలజ దీపిక, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సత్యానందం, శంకరయ్య, నదీమ్, మాలి, లక్ష్మీ, జ్యోతి,రవి తదితరులు పాల్గొన్నారు.

# 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు జరపాలి

- సాగుకు అనుకూలమైన భూమిని రైతుల దగ్గర నుంచి తీసుకోవద్దు
- 2013 చట్ట ప్రకారం భూమికి- భూమి ఇవ్వాలి.
- సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట,జూలై 18, ( తెలంగాణ పత్రిక ) :సదాశివపేట మండలం ఆరూరు గ్రామంలో రైతుల దగ్గర నుంచి బలవంతంగా భూములు తీసుకోవద్దని, సాగుకు అనుకూలమైన భూములను అసలు తీసుకోకూడదని, 2013 భూ సేకరణ చట్ట ప్రకారం రైతుల నుంచి భూమి తీసుకుంటే భూమికి భూమి ఇవ్వాలనే నిబంధనను అమలు చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరూరు గ్రామంలో 193 ఎకరాలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం తీసుకోవాలని నోటిఫికేషన్ జారీ చేసింది. రైతుల ఆమోదం లేకుండా బలవంతంగా ఆశలు చూపి భూమి తీసుకోవడం చేయకూడదని అన్నారు.2013 భూ సేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు అభివృద్ధి పేరుతో రైతుల యొక్క సాగు చేసుకుంటున్న భూములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. భూ సేకరణ చట్ట ప్రకారం రైతుల దగ్గర నుండి భూమి తీసుకుంటే భూమికి భూమి ఇవ్వాలని నిబంధన ఆ చట్టంలో ఉందన్నారు. భూమికి భూమి ఇస్తామని ఎందుకు అధికారులు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. బయట మార్కెట్ రేట్లు ఎంతుందో అంతకు మూడు రేట్ల డబ్బులు ఇవ్వాలని నిబంధన కూడా ఈ చట్టంలో ఉందన్నారు. ప్రభుత్వం నోటిఫికేషన్ వేసి 60 రోజుల్లో రైతులు అభ్యంతరాలు తెలపాలని చెప్పడం జరిగింది . కానీ నోటిఫికేషన్ వేసి 35 రోజులు పూర్తయిన ఈరోజు గ్రామ సభ పెట్టడంలో అంతర్యం ఏమిటో అధికారులు సమాధానం చెప్పాలి అన్నారు. బలవంతంగా రైతుల నుండి భూములు తీసుకోవద్దని 2013 భూ సేకరణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని లేనియెడల రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## హైదరాబాదులోని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారిని పంబళ్ల దుర్గ ప్రసాద్ కలవడం జరిగినది



సంగారెడ్డి జూలై 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :హైదరాబాదులోని సంజీవయ్య భవన్లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ డివిఎంసి నెంబర్, జిల్లా అధ్యక్షులు, యువజన సంఘం సంగారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసి మర్యాదపూర్వకంగా సాల్వతో సత్కరించి బొకేతో సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో మంజూరైన రాష్ట్ర ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను వెంటనే నిరుద్యోగుల ఖాతాలో జమచేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రకటించిన రాజు యువ వికాసం యువ కిరణాల పేరిట లబ్ధిదారులు ఎంపిక చేసి వారికి రుణాలను వెంటనే మంజూరు చేయాలని వారు తెలిపారు. ఎస్సీ నిరుద్యోగుల అభ్యున్నతికి పాటు పడవలసిందిగా వారు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం గారు ఎస్సీ నిరుద్యోగులకు అభ్యున్నతికి పాటుపడి త్వరలోనే రుణాలు మంజూరు చేస్తారని ఆశతో సంగారెడ్డి నుంచి మేము హైదరాబాదు వరకు వచ్చి ఆయనను కలిసి మంజూరు చేయాలని వేడుకొనడం జరిగినది. ఇలాంటి అప్పుడు త్వరలోనే రుణాలు మంజూరు చేసి అందరికీ ప్రయోజనం చేసేలా కృషి చేస్తానని ఆయన ఆమె ఇవ్వడం జరిగినది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక పనులు అయితాయని అలాంటప్పుడు ఎవరూ భయపడవలసిన పనిలేదు కాబట్టి అందరికీ రుణాలు వచ్చేలా చూస్తానని ఆయన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో కె రవీందర్, మీ మోహన్, కే రాములు, సుధీర్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జ్వాల తో విద్యార్థినిలలో ఆత్మస్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపుదల

- విద్యార్థినిలకు రక్షణగా నిలవనున్న ఆపరేషన్ జ్వాల
- విద్యార్థినిల స్వీయ రక్షణలో ఆపరేషన్ జ్వాల తో కీలకపాత్ర.
- విద్యార్థినిలకు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి జిల్లా లో మొదటిసారిగా పోలీసుల ఆధ్వర్యంలో నూతన కార్యక్రమానికి శ్రీకారం.
- ఆకతాయిలతో ఆపద సమయంలో ప్రస్తుతం, భవిష్యత్తులో విద్యార్థినిలకు ఉపయోగపడేలా కరాటే శిక్షణలు.
- జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విడుదలవారీగా శిక్షణ ప్రారంభం.
- ఆపదలో అఘాయిత్యాలకు గురికాకుండా విద్యార్థులు స్వీయ రక్షణను కలిగి ఉండాలనే జిల్లా పోలీసుల ఒక ప్రయత్నం.
- మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల,కళాశాల ప్రాంగణంలో ఆపరేషన్ జ్వాలా ప్రారంభం.
- 'ఆపరేషన్ జ్వాల" ను లాంఛనంగా ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





( తెలంగాణ పత్రిక) అదిలాబాద్ జిల్లా జూలై 18 :విద్యార్థినిలకు స్వీయ రక్షణ ఎంతగానో ముఖ్యమైనదని ఆపద సమయంలో ఆదుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని దానికి మొదలే స్వీయ రక్షణ ముఖ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పాఠశాలల మహిళా విద్యార్థినిలకు ప్రత్యేకంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాలా పేరుతో కరాటే శిక్షణ తరగతులను ఈరోజు నుండి ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఈరోజు ఉదయం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల కళాశాల మరియు పాఠశాల నందు జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆపరేషన్ జ్వాల పేరుతో శిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. కరాటే శిక్షణ తరగతులను ప్రత్యేకంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు, మరియు పలు ప్రభుత్వ, ప్రైవేటు కరాటే అధ్యాపకుల సహకారం చే శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో ఒక గంట సమయం మహిళా విద్యార్థులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఉండనున్నట్లు, దీనికి సహకరించిన జిల్లా విద్యాశాఖ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జ్వాలా ముఖ్య ఉద్దేశం విద్యార్థులలో చిన్నతనం నుండి ఆత్మస్థైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం తమ వంతు ప్రయత్నాన్ని మొదలుపెట్టిందని, దీని ద్వారా మహిళా విద్యార్థుల్లో మరియు చిన్నారులలో ఆపద సమయంలో స్వీయ రక్షణ తో తమను తాము కాపాడుకునే ధైర్యాన్ని కలిగి ఉంటారని తెలిపారు. మహిళలు విద్యార్థులు ఎలాంటి ఆపద సమయంలోనైనా ఇలాంటి శిక్షణ కార్యక్రమాల వల్ల నేర్చుకున్న పద్ధతులను ఉపయోగించి తమను తాము కాపాడుకోగలుగుతారని, విద్యార్థుల ధైర్య సాహసాలు పెంపొందించబడతాయని, ఆపద సమయంలో జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించే అంత శక్తి లభిస్తుందని, మహిళలకు ఎల్లవేళలా అందుబాటులో జిల్లా షీ టీం బృందాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎలాంటి ఆపద సమయంలోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించాలని సూచించారు. మహిళల పట్ల జరుగు నేరాల ను తగ్గించడానికి జిల్లాలో వినూత్నంగా ఇలాంటి కార్యక్రమాలను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని మహిళల్లో విద్యార్థినిలల్లో చైతన్యం తీసుకొని వచ్చి అన్ని రంగాల్లో ముందుండాలని సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని నేర్చుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో దాదాపు 500 మంది విద్యార్థులు ఆపరేషన్ జ్వాల ద్వారా శిక్షణ ను తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపిఎస్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, కళాశాల ప్రధానోపాధ్యాయులు, పట్టణ సీఐలు, కరాటే శిక్షణ ను అందించే ప్రైవేటు ప్రభుత్వ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ సర్వే నుపరిశీలించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య





సంగారెడ్డి జూలై 18 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం షాద్నగర్ గ్రామంలో శుక్రవారం డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మొక్కను నాటుతూ ప్రతి ఒక్కరూ గ్రామంలో ఒక్కొక్క ముక్కను నాటాలని ఆమె గ్రామస్తులకు తెలిపారు.మాట్లాడుతూ రైతుల సర్వే నంబర్ల సమస్యల పరిష్కారానికి డిజిటల్ సర్వే ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మండలంలో షాద్నగర్ అనే విలేజ్ని డిజిటల్ సర్వే కు ఎంపిక చేయడం జరిగినది కాబట్టి ఈ యొక్క గ్రామ సర్వేను పూర్తి కావడంతో ప్రతి ఒక్క గ్రామాన్ని డిజిటల్ సర్వే చేసి రైతులకు కార్డులు ఇచ్చి ఎంతో ఉపయోగకరమైన భూములను వారి వారి హద్దులుగా చేసుకొని ఉండాలని ఆమె సూచించారు. ఇకనుంచి ప్రతి ఊర్లో డిజిటల్ సర్వేలు చేసి అందులో నిర్మించుకొని ఈ కొట్లాటలు లేకుండా ఉండాలని డిజిటల్ సర్వే ఎంతో ఉపయోగకరమని ఆమె తెలిపారు. రైతులతో మాట్లాడి భూసంమ్మదిత సమస్యలు డిజిటల్ సర్వే ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో డిజిటల్ సర్వేలు మండల అధికారులు ఎస్సై లవ కుమార్ మరియు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు ల్లో పీఎం నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలి



మఠంపల్లి : జూలై 18 (తెలంగాణ పత్రిక): మఠంపల్లి మండలంలో మండల బిజెపి నాయకులు అన్ని రేషన్ షాప్ లో నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని రేషన్ డీలర్ కు శుక్ర వారం వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు, బానోతు రంగా నాయక్, దుండిగాల ఎల్లయ్య, (మాజీ మండల అధ్యక్షుడు)మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వం బిపిఎల్ ఫ్యామిలీకి రాష్ట్ర ప్రభుత్వం6 కిలోలు ఇచ్చే బియ్యంలో కేంద్ర ప్రభుత్వం వాటా 90%రాష్ట్ర ప్రభుత్వం వాటా10% ఉంది కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోను పెట్టడానికి ఎందుకు అభ్యంతరమో సమాధానం చెప్పాలని పత్రిక ముఖంగా తెలియజేశారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రేషన్ షాపుల్లో నరేంద్ర మోడీ ఫోటో మరియు రేషన్ కార్డులో నరేంద్ర మోడీ ఫోటో ముద్రించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి బిజెపి సీనియర్ నాయకులు ఉప్ప తలపుల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి రావుల హస్సన్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆరాల సైదులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు



(మందమర్రి టౌన్ జులై 18 తెలంగాణ పత్రిక ) :మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్( రెవెన్యూ) గా బాధ్యతలు స్వీకరించిన పి.చంద్రయ్య.ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు నాగుల కిరణ్ బాబు, బెల్లంపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు దాగం శ్రీనివాస్, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ తదితరులు.

## మామిడిగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ



మందమర్రి టౌన్ జులై 18 (తెలంగాణ పత్రిక ) : మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామంలో ఉదయం అర్హులైన వారికి ఎంపీడీఓ రాజేశ్వర్, ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మామిడిగట్టు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు సెక్రెటరీ సంధ్యారాణి,మరియు గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు గజ్జె మహేందర్, దుర్గం కుమార్,బేతి నర్సయ్య, శానగొండ రామన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమారస్వామి, దుర్గం పోశం, సుంకరి నంబయ్య, మాజీ డీలర్ నర్సయ్య, బొంబాయి శ్రీనివాస్, శానగొండ రాజన్న మరియు గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే

- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి



ఊరుకొండ జులై 18 (తెలంగాణ పత్రిక) :నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో నూతన రేషన్ కార్డుల పై కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం హర్షనీయమని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా కాలయాపన చేసి ఎంతోమంది పేదలకు ఇబ్బంది కలిగించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందించాలనే ప్రధాన సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. పేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని.. ఇది దొరల ప్రభుత్వం కాదని, ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు ప్రతి సంక్షేమ పథకం అందించడానికి రేషన్ కార్డులు ఉపయోగపడతాయని ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు. రైతును రాజుగా చేసే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమీ, యువజన కాంగ్రెస్ నాయకులు మధు రెడ్డి, కొండల్, శ్రీశైలం, యూనిస్,షాకీర్ జగదీశ్, తదితరులు ఉన్నారు.

## తెలంగాణలో ఆంజనేయ గుడి ఉండని ఊరుండదు కె సి ఆర్ పథకం పొందని ఇల్లు ఉండదు



తెలంగాణ మాజీ ఉప ముఖ్య మంత్రి మాజీ ఎం ఎల్ ఎ రాజయ్య :ధర్మసాగర్ జూలై 18 (తెలంగాణ పత్రిక):తెలంగాణలో ఆంజనేయుని గుడి లేని ఊరుండదు కె సి ఆర్ పథకం పొందని ఇల్లు ఉండదని మాజీ ఉప ముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎం ఎల్ ఎ తాటికొండ రాజయ్య అన్నారు.శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో బిఆర్ఎస్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు మాజీ నారాయణగిరి సర్పంచ్ కర్ర సోమిరెడ్డి అధ్యక్షతన బి ఆర్ ఎస్ పార్టీ మండల ముఖ్య కార్య కర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తాటికొండ రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి మండలంలోని పలు గ్రామాల కార్యకర్తలకు సూచనలు చేశారు. నాయకులతో తెలంగాణ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పార్టీ బలోపేతానికి దానికి చేయాల్సిన కృషికి సంబంధించిన విషయాలను కులంకుశంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు ప్రభుదాస్ బిఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మునిగేల రాజు మండల సీనియర్ నాయకులు కుమార్ దేవేందర్ రెడ్డి సోంపల్లి కరుణాకర్ చాడ కుమార్ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు కమలేష్ రాజారపు సుమన్ మెరుగు రాజు మాజీ ఎంపీటీసీలు బొడ్డు శోభ సోమయ్య జోజి పద్మ వివిధ గ్రామాలకు చెందిన గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజెత




మంగపేట,జులై 18(తెలంగాణ పత్రిక) :మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపురం పాఠశాల విద్యార్థులకు ఎన్అర్ఐ పదుచూరి మోహన్ చౌదరి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 20 జతలు స్పోర్ట్స్ యూనిఫామ్ లు అందించారు. ఈ కార్యక్రమంలో జ్వాలాచారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాలా రాకేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ ద్వారా ఎన్అర్ఐ మోహన్ చౌదరి స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం సంతోషం అన్నారు మా ఫ్రెండ్ చెప్పగానే స్పందించి మా ఊరు విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందించడం చాలా గొప్ప విషయం అని, పదుచూరి మోహన్ మరెన్నో సమాజానికి పేద విద్యార్థులకు ఉపయోగ పడే కార్యక్రమాలు చేయాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పదుచూరి మోహన్ చౌదరి విదేశాలలో ఉన్నప్పటికీ సొంత రాష్ట్రం కానప్పటికి ఫ్రెండ్ మాట ను బట్టి కమలాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ ఇవ్వడం చాల సంతోషం. ప్రభుత్వ పాఠశాల లు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం మాత్రమే కాకుండా పదుచూరి మోహన్ చౌదరి లాగా దాతలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు అనంతరం విద్యార్థులకు జ్వాల ట్రస్ట్ వారిచే స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు. విద్యార్థులు జ్వాలా ట్రస్ట్ వారికి పదుచూరి మోహన్ చౌదరి కి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమం లో జ్వాలా ట్రస్ట్ అధ్యక్షులు కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ ఉపాధ్యాయులు ప్రసాద్ నర్సింహా రావు రాజేశ్వర్ రావు వేణుమాధవ్ రెడ్డి రమేష్ బులక్ష్మి మౌలాలి ట్రస్ట్ సభ్యులు సమ్మారావు అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన గీతారెడ్డి



**తుర్కపల్లి, జూలై 18( తెలంగాణ పత్రిక) :** తుర్కపల్లి మండల ఎంపీడీవో గా లెంకల గీతారెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం నుండి తుర్కపల్లి మండలంకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## రైతులు వివరాలను నమోదు చేయించుకోవాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 18 (తెలంగాణ పత్రిక):** జన్నారం మండలం పొన్కల్ క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలలో సుమారు 1141 మంది రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేశామని స్థానిక ఏఈఓ త్రి సంధ్య వెల్లడించారు. శుక్రవారం పొన్కల్ రైతు వేదికలో సుమారు 40 మంది రైతులు వివరాలను నమోదు చేయించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలంటే ప్రతి రైతు తప్పకుండా వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి పార్కింగ్ కార్మికుడు మహేష్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 18 (తెలంగాణ పత్రిక) :** భువనగిరి పట్టణ శివారులోని స్వర్ణ గిరి దేవాలయంలో పార్కింగ్ సెక్షన్ కార్మికుడైన మహేష్ పై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి, మహేష్ కు తగిన న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం మధ్యాహ్నం పార్కింగ్ వద్ద పని చేస్తున్న మహేష్, కారు పార్కింగ్ కొరకు డబ్బులు అడుగగా, కారు లోని వారు మమ్మల్ని డబ్బులు అడుగుతావా అని భూతులు తిడుతు , విచక్షణ కోల్పోయి, మహేష్ పై దాడి చేసి, విపరీతంగా కొట్టడం దారుణమని ఆయన అన్నారు. మహేష్ చెవి భాగంలో దెబ్బలు తగలడంతో, ప్రస్తుతం మహేష్ చెవులు వినబడడం లేదని డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు పంపించారని ఆయన అన్నారు. తండ్రి లేని బీదవాడైన మహేష్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,మహేష్ కు తగిన న్యాయం చేయాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన





**గుండాల, తెలంగాణ పత్రిక:** గుండాల మండలంలోని తుర్కలశాపురం, గుండాల లో జిల్లా పంచాయతీ అధికారిణీ సునంద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, నమూనా భవనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఫ్రైడే- డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సానిటైజేషన్ తప్పనిసరిగా చేయాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి. దేవేందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఎండి సలీం, హౌసింగ్ ఏఈ కావ్య శ్రీ,పంచాయతీ కార్యదర్శులు ఎం. బాల లక్ష్మి, ఎండి మునావర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యూనివర్సిటీ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్



**యాదాద్రి జిల్లా ప్రతినిధి జులై 18 (తెలంగాణ పత్రిక ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 సంవత్సరానికి డిగ్రీ కోర్సుల ప్రవేశానికి అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు స్టడీ సెంటర్ ప్రిన్సిపాల్ జె. రాజారామ్ మరియు కో-ఆర్డినేటర్ ఎస్ జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఆగస్టు 13 లోగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. అలాగే డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థిని విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి ఆగస్టు 13 వరకు చివరి అవకాశం ఉందని వారు తెలిపారు. మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ ఇంచార్జీ కే. ఉపేంద్ర సెల్ నంబర్ 9550633401 ను సంప్రదించాలని వారు అన్నారు.

## తహసిల్దార్ డిప్యూటీ తాసిల్దార్ కు సన్మానం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**చిన్నశంకరంపేట. జూలై 18 (తెలంగాణ పత్రిక) :** నూతనంగా చిన్నశంకరంపేట మండల కేంద్రానికి తాసిల్దారుగా వచ్చిన మాలతి ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం తహసిల్దార్ మాలతి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ కు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ కృపావతి యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తొంట దుర్గాపతి, ఉపాధ్యక్షులు బందెల సు ధాకర్, దేవానంద్,బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ కర్రె సత్తయ్య, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

## జాతీయ గుర్తింపు కోసం గ్రామ పంచాయతీలకు కార్యాచరణ

- అవార్డ్ లక్ష్యంగా శాఖల సమన్వయంపై దిశానిర్దేశం చేసిన ఎంపీడీవో కిష్టయ్య





**కేశంపేట, జూలై 18 తెలంగాణ పత్రిక)పరిశుభ్ర గ్రామాలు :** మెరుగైన మౌలిక సదుపాయాలు, స్వయం ఆదాయ వనరులు ఇవి అన్ని జాతీయ పంచాయతీ అవార్డు పొందే మార్గంలో ప్రాధాన్యమైన అంశాలని మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య అధికారులను చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, అంగన్వాడీ, ఆరోగ్య, విద్య, రైతు, మంచినీటి సరఫరా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.కిష్టయ్య పేర్కొన్న అంశాల సారాంశం ఇలా
ఊ పీఆర్ఐ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ 202324లో ప్రతిభ కనబరిచే గ్రామాలను అవార్డు కోసం ప్రతిపాదించాలి.ఊ వ్యర్థాల నిర్వహణ, తాగునీటి సరఫరా, ఆకలితో కూడిన జీరో మాల్న్యూట్రిషన్ లక్ష్యం సాధన, స్కూల్ ఆధారిత పారిశుధ్యం వంటి సూచీలలో పురోగతి తప్పనిసరిగా చూపాలి.ఊ ప్రతి శాఖ తమ స్థాయిలో సమన్వయం పాటించి, గడువులోగా పూర్తి సమాచారాన్ని సమర్పించాలి, "గ్రామాల అభివృద్ధే మన లక్ష్యం. అవార్డులు పురస్కారం మాత్రమే కాదుమంచి పనిని పొందుపరచే ప్రోత్సాహం. పంచాయతీల ఆదాయ వనరులను విస్తరిస్తూ గ్రామ స్వాయం సమృద్ధి దిశగా పాలు పంచుకోవాలి," అని ఆయన పేర్కొన్నారు.సమావేశానికి తహసీల్దార్ ఆజం అలీ, వ్యవసాయ అధికారి శిరీష, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రదీప్, అలాగే ఐసీడీఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు. సమావేశ ముగింపుని సమన్వయ కార్యాచరణకు అవతలి వారాహాలుగా నిర్దేశించామని ఎంపీడీవో తెలిపారు.

## మఠంపల్లిలో ఘనంగా మాజీ మంత్రి జగదీషరెడ్డి జన్మదిన వేడుకలు



**మఠంపల్లి, జూలై 18(తెలంగాణ పత్రిక) :** మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మఠంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జననేత జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య , సీనియర్ నాయకులు మన్నెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూనాటి ఉద్యమ నేత మాజీ మంత్రివర్యులు పేద బడుగు బలహీన వర్గాల నాయకుడు గుంట కండ్ల జగదీశ్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లాను ఎంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్లారని, ప్రతి పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా అక్కున చేర్చుకొని వారి సమస్యలను తీరుస్తాడని తెలిపారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి జగదీశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోలాహలం కృష్ణంరాజు గారు, మాజీ సర్పంచులు కోలాహలం లక్ష్మీనరసింహారాజు, టీక్యా నాయక్, పాండు నాయక్, దాసరి వెంకటరమణ, మాజీ ఎంపీటీసీలు కుందూరు వెంకటరెడ్డి, నాగు నాయక్, మండల ఉపాధ్యక్షులు ఇరిగెల వెంకటరెడ్డి, కొండేటి సుధాకర్ రెడ్డి లు, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణ సైదులు, మండల నాయకులు పటాన్ హాఫీజ్ ఖాన్, సాముల పుల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జాల కిరణ్ యాదవ్, మండల యువ నాయకులు పరాశరం అయ్యప్ప, బేత ప్రతాపరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య యాదవ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య, పార్టీ అధ్యక్షులు రాముడు నాయక్, వీరంరెడ్డి వీరారెడ్డి, కుర్రి కాశయ్య, గొట్టం ప్రకాష్, కొత్తూరు వెంకన్న, బాబు నాయక్, ఆరల నాగరాజు, కస్తాల మట్టయ్య, హార్జు నాయక్, కోటేశ్వరరావు, మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి





**తెలంగాణ పత్రిక జులై 18 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం కొత్తగూడెం:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం.
పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకందేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.
ఈ సమావేశాల్లో. తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న,
మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధనారీశ్వరుల తాండవం వైవిధ్యం "స్నేహా" బంధం

- సబ్ టైటిల్స్ తెలంగాణలోనే ఎక్కడా లేని విధంగా నిజామాబాద్ లో ప్రత్యేకం
- స్నేహా సొసైటీలో కన్నుల పండువగా బోనాల ఊరేగింపు
- వారి కళ్ళల్లో ఆనందం వారి ఆరోగ్యం కోసమే బోనాల పండుగ స్నేహా సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య



**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** ఇంట్రోమాకు కూడా టైం వస్తుంది.. మాకొక రోజు వస్తుంది.. అప్పుడు ఉంటుందీ సందడే సందడి... అంటుంటారు చాలా మంది.. నిజామాబాద్ లో హిజ్రాలకు ప్రత్యేక గుర్తింపు పొందిన మహిళలకు అలాంటి రోజునే కళ్ళ ముందుకు తీసుకొచ్చారు స్నేహా సొసైటీ ప్రిన్సిపల్ కార్యదర్శులు.. సిద్ధయ్య జ్యోతిలు.. వారి కల నెరవేర్చారు.. తెలంగాణలోనే ఎక్కడా లేని విధంగా హిజ్రాలకు బోనాల పండుగ నిర్వహించి వారిలో సంతోషాన్ని ఆహ్లాదాన్ని నింపారు.. నిజామాబాద్ లో హిజ్రాలు తాండవం ఆడారు.. నృత్యాలు చేస్తూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు.. అమ్మ వారి బోనాలు ఎత్తుకొని పరవశించిపోయారు.. స్నేహా సొసైటీ తమ టార్గెటెడ్ ఇంటర్ వెన్షన్ ప్రాజెక్టు గొడుగు కిందకు వచ్చే హిజ్రాలు ప్రత్యేక గుర్తింపు పొందిన మహిళలకు రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా నిజామాబాద్ లో బోనాల పండుగ నిర్వహిస్తూ వస్తోంది.. స్నేహా సొసైటీ ఆరేళ్లుగా ఇలా ఉత్సవాలు నిర్వహిస్తోంది.. ఒక ఎన్.జి.ఓ ఇలా హిజ్రాలకు పండుగ జరపడం ప్రప్రథమం.. అందుకే అర్ధ నారీశ్వరులు అందంగా ముస్తాబై.. భారీగా తరలివచ్చారు.. బోనాలు ఎత్తుకొని పులకించి పోయారు.. డప్పు చప్పుల్ల మధ్య బోనాలు నెత్తిన ఎత్తుకొని ఆనందంగా నృత్యాలు చేశారు.. స్నేహా సొసైటీ నుంచి హౌసింగ్ బోర్డు వరకూ ఊరేగింపు నిర్వహించారు. పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించారు.. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.. చల్లంగా చూడమ్మా పోచమ్మ తల్లి అంటూ వేడుకున్నారు.. అనాథలు అభాగ్యులు అందులు మానసిక వికలాంగులకు సేవ చేస్తున్న సొసైటీ సేవలు విస్తరించాలని ఆకాంక్షించారు.. ఆపై భోజనాలు చేసి తమ కోసం బోనాల పండుగ నిర్వహిస్తున్న



స్నేహా సొసైటీ చల్లగా ఉండాలని దీవించి వెళ్లారు...వారు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలనే బోనాలు – సిద్ధయ్య

హిజ్రాలు ప్రత్యేక గుర్తింపు పొందిన మహిళలు ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు స్నేహా సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య తెలంగాణ పత్రిక తో చెప్పారు.. అందుకోసమే మా ఉత్సవంలో హిజ్రాలు బోనాలు ఎట్టుకుంటారని వెల్లడించారు.. తెలంగా ణలోనే మాలాగా ఒక స్వచ్ఛంద సంస్థ ఎక్కడా కూడా ఇలా హిజ్రాల కోసం బోనాల పండుగ చేపట్టలేదని తామే అని నిరంతరంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తూనే ఉంటామని గర్వంగా ఉందన్నారు.. హిజ్రాలు మహిళలు బోనాలు ఎత్తుకొని భక్తితో ఆడి పాడుతుంటే మాకు ఎంతో సంతృప్తి మిగులుతుందన్నారు..

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdi and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# రైతుల సమస్యలపై మంత్రి పొంగులేటికి వినపత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు



**కూసుమంచి, జూలై 17 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :** కూసుమంచి మండలంలో గల రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో అనేక సమస్యలు లేవనెత్తారు, ముఖ్యంగా రైతులకు బోనస్ పడలేదని, డిఏపి, యూరియా కొరత ఉన్నదని, రైతుల రుణమాఫీ అందరికీ కాలేదని, వినతి పత్రంలో పేర్కొన్నారు. రైతులకు వెంటనే రబీ సీజన్ వడ్ల బోనస్ ఇవ్వాలని కోరారు, డీఏపీ ,యూరియా కొరత లేకుండా రైతాంగానికి సరిపోను స్టాకు ను తెప్పించాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డు, బ్యాంక్ ఎకౌంటు, బ్యాంకు పాస్ పుస్తకాల్లో తప్పుల కారణంగా గత ప్రభుత్వం లో, ఈ ప్రభుత్వంలో రైతులకి రుణమాఫీ కాలేదని, అదేవిధంగా రెండు లక్షల పైన ఉన్న రైతులకి రుణమాఫీ కాలేదని, అదేవిధంగా రైతు చనిపోతే నామినీ పేరు మీద అప్పు బ్యాంకర్లు రాయించుకున్నారని వారికి కూడా రుణమాఫీ కాలేదని, తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి కూసుమంచి మండలం రైతుల్ని ఆదుకోవాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కుసుమంచి మండలం కార్యదర్శి తోటకూర రాజ శేఖర్, ఖమ్మం జిల్లా నాయకులు మల్లెల సనమంతరావు ,కార్యదర్శి వర్గ సభ్యులు ఎడవెల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో సిపిఎం పోటీ

- నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలి
- సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్



**కూసుమంచి, జూలై 18( న్యూస్ తెలంగాణ పత్రిక ) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో జడ్పిటిసి ఎంపీటీసీ, సర్పంచుల అన్ని స్థానాలలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు( సిపిఐఎం) పోటీ చేస్తుందని సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ఎన్నికలకు సిద్ధం కావాలని సిపిఎం పాలేరు నియోజకవర్గ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... పోరాటాల పురిటిగడ్డ పాలేరు నియోజకవర్గంలో సిపిఎం పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయటం ఖాయమని, ప్రజలు కూడా.. ప్రజల కోసం పనిచేసే నాయకుల్ని కోరుకుంటున్నారని, నిత్యం ప్రజా సమస్యల కోసం ప్రజల తరపున పోరాడే జెండా సిపిఎం అని తెలిపారు. సిపిఎం పార్టీ నియోజకవర్గంలోని జడ్పీటీసీ ,ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులతో సహా అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నామని, ఇందుకుగాను కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మల్లెల సన్మతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, ఎడవల్లి రమణరెడ్డి,శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాసేపు టీచర్‌గా మారిన కలెక్టర్..తాను చెబుతూ పిల్లలతో చెప్పిస్తూ

- విద్యార్థులలో ఉత్సాహం నింపిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్
- మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలి.
- పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.
- విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.



**నార్సింగి జూలై 18 తెలంగాణ పత్రిక :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు,నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని,ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు.రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు,చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని పేర్కొన్నారు.అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత తొందరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు ఎకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు.వైద్య ఆరోగ్య శాఖ,అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు.మురికినీరు నిల్వ ఉన్న నీరు ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి,దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని,స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు,ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ అనంద్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం

- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- కొత్తగూడెంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం








**కొత్తగూడెం ఆర్ సి జూలై 18 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం ( ) రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, కోనేరు చిన్ని, పెద్దబాబు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటా వివరించండి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు.

ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం.పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల,సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం,దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సోసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, పైడా రాజేంద్ర ప్రసాద్, లోశెట్టి నాగార్జున, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, అచ్చా నాగరాజు, లక్ష్మీదేవిపల్లి మండల నాయకులు పూణేం శ్రీనివాస్, ఏనుగుల అర్జున్ రావు, కొల్లు పద్మ, యాసారపు నర్సింహారావు, పాక్స్ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండం వెంకన్న, యర్రంశెట్టి ముత్తయ్య, జాలే జానకి రెడ్డి, రైల్వే, టెలికాం, ఆర్టిఏ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బోదాసు కనకరాజు, బాదర్ల జోషి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, పితాంబరం, డీసీసీ మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్ పాషా, స్థానిక ఎన్నికల నేపథ్యంలో వివిధ గ్రామాలకు స్థానిక ఇంచార్జిలుగా నియమితులైన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ నాయకులు, 4 మండలాల నుండి సమావేశానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి..వామపక్ష విద్యార్థి సంఘాలు

- వామపక్ష విద్యార్థి సంఘాలు ఏ ఐ ఎఫ్ డి ఎస్




**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జూలై 18, (తెలంగాణ పత్రిక) :** ఏ ఐ ఎస్ ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, చందనగర్ అంబేద్కర్ విగ్రహం ముందు కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఈ సందర్భంగా,వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు,ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళీ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉప అధ్యక్షులు గ్యార క్రాంతి జిల్లా నాయకులు పవన్ చౌహాన్,ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి శంకర్ (ఏ ఐ ఎఫ్ డి ఎస్) జిల్లా నాయకులు యం శ్రీకాంత్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు.డిమాండ్స్.ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి. ఖాళీగా ఉన్న టీచర్, ఎం ఈ ఓ, డీ ఈ ఓ, పోస్టులను భర్తీ చెయ్యాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలి. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి. విద్యార్థులకు ఆర్టిసి లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి. ఎన్ ఈ పీ,2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి.పైన పేర్కొన్న డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విద్యార్థులు ,మేధావులు, కవులు ,కళాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బంధు జయప్రదం చేయాలని కోరుతూ ఈ కార్యక్ర మంలో వామపక్ష విద్యార్థి నాయకుల యం.శ్రీకాంత్, వంశీధర్మతేజ,నితీష్,పవన్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు..

# ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు. శ్రీమతి రేణుక చౌదరి ని మర్యాదగాపూర్వకంగా కలిసిన

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్. పసుపులేటి వీరబాబు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 18 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. హైదారాబాద్:- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఈరోజు అనగా జూలై 18 2007న దైవ సమానులు కేంద్ర మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరిని హైదరాబాదులోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి. వారికి పాదాభివందనం చేసి వారి దీవెనలు. గ్రంథాలయ చైర్మన్ పదవి గురించి నందుకు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. నాకు సహకరించిన మంత్రులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీ పసుపులేటి వీరబాబు గ్రంథాలయ సంస్థ చైర్మన్

# బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

- బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్



**ధర్మసాగర్ జులై 18 (తెలంగాణ పత్రిక):** భవన నిర్మాణా రంగాల కార్మికరాష్ట్ర మహా సభ సిద్ధిపేట లో జులై 28 వ తేదీన హైదారబాద్ రోడ్ కొండమల్లయ్య గార్డెన్ లో జరుగునని వేలాది మంది కార్మికులు ఈ మహాసభకు తరలి రావాలని శ్రమశక్తి అవార్డు గ్రహీత బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు. కరుణాపురంలో కొత్తపల్లి భిక్షపతి అధ్యక్షతన కార్మిక మహా సభ వాల్ పోస్టర్ శుక్రవారం విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ ఈ కార్మిక మహా సభ కు ముఖ్య అతిథిలుగా కార్మిక శాఖ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర అధ్యక్షులు ధరీపేల్లి చంద్రం వస్తున్నారనీ కాబట్టి కార్మికులంతా ఏకమై రావాలని అన్నారు. మన కార్మిక సమస్యలను మంత్రి వర్యుల దృష్టికి ఈ నెల 28 తారీఖు పరిష్కారం కోసం తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి రసమల్ల కొమురయ్య రాష్ట్ర కార్యదర్శి నల్ల స్వామి జనగామ జిల్లా అధ్యక్షులు తుడి అంజయ్య హన్మకొండ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి భిక్షపతి కరుణపూరం అద్యక్షులు జాన్ గ్రామ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలు పడ్డ రోడ్ల మీద ప్రయాణం ఎలా



**అకన్నపేటజూలై 18 (తెలంగాణ పత్రిక) :** పడ్డ రోడ్డు పట్టించుకోని అధికారులు అక్కన్నపేట మండల బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ డిమాండ్...అక్కన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద మెయిన్ రోడ్డు గుంతల మాయమైంది ఈ రోడ్డు గుండానే నిత్యం ప్రయాణికులు జనగాం హైదరాబాద్ వెళ్తూ ఉంటారు అని ఇదే రోడ్డు వెంబడి అధికారులు కూడా ప్రయాణిస్తూ ఉంటారు కాని అధికారులకు ఈ గుంతలు కనపడడం లేదా గుంతల మాయమైన రోడ్డును పట్టించుకునే వారు కరువయ్యారు అని రైనా నాయక్ తెలిపారు..

# కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి సంక్షేమం

- పట్టణంలో అన్ని వార్డులను ఆదునికరిస్తాం
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు







**పెద్దపల్లి,ప్రతినిధి జూలై 18 ( తెలంగాణ పత్రిక ) :** పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం మరియు శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 2 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న బిటి రోడ్ల పనులను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ అధికారులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డు ప్రతి గల్లీ గల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అందుకు పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఇప్పటికీ జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించినటువంటి పెద్దపల్లి పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో మరి ఎన్నో అభివృద్ధి పనులను చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది మరియు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన గ్రామ కుల సంఘాల పెద్దలు



**గొల్లపల్లి జూలై 18 తెలంగాణ పత్రిక :** గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన వోడ్నాల మల్లేశం ఇటీవల గుండెపోటు మరణించడంతో గ్రామంలోని ప్రజలు దయా హృదయం తో తోచిన విధంగా 52,500 రూపాయలు ( యాబై రెండు వేయిల ఐదు వందలు) ఆర్థిక సహాయం అందజేశారు మల్లేశం కుటుంబ సభ్యులు కు అందజేశారు మాకు పెద్ద మనసుతో సహాయం చేసిన వారందరికీ మల్లేశం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు వోడ్నాల అంజయ్య మాజీ ఉప సర్పంచ్ , కొలకాని జలందర్, వెంగలదాస్ మల్లేశం, అంకం గణేష్, సింగిరెడ్డి మోహన్ రెడ్డి, కాళ్ళ రమేష్, కుంబాల లక్ష్మా రెడ్డి, కొలిపాక పెద్ద నారాయణ, కొలిపాక రత్నాకర్, కొలిపాక అనిల్,ఆడెపు భూమయ్య, ఎనగందుల మురళి అంకం లక్ష్మి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ని కలిసిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18 :**బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ లో ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల.ప్రజాస్వామ్య బద్దంగా ప్రశ్నించదానికి పత్రికలు టీవీ చానళ్ళు న్యాయస్థానాలు ఉన్నాయి కానీ దాడులు సమంజసం కాదు.ఇలాంటి దాడుల సంస్కృతికి తేరేలేపొద్దు.నిజామాబాద్ లో రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణం ఉంది దానిని దాడులతో విబేధాలు సృష్టించవద్దు.ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు అరెస్టు చేసి కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన గ్రామ కుల సంఘాల పెద్దలు



**గొల్లపల్లి జూలై 18 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండలం లోని రాఘవపట్నం గ్రామానికి చెందిన వోడ్నాల మల్లేశం ఇటీవల గుండెపోటు మరణించడంతో గ్రామంలోని ప్రజలు దయా హృదయం తో తోచిన విధంగా 52,500 రూపాయలు ( యాబై రెండు వేయిల ఐదు వందలు) ఆర్థిక సహాయం అందజేశారు మల్లేశం కుటుంబ సభ్యులు కు అందజేశారు మాకు పెద్ద మనసుతో సహాయం చేసిన వారందరికీ మల్లేశం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామంలోని కుల సంఘాల అధ్యక్షులు వోడ్నాల అంజయ్య మాజీ ఉప సర్పంచ్ , కొలకాని జలందర్, వెంగలదాస్ మల్లేశం, అంకం గణేష్, సింగిరెడ్డి మోహన్ రెడ్డి, కాళ్ళ రమేష్, కుంబాల లక్ష్మా రెడ్డి, కొలిపాక పెద్ద నారాయణ, కొలిపాక రత్నాకర్, కొలిపాక అనిల్,ఆడెపు భూమయ్య, ఎనగందుల మురళి అంకం లక్ష్మి రాజం, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన జంపన కుటుంబం





**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 18తెలంగాణ పత్రిక :** ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని,న్యూ బోయినపల్లి లోని వివిధ అమ్మవారి ఆలయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపనప్రతాప్ కుటుంబ సభ్యులతో కలిసి పలు ఆలయాలనుసందర్శించి వివిధ రూపాల్లో కొలువైఉన్న అమ్మవార్లకు కుంకుమ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోయినపల్లి లోని శ్రీ దేవి నల్లపోచమ్మ, ముత్యాలమ్మ,ఏడు గుళ్ళు దుర్గమ్మ, కడక్ పురలో సిద్ధిదాత్రి ఆలయల్లో ఈ ఆదివారం బోనాల జాతర జరగనుండడంతో జంపన ప్రతాప్ కుటుంభ సభ్యులతో కలిసి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు జంపన విద్యావతి,లావణ్య, జంపన ఉమాదేవి పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత జహీరాబాద్ గా తీర్చిదిద్దుదాం జహీరాబాద్ సిఐ




**శివలింగంజహీరాబాద్ ప్రతినిధి జులై 18 (తెలంగాణ పత్రిక) :**జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ కళాశాల విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వాడరాదు- భవిష్యత్ పాడు చేసుకోరాదు అనే అంశంపై నిర్వహించిన సెమినార్లో సీఐ శివలింగం ముఖ్య అతిథిగా హాజరయ్యారు సీఐ మాట్లాడుతూ డ్రగ్స్కు యువత దూరంగా ఉండాలన్నారు డ్రగ్స్ రహిత సమాజం డ్రగ్స్ రహిత జహీరాబాద్ ను నిర్మించడంలో విద్యార్థులు యువకులు కీలక పాత్ర పోషించాలన్నారు

## అభివృద్ధి పనులకు ఇసుక సరఫరా గురించి సమీక్షించిన కలెక్టర్



**కామారెడ్డి , జూలై 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి ఇసుక అవసరం పై సంబంధిత అధికారులతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ ఇంజనీరింగ్ శాఖల వారీగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ సంబంధం అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ఇసుక అవసరం అవుతుంది. జిల్లాలో ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆయా శాఖల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కావాల్సిన ఇసుక కోసం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖకు చెందిన ఆన్లైన్ పోర్టర్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. ఆయా శాఖలకు అవసరమైన ఇసుక కోసం పోర్టల్ లో నమోదు చేసుకున్న వెంటనే ఆలస్యం చేయకుండా ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, గనులు భూగర్భ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నగేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా ప్రభుత్వం లక్ష్యం

- ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి.
- విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించేందుకే మెస్ చార్జీల పెంపు..
- విద్యార్థుల భవిష్యత్తుకు అన్నివిధాలా కృషి చేస్తా..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు











**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 18 ( తెలంగాణ పత్రిక ) :**సుల్తానాబాద్ పట్టణంలో బాలికల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా ప్రభుత్వ కళాశాలను ప్రోత్సహిస్తున్నామని 2023 సంవత్సరంలో ప్రారంభించిన ఈ కళాశాలలో మొదటి సంవత్సరమే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని రానున్న రోజుల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని అన్నారు. గతంలో కళాశాల పాఠశాలలో ఉండడంతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రిన్సిపాల్ తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో ఉన్న ఈ భవనాన్ని ఎంచుకొని ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరానికి ఇప్పుడు ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు ఉండేలా కృషి చేయాలని తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు గారితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ సహాయంతో రానున్న రోజుల్లో అధునాతన సౌకర్యాలు ఉండే విధంగా 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో అధునాతన సౌకర్యాలు ఉన్న నూతన బిల్డింగ్ నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులకు వారం రోజుల్లోనే గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరిసించారని ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యతే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించేందుకు మిస్ చార్జీలను పెంచారని పేర్కొన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం మనదని మన దేశంలో ఉన్న విద్యార్థులు రానున్న రోజుల్లో క్రీడల్లో సైతం రాణించాలని గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తయారు చేయాలని అన్నారు. సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు లో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని వారి సహకారంతో విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను తెలియచేసే నృత్యాలు ఉర్రూతలూగించాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్. ఆర్టీవో బి.గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, దామోదర్ రావు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ జేబీపీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఈటల వద్దకు బయలుదేరనున్న వీణవంక బిజెపి నాయకులు

- బండికి వ్యతిరేకంగా ఈటల వర్గీయుల స్వచ్ఛంద ప్రయాణం..
- ఈటల వెంటే మా ప్రయాణం అంటున్న అభిమాన నాయకులు





**వీణవంక ప్రతినిధి, జులై 18( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలంలోని 26 గ్రామాలలో గడిచిన 20 సంవత్సరాలలో ఈటల వెంట నడిచిన రాజకీయ నాయకులు ఎందరో ఉన్నారు. అంతేకాక తెలంగాణ మలిదశ ఉద్యమంలో హుజురాబాద్ గడ్డపైన ఉద్యమాన్ని ఉప్పనలాగా లేపిన, బిసి నాయకుడు, అభిమాన నాయకుడు, బీసీ సంఘాల నాయకుడు ఈటెల అని గర్వంగా హుజురాబాద్ నియోజకవర్గం లో ఆనాటి నాయకులు కాలర్ ఎగరవేసి చెప్పిన రోజులు ఉన్నాయి. టిఆర్ఎస్ గవర్నమెంట్ రెండవసారి అధికారంలో కి రాగానే, కెసిఆర్, ఈటెల రాజేందర్ మధ్య మనస్పర్థలు రాగా, తెలంగాణ రాష్ట్రంలో పెద్ద రాజకీయ దుమారం పెరిగిపోయి బై ఎలక్షన్ కు దారితీయగా, ఈటెల బిజెపి గూటికి చేరగా, ప్రజల అభిమానం ఈటెల వరించి, ఈటెల గెలుపొందగా, మళ్లీ సాధారణ ఎమ్మెల్యే ఎలక్షన్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై ఈటెల రాజేందర్ ఓటమిని చవిచూశారు. అనంతరం ఎంపీ ఎలక్షన్లో మల్కాజ్గిరి స్థానంలో బిజెపి ఎంపీ గా గెలిచి, ఈటెల రాజకీయంలో తన రాజకీయ అస్తిత్వాన్ని స్థిరపరచుకున్నారు. అప్పటినుండి రాజకీయంగా హుజురాబాద్ కు దూరమైన, ప్రతి అభిమానికి, ప్రతి రాజకీయ నాయకుడికి అన్ని విధాల అండదండగా నిలుస్తూ ఈటెల కాంట్రవర్సీ లేని లీడర్ గా, సౌమ్యుడిగా పేరుగాంచారు. కానీ, ఇటీవలే వీణవంక మండలంలో బిజెపి పార్టీ రాజకీయంలో బండి సంజయ్ వర్గం, ఈటల రాజేందర్ వర్గం వేరువేరుగా గ్రూపులుగా ఏర్పడి బిజెపి పార్టీలో రచ్చ రచ్చ చేస్తున్నారు. అందుకు తోడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ పర్యటనలో వ్యక్తి కాదు ముఖ్యం, మాకు పార్టీ ఏ ముఖ్యమని పత్రిక ముఖంగా మాట్లాడగా, మండలంలో ఇప్పటికే ఈటెల వర్గాన్ని చిన్నచూపు చూసినా, ఇక మేము ఇంతకాలం భరించలేమని, ఇక భరించలేమని తక్షణమే ఈటల వర్గీయులు ప్రత్యేక సమావేశమై చర్చించారు. అనంతరం అసెంబ్లీ కన్వీనర్ గా పనిచేస్తున్న మాడ గౌతమ్ రెడ్డి రాజీనామా చేశారు.శుక్రవారం శ్రీ లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సమావేశమై, శనివారం ఈటలను కలిసేందుకు స్వచ్ఛందంగా వీణవంక మండలం నుండి బిజెపి నాయకులు, అభిమాన కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లి,తమ అభిమాన నాయకుడైన ఈటలను కలిసి, రానున్న రోజులలో రాజకీయ భవిష్యత్తుపై, దిశా నిర్దేశం పై, పలు రాజకీయ అంశాలపై చర్చించనున్నట్లు నాయకులు తెలిపారు.

## ఈ నేల 24 న ఛలో కొత్తగూడెం చేయూత పింఛనుదారుల గ్రామ కమిటీ ఎన్నిక

- ఈనెల 24న సన్నగా సమావేశానికి విచ్చేస్తున్న
- మందకృష్ణ మాదికి స్వాగతం సుస్వాగతం





**కొత్తగూడెం ఆర్ సి జూలై 18 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట మండలం పట్వారి గూడెం లో చేయూత పెన్షన్ దారుల కమిటీ ఎన్నిక.అధ్యక్షులుగా, పరస జయసుధ, ఉపాధ్యక్షులుగా, మల్లాది వెంకన్న, మల్లాది సీత, కనకం చిన్న పుల్లయ్య, మల్లాది వెంకటేశ్వర్లరావు, కలపాల ఆదయ్య, సూట్టూరి వెంకమ్మ,లు ఎన్నికైనారు.ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల చేయు పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం కై ఈనెల 24న కొత్తగూడెంలో జరుగు చేయూత పెన్షన్ దారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు కావున చేయూత పెన్షన్ దారులు మరియు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని సనాక సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ పిలుపునిచ్చి మాట్లాడుతూ వితంతువు. వికలాంగులు.వృద్ధాపప్య. వంటరి మహిళల, హెచ్ఐవి. బోదకాలు.బాధితులకు తక్షణమే పెన్షన్లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో హామీలు ఇచ్చిన విధంగా పెంచాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు దేవంగి రమణయ్య మాదిగ, కొలికపోగు కాంతారావు మాదిగ , మల్లాది వెంకటేశ్వర్లు మాదిగ, తగరం కృష్ణ మాదిగ, కనకం అప్పారావు మాదిగ, జిల్లా సమన్వయం కర్త కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, చెంగల గురునాథం మాదిగ, ఈసంపల్లి కృష్ణ మాదిగ, నలగంటి వెంకన్న మాదిగ, కొప్పుల రమేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

## పెన్ను పట్టిన చేతిలో పారపెట్టిన ప్రభుత్వాలు ఏళ్ళు గడుస్తున్న మారని కారోబార్ల తలరాతలు

- కారోబార్లతోనే పారిశుధ్య పనులు.. నడ్డి విరిచిన జీవో 51
- నెలనెలా సకాలంలో అందని వేతనాలు
- చాలి చాలని వేతనాలతో బతుకు భారం
- పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్

**గజ్వేల్, జులై 18,(తెలంగాణ పత్రిక):**గ్రామ పంచాయతీ వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి వస్తున్న కారోబార్లు మల్టీ పర్పస్ విధానంతో ఉనికి కోల్పోయే స్థితికి చేరుకున్నారు. పెన్ను పట్టి రికార్డులు రాసి, సిబ్బందితో పనులు చేయించే కారోబార్లు నేడు పార పట్టుకోవాల్సిన స్థితికి చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో కారోబార్లు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది కలిపి 58 వేలమంది పని చేస్తున్నారు. అందులో కారోబార్లు 4,337 మంది, బిల్‌కలెక్టర్లు 795 మంది, నలుగురు జూనియర్ అసిస్టెంట్లు, 450 మంది క్లర్కులు పంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయినా వారికి ఇచ్చేది కేవలం నెలకు రూ. 9,500 మాత్రమే. ఆ వేతనాలు కూడా నెలనెలా రాకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కారోబార్లు, బిల్ కలెక్టర్ల బాధలు అర్థం చేసుకొని వారిని మల్టీ పర్పస్ విధానం నుంచి విముక్తి చేసి పాత పద్ధతినే కొనసాగించాలని కోరుతున్నారు. అలాగే ప్రతినెలా గ్రీన్‌చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెలబెట్టుకోవాలని కారోబార్లు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతిక్షణం ప్రజల తోనే:కారోబార్లు చాలీ చాలని వేతనాలతో గ్రామాల్లో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వచ్చే సరికే అన్ని పనులు చేసి పెడుతున్నారు. సిబ్బందితో పారిశుధ్య పనులు చేయించడం, వీధి దీపాలు వేయించడం, డ్రైనేజీలతో పాటు శుభ,అశుభ కార్యక్రమాలైన వాళ్ల ఇళ్ల వద్ద పరిశుభ్రంగా ఉంచడం, పన్నుల వసూలు, నల్లా బావి, బోరు మోటర్లు కాలిపోతే మరమ్మతు చేయించడం తదితర పనులు చూసుకుంటారు. కార్యదర్శి రాగానే వారితో కలిసి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యమవుతుంటారు.అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలోనూ వారి పాత్ర ఉంటున్నది. అయితే ప్రభుత్వ మల్టీ పర్పస్ విధానంతో అన్ని పనులు వారే స్వయంగా చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేని నిబంధనను వారికి వర్తింపజేయడంతో కారోబార్ల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఏళ్ల తరబడి పని చేసినా రెగ్యులర్ కాక రిటైర్‌మెంట్‌కు దగ్గర పడ్డ వారు ఎందరో ఉన్నారు. తక్కువ వేతనాలకే పనిచేస్తూ బతుకీడ్చడం వారికి దుర్భరంగా మారింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ పంచాయతీ ఉద్యోగులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

జివో 51 ను సవరించాలి..(మేకల శ్రీధర్ యాదవ్.. గ్రామ పంచాయతి ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు)జీవో 51ని సవరించి అందులో నుంచి కారోబార్, బిల్ కలెక్టర్లను మినహాయించి పాత పద్ధతినే కొనసాగించాలి. ఎవరి పనులు వారే చేసుకునేలా ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. కారోబార్ల ఉనికి కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రతి కారోబార్‌కు వర్క్ చార్ట్ అందించాలి. పంచాయతీల్లో ఇప్పటి వరకు పని చేస్తున్న సిబ్బంది మొత్తాన్ని ఆన్‌లైన్ చేయాలి. అప్పుడే పంచాయతీలపై ఆర్థిక భారం పడకుండా ఉంటుంది. ఏ ప్రభుత్వ శాఖలో లేని నిబంధనను పంచాయతీల్లో అమలు చేయడం సబబు కాదు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి ప్రతి నెల గ్రీన్ చానల్ ద్వారా వేతనాలను వారి ఖాతాల్లో జమ చేయాలి.ఎండిన కడుపులు.. చాలని జీతాలు..ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ వచ్చే జీతంతో పూట గడవడం కష్టంగా మారింది. జీతం కూడా సకాలంలో రాదు. తెల్లవారింది మొదలు రాత్రి వరకు గ్రామంలో వెట్టి చాకిరి చేయాల్సిందే. అయినా సరైన గుర్తింపు లేదు. ప్రతి ఒక్కరు మమ్మల్ని బెదిరిస్తుంటరు. కొత్త సర్పంచ్‌లు వచ్చినప్పుడల్లా ఎవర్ని తీసేస్తారోననే భయం. ఉద్యోగ భద్రత లేదు. సిబ్బందిని తీసేయకుండా ప్రభుత్వం డీపీవోల ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలి. మల్టీ పర్పస్ నుంచి మినహాయింపు ఇచ్చి మా పని మేమే చేసుకునేలా ఆదేశాలు ఇవ్వాలి. వేతనాలు నెలనెలా మా ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలి. ప్రతీ ఒక్కరికి గుర్తింపు కార్డులు అందించాలి.శ్రమ దోపిడీ చేస్తున్న పాలకులు:




చాలి చాలని వేతనాలతో బతుకు బండిని నడిపిస్తున్న కారోబార్ల నుండి పాలకులు శ్రమ దోపిడీ చేస్తున్నారు. ఒక పంచాయతీ కార్యదర్శి కన్న ఎక్కువ పనిచేసే కారోబార్లు కనీస అవసరాలు తీర్చుకునే విధంగా కూడా వేతనాలు పొందలేక పోతున్న దుస్థితి. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కారోబార్ల జీవితాలు మారడం లేదు. ఎక్కువ పని చేపిచ్చుకుంటు తక్కువ వేతనాలను ఇస్తున్న ప్రభుత్వాలకు శ్రమ దోపిడీ విధానం ఆరోగ్య కరమైనది ఎంతకన్నా కాదు. శ్రమ తగ్గ ఫలితాలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంటుంది. ఒక గ్రామంలో దినసరి కూలికి వెళ్లే వ్యక్తి ఒకరోజుకి 500నుండి 700రూపాయల వరకు ఆదాయాన్ని పొందుతున్న క్రమంలో కారోబార్ల కోరుతున్న కోరికలు గొంతెమ్మ కోరికలేం కాదనే వాదన వినిపిస్తుంది. ద

శ్రమకు తగ్గ ఫలితాన్ని అందించే కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాల్సిన ప్రభుత్వం ఇలా నిట్ట నిలువునా శ్రమను దోచుకోవడం మంచి పరిణామం కాదు. వారికి కనీస ఉద్యోగ

భద్రత కూడా కల్పించకపోవడం అంటే ప్రభుత్వాలకు కారోబార్ల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఎంతమేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. చూడాలి మరి ప్రభుత్వం యొక్క వైఖరిలో ఇకనైనా మార్పు ఉండనుందో లేదో...

# అభివృద్ధి పనులపై మంత్రి ఫోకస్

- హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గం గా చూడాలి.
- మార్నింగ్ వాక్ లో ప్రజల సమస్యలు తెలుసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్







హుస్నాబాద్, జూలై 18 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై పర్యటించారు.అనంతరం హుస్నాబాద్ పట్టణంలో ప్రజలతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు.అనంతరంప్రజా సమస్యలు అడిగి తెలుసు కున్నారు..పలు సమస్యల పై వెంటనే అధికారులతో చర్చించారు.ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యల పై మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూస్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 సర్వేలో జాతీయ స్థాయిలో హుస్నాబాద్ మున్సిపాలిటీ కి 139 వ ర్యాంక్.
రాష్ట్ర స్థాయిలో మొత్తం 150 మున్సిపాలిటీతో పోటీపడి 9 వ ర్యాంక్, జిల్లా స్థాయిలో 1 వ ర్యాంక్ సాధించి ఓ డి ఎఫ్ ప్లస్ సర్టిఫికేట్ పొందడం పట్ల సంతోషంగా ఉందని మంత్రి తెలి పారు. మున్సిపల్ అధికారులకు ,సిబ్బందికి అభినందించారు.
పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని,గ్రామగ్రామ స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు.హుస్నాబాద్ సుందరీకరణ లో భాగంగా పొట్లపల్లి వెళ్ళే దారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు.ఇప్పటికే పట్టణంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్లు ,నాళాల నిర్మాణాలు పూర్తి అవుతున్నాయని , జాతీయ రహదారి పెండింగ్ పనులు పూర్తవుతున్నాయని వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.
ప్రజా పాలన ప్రభుత్వం లో కొత్త రేషన్ కార్డులు వచ్చాయని , పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని ,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,మహిళా సాధికారత దిశగా తమ ప్రభుత్వం ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,మహిళలకు వడ్డీలేని రుణాలు,60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ , రైతులకు రైతు భరోసా ,2 లక్షల వరకు రైతు రుణమాఫీ ,మహిళల సం ఘాలకు ఆర్టీసీ బస్సులు తదితర పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలకు మంత్రి అవగాహన కల్పించారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి









పెద్దపల్లి, ప్రతినిది జూలై 18 ( తెలంగాణ పత్రిక ) :మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. మడిపల్లి, ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కనునాటారు.కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న కార్యక్రమానికి మున్సిపల్ సిబ్బంది శ్రీకారం

- హెలికాప్టర్ ఆకారంలో పొడి చెత్తను సేకరించే వాహనం తయారు
- ప్లాస్టిక్ పై జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన మంత్రి పొన్నం



హుస్నాబాద్, జూలై 18 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ బాటిల్లతో హెలికాప్టర్ ఆకారంలో పొడి చెత్తను సేకరించడానికి వాహనాన్ని తయారుచేసి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.హుస్నాబాద్ పట్టణ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కోసం డ్రై హెలి అనే వాహనాన్ని తయారు చేయడం జరిగిందని. డ్రై హెలి అనగా హెలికాప్టర్ ఆకారంలో ఉండి పొడి చెత్తను సేకరించే వాహనం.ఈ డ్రై హెలి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. దీనిని రోడ్డు పైన ఉన్న అవసరం లేని తోపుడు బండిని తీసుకొచ్చి దానికి మన డి ఆర్ సి సి నుండి గ్రీన్ కలర్ ప్లాస్టిక్ బాటిల్స్ 732 ను సేకరించి హెలికాప్టర్ ఆకారంలో తయారు చేయడం జరిగిందని.దీనికి ఇంట్లో వాడకం లేని సీలింగ్ ఫ్యాన్,పనికి రాని కూలర్ ఫ్యాన్ ను అమర్చడం జరిగింది.దీనిని ప్రతి వార్డ్ లో ఇంటింటికి తిరిగి వారి ఇంట్లో ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసుకొని జ్యూట్ బ్యాగు లు ఇస్తూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై మంత్రి పొన్నం అవగాహన చేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ , హుస్నాబాద్ ఏసిపి సదానందం , ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# జల విద్యుత్ ప్రాజెక్టులను వినియోగంలోకి తీసుకురావాలి

- సంవత్సరంలోనే పెరిగిన విద్యుత్ డిమాండ్
- విద్యుత్ అధికారులు రెన్యువబుల్ ఎనర్జీపై దృష్టి సాధించాలి
- హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై అధికారితో సమీక్ష
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క









తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 18:రాష్ట్రంలోని అన్ని హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ ప్రాజెక్టులలోని అన్ని యూనిట్లు వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశిం చారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ జెన్కో పవర్ హౌస్ లో రాష్ట్రంలోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టులపై పై సమీక్ష నిర్వహించారు .ముందుగా అధికారులు అన్ని అధికారులు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఆయా పవర్ ప్రాజెక్టుల వారిగా ప్రస్తుత పరిస్థితిని వివరించారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి అధికారులకు వివిధ అంశాలపై దిశ నిర్దేశం చేస్తూ... అన్ని హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ లలోని అన్ని యూనిట్లు వినియోగంలో తీసుకురావాలన్నారు. నిర్దేశించిన సమయం ప్రకారం వాటిని పూర్తి చేయాలన్నారు .పవర్ ప్రాజెక్టు యూనిట్లు ఆలస్యం కాకుండా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం ఉండవద్దని , అన్ని ప్రాజెక్టుల పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, ఇందుకొక క్యాలెండర్ ను రూపొందించాలని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో దాని ప్రకారం ప్రతి వారం సమీక్షించాలని, ముందు నుండే సమీక్షలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం పవర్ కు డిమాండ్ పెరుగుతున్నదని, సంవత్సర కాలంలోనే 2000 మెగావాట్ల పవర్ డిమాండ్ పెరిగిందని, పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచంలో వస్తున్న నూతన సాంకేతికతపై సిబ్బందికి అప్డేట్ అయ్యే విధంగా శిక్షణ ఇవ్వాలని, దీనిపై అధ్యయనం చేసి పెరుగుతున్న పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అప్డేట్ అయ్యేలా చూడాలన్నారు. ఇందుకు పీరియాడికల్ సమీక్షలు నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న జెన్కో సిబ్బంది సీఎండి మొదలుకొని కిందిస్థాయి వరకు కొత్త టెక్నాలజీ పై మూడు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో రెన్యూవబుల్ ఎనర్జీ పై దృష్టి సారించాలని, ప్రపంచవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీకి వెళ్తున్న దృష్ట్యా దీనిపై దృష్టి సారించాలన్నారు. గడచిన సంవత్సరం కాలంలో జెన్కో సిబ్బంది ఒక పద్ధతి ప్రకారం పనిచేయడం వల్ల ఎలాంటి బ్రేక్ డౌన్లు, విద్యుత్ కోతలు లేకుండా విద్యుత్ ను అందించగలిగామని, ఇందుకుగాను ఆయన శాఖలోని అధికారులు, సిబ్బందిని అభినందించారు. విద్యుత్ ఉత్పత్తి సరఫరాలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిదీ విద్యుత్ పైన ఆధారపడి ఉన్నదని, రాష్ట్ర స్థూల ఉత్పత్తి విద్యుత్ పైన ఆధారపడిందని తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ ఆయా ప్రాజెక్టులపై వివరాలను తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే శాసనసభ్యులు జైవీర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అదనపు కలెక్టర్లు జే. శ్రీనివాస్, నారాయణ అమిత్, హైడల్ డైరెక్టర్ పి. బాలరాజు, సిఇ నారాయణ, ఎస్ఈ లు వెంకటరమణ , ఓ అండ్ ఎం డి ఎస్ ఈ రఘురాం, సివిల్ ఎస్ ఈ డి .రామకృష్ణారెడ్డి, సి ఈ మంగేష్ కుమార్,ఈ ఉపేందర్ తదితరులు ఈ సమీక్షకు హాజరయ్యారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి
## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



హుస్నాబాద్, జూలై 18 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను మంత్రి పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీశారు. అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యం పట్ల అలసత్వం వహిస్తే రాజీ పడే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నానా దృష్టికి తీసుకురావాలని దానిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆసుపత్రిలో ఒక పేషెంట్ తాగునీటికి ఇబ్బందిగా ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని మంత్రిని కోరగా వెంటనే అపని పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద ప్రజలకు మేలు
## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, కేడం లింగమూర్తి



హుస్నాబాద్, జూలై 18 (తెలంగాణ పత్రిక) :పేద ప్రజల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా పనిచేస్తుందని దీంతో వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకు కాస్తా ఊరాట లభించినట్లు అవుతుందిని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.పేదప్రజలు వైద్యం చేయించుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని దీన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి,హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, చిత్తారి పద్మ, కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్న సది, భూక్య సరోజన, బూరుగు కృష్ణస్వామి, సావుల రాజయ్య, గడిపే బాలు, కొండపర్తి నగేష్, బత్తుల రవీందర్, అనగోని రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకోవాలంటే మంత్రి వార్డులలో పర్యటించాలి

- మార్నింగ్ వాక్ పేరుతో పర్యటిస్తే సమస్యలు పరిష్కారం కావు
- ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి



హుస్నాబాద్, జూలై 18 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో సమస్యలను పరిష్కరించాలంటే ప్రతి వార్డులో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించి సమస్యలను తెలుసుకోవాలని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆరోపించారు మార్నింగ్ వాక్ పేరుతో కాంగ్రెస్ నాయకులను వెంటబెట్టుకొని మెయిన్ రోడ్డు వెంబడి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటే పరిష్కారం కావని పట్టణంలోనీ ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకోవాలంటే వార్డులలో పర్యటించాలని కోరారు పట్టణం లోని అభివృద్ధి పనుల కోసం వేసిన శంకుస్థాపన పనులు కొన్ని వార్డుల్లో ఇంకా పనులు ప్రారంభం కాలేదని మరికొన్ని వార్డులో వేసిన సి సి రోడ్డులలో నాణ్యత లేకుండా ఉన్నాయని అదేవిధంగా డ్రైనేజ్ లు సరిగా లేకుండా ఉన్నాయని కోట్ల రూపాయలతో నిర్మించిన రైతు బజార్ ప్రారంభించిన అది ప్రజలకు అందుబాటు లోకి రాకుండా నిరుపయోగంగా ఉందని ఆయన అన్నారు. మరికొన్ని కొన్ని వార్డుల్లో రోడ్లు బాగుగా లేని పరిస్థితి ఉందని వేసిన రోడ్లు చెడిపోయి ప్రజలు తిరుగడానికి ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు.

## ఆషాడ మాసం గోరింటాకు సంబరం





నంగునూరు, జూలై 18 (తెలంగాణ పత్రిక): ఆషాడ మాసం పురస్కరించుకొని శుక్రవారం సిద్దిపేట జిల్లా మండల కేంద్రం నంగునూరులోని గల్లీకా గణేష్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకే రకమైన దుస్తులు ధరించి సహజ సిద్ధంగా తయారు చేసిన మైదాకును చేతులపై వేసుకొని సందడి చేశారు.

## ఆంక్షలు ఎత్తివేసి అభివృద్ధి చేయాలి



జన్నారం భోజనపు సురేందర్ జూలై 18 ( తెలంగాణ పత్రిక ): కవ్వాల్ అభయారణ్యంలో అటవీ ఆంక్షలు ఎత్తి వేసి జన్నారం మండలాన్ని అభివృద్ధి చేయాలని జామ మస్జీద్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. అటవీ ఆంక్షలు ఎత్తివేసి భారీ వాహనా లకు అనుమతి ఇవ్వాలని కోరుతూ జన్నారంలో సామాజికవేత్త భూమాచారి చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జన్నారం మండలం జామా మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భూమాచారిని కలిసి మద్దతు తెలియజేశారు. ఆంక్షలతో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలను గుర్తించి ప్రభుత్వం భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహిమూద్ హుస్సేన్,సర్దార్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 18 :జాతీయ వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులుగా పీట్ల శ్రీధర్ ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు జాతీయ ప్రధాన కార్యదర్శి కుంచాల ఏడుకొండలు, జాతీయ గౌరవాధ్యక్షులు రూపంలోకనాథం తెలిపారు. నూతన జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ మాట్లాడుతూ..... వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చడానికి జాతీయ స్థాయిలో పోరాటం చేసి సాధిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. వడ్డెర్ల స్థానిక సంస్థల ఎన్నికల పోటీ చేసి గెలుపొందాలంటే మనలో ఐకమత్యం ఉండాలన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర్ల ఉద్యమ చైతన్య యాత్ర నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## ఔషధ మొక్కలను కాపాడుకుందాం వాటి విలువను తెలుసుకుందాం

■ రిటైర్డ్ డూప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహుమ్మద్ రఫీయుద్దీన్




తెలంగాణ పత్రిక, సూర్యాపేట జూలై 18: సూర్యాపేట జిల్లా కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పర్యావరణం పరిరక్షణలో భాగంగా ఔషధ వనం , కూరగాయల తోట, ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్ ల గురించి అవగాహన కల్పించుట కోరకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రిటైర్డ్ డిప్యూటీ పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మాహ్మద్ రఫియుద్దీన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఔషధ మొక్కలను కాపాడుకుందాం వాటి విలువను తెలుసుకుందామని, ఔషధ మొక్కలు ప్రతి ఒక్కరి ఇంట్లో ఉండాలని, ప్రతి విద్యార్థికి ఔషధ మొక్కలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం తులసి, అడ్డసారం మొక్కల గురించి విద్యార్థులకు,
ఉపాధ్యాయులకు వాటి ఉపయోగాల గురించి వివరించారు. మన ఇంట్లో ఉన్న ప్రతి మొక్క మనకు ఉపయోగపడేదేనని, అందుకే మొక్కల గురించి తెలుసుకోవాలన్నారు. సిజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్, ఔషధ వనం , కూరగాయల తోటలు ఉండాలని అన్నారు. ఈకార్యక్రమం లో మెంటార్ టీచర్ విశ్వజ్ఞచారి, సీజీఆర్ జిల్లా కో. ఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్య ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ మండలంలోని పాఠశాలల్లో ఆన్లైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

■ డాక్టర్ రామ్ధన్ మండల విద్యాధికారి



ధర్మసాగర్ జూలై 18 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల టీచింగ్ లెర్నింగ్ సెంటర్ లో మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షతన శుక్రవారం ధర్మసాగర్ మండలకేంద్రం లోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై నెలన్నర రోజులు గడిచిన సందర్భాన్ని పురస్కరించుకొని విద్యా సమీక్ష సమావేశం నిర్వహించారు.పాఠశాలల వారీగా పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు యూనిఫాంలు బేస్ లైన్ పరీక్షలు ఫేషియల్ అటెండెన్స్ పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన స్కీం ఇతర విద్యా సంబంధ అంశాల గూర్చి సమగ్ర సమీక్ష చేశారు. వివిధ పాఠశాలల్లో పూర్తికాని ఆన్లైన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రకాష్ శ్రీనివాస రెడ్డి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ నాగేశ్వరి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్పిసిబ్బంది సిఆర్పిలు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు



భీమారం తెలంగాణ పత్రిక జూలై 18: తల్లి తొమ్మిది నెలలు కష్టంతో కని పెంచి వారిని ఉన్నత స్థాయిలో నిలపాలని తల్లిదండ్రులు పడే ఆరాటం కష్టం ఎంతో గొప్పదని అలాంటి కొడుకులను తీర్చిదిద్దడానికి తల్లిదండ్రులు పడే కష్టం వారు సాధించిన గొప్ప విజయాల



ముందు చిన్నవేనని తల్లిదండ్రులు మురిసిపోతుంటారు కానీ వారికి ఒక వయసు అంటూ వచ్చాక తల్లిదండ్రులను కనిపించిన వారిని పట్టించుకోవడమే పాపంగా భావిస్తున్న ఈ రోజుల్లో భీమరం మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులతో కలిసి జగిత్యాల జిల్లాలోని గాయత్రి వృద్ధాశ్రమాన్ని పిల్లలు సందర్శించడం జరిగిందితల్లిదండ్రులను వృద్దులపట్ల సానుకూల వైఖరి పేంపోదించుకోవాలని నేటి బాలలె రేపటి పౌరులుకనుక వృద్దులుకూడా మన కుటుంబంలోభాగమేనని వారిని ఇబ్బంది పెట్టకుండా ఉండాలని పిల్లల్లో సామాజిక చైతన్యం కలగాలని పెద్దల పట్ల గౌరవభావం పెంపొందించడం కోసం వృద్దాశ్రమం సందర్శించడం జరిగినది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకులు జవ్వాజి అశోక్ కుమార్ తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తాటి



తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 18 : ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు. జిల్లా వ్యాప్తంగా కేటీఆర్ ని కలవడానికి వచ్చిన బిఆర్ఎస్ శ్రేణులకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు.

## అభ్యాస్ హై స్కూల్ నందు ఆషాడమాసం సందర్భంగా గోరింటాకు మహొత్సవ కార్యక్రమం



నేరేడుచర్ల జూలై 18 (తెలంగాణ పత్రిక) :సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని అభ్యాస్ స్కూల్ హై స్కూల్ నందు ఆషాడ మాసం సందర్భంగా బాలికలు అందరు టీచర్స్ కలిసి ఆనందోత్సాహాలతో గోరింటాకు పెట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు సంతోషంగా ఆట పాట లోపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ లక్ష్మి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

■ ఈ 15 రోజుల వ్యవధిలో ఆధార్ అప్డేషన్ కు కావలసిన డాక్యుమెంట్లు సిద్ధం చేసుకోవాలి

■ ఆధార్ అప్డేట్ ప్రత్యేక క్యాంపు పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

List of enclousers for Aadhar Enrollments/Updations

| S. No | Serivce Name | List of Enclouers/Proofs |
|---|---|---|
| 1 | New Enrollment | 1.Birth certificate should be from meeseva<br>2.Birth certificate should contain full address as per head of the family<br>3.Head of the family either mother's or father's aadhar should be updated with biometric and new district with telangana |
| 2 | Mobile Number Updation | candidate should visit with his/ her aadhaar card and valid working mobile number |
| 3 | Address Change in Aadhar | 1. Voter Id<br>2. Indian Passport<br>3. Residance Certificate<br>4. Bank book / postal book/ along with concern statement and sign<br>5. Standard form<br>a. Can be attested by Group-A, Group-B gazzeted officer, MLA, MP, Municipal Corporator,Sarpanch or Panchayath Secretary |
| 4 | Bio-Metric Updation | Citizen with aadhaar card |
| 5 | Demographic Updation | Name spelling mistake( only minor corrections) :<br>1. Voter Id<br>2. PAN Card<br>3. Indian Passport<br>4. Marks Memo (SSC)<br>5. Driving Licence<br>6. If the applicant minor- Valid date birth certificate<br>Name change after Marriage<br>1. Marriage certificate with photo ( should be from SUB REGISTRAR) Along with voter or pan or ssc memo<br>Complete Name change:<br>To change complete name need gazzet notification along with old POI |
| 6 | Date of Birth Correction | 1. Birth certificate<br>2. Marks memo with photo graph only for 21 year and above people<br>3. Valid indian passport |
| 7 | Mandatory biomatric updaes | Aadhaar biometric update has a charge of ₹100 if done outside the designated free update periods for children (5-7 years and 15-17 years). These free updates are one-time events, and any subsequent biometric updates will incur the standard fee. |



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 18 ( తెలంగాణ పత్రిక ) :ఆగస్టు 5 నుంచి 8 వరకు కలెక్టరేట్ లో ఆధార్ అపడేషన్ కోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఆధార్ కార్డు పొందేందుకు మీసేవ ద్వారా అడ్రస్ తో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్ , తల్లి లేదా తండ్రి అప్ డేట్ చేసిన ఆధార్ కార్డు ఉండాలన్నారు. ఆధార్ కార్డులో అడ్రస్ మార్పు కోసం ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా నివాస సర్టిఫికెట్, బ్యాంకు పుస్తకం/ పోస్టల్ బుక్ తో సహా అటెస్టడ్ దరఖాస్తు ఫారం ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఆధార్ కార్డులు పేరు స్పెల్లింగ్ పొరపాట్ల సవరణకు ఓటర్ ఐడి లేదా పాస్ పోర్ట్ లేదా ప్యాన్ కార్డు లేదా ఎస్.ఎస్.సి మార్కుల మెమో లేదా డ్రైవింగ్ లైసెన్స్ లేదా మైనర్ ఐతే బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, పెళ్లి తర్వాత పేరు మార్పు కోసం సబ్ రిజిస్టర్ జారీ చేసిన మ్యారేజ్ సర్టిఫికెట్ , పెళ్లి ఫోటో, ఇతర గుర్తింపు కార్డులు ఉండాలని, పూర్తిగా పేరు మార్పు కోసం గెజిటెడ్ చేసి ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ కార్డు లో డేట్ అఫ్ బర్త్ కరెక్షన్ కోసం బర్త్ సర్టిఫికెట్ ,21 సంవత్సరాల పైబడిన వారికి ఫోటో తో కూడిన మార్కుల మెమో లేదా ఇండియన్ పాస్పోర్ట్ ఉండాలన్నారు. ఆధార్ కార్డు బయోమెట్రిక్ అప్డేట్ కోసం బయట 100 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఈ క్యాంపులో అవసరం లేదన్నారు.ఆధార్ అప్డేషన్ అవసరం ఉన్నవాళ్లు ఈ 15 రోజుల వ్యవధిలో కావలసిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని తెలిపారు.కలెక్టరేట్లో ఏర్పాటుచేసే ఆధార్ అప్డేట్ క్యాంపు ను అవసరమైన ప్రజలు, ఉద్యోగులు వినియోగించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

■ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





మల్లాపూర్ జూలై 18 (తెలంగాణ పత్రిక)వార్షిక :తనిఖీల్లో భాగంగా మల్లాపూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పొలిసింగ్ పై దృష్టి సారించాలని, యువతకు మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై, సైబర్ నెరలపై చైతన్యాన్ని తీసుకురావాలని
పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచిం చారు .ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచిం చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రాములు ,మెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,మల్లాపూర్ ఎస్.ఐ రాజు , ఎస్.ఐ లు అనిల్, చిరంజీవి, రాజు నాయక్, శ్రీధర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

■ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నర్సింహ్మా



యాచారం జులై 18(తెలంగాణ పత్రిక ):-స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలని ఇబ్రహీంపట్నం,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మస్కు నరసింహ అన్నారు.శుక్రవారం యాచారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ్మా అధ్యక్షతన ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశములో మండల అధ్యక్షుడు మాస్కు నర్సింహ్మా మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికలకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ స్థానిక ఎన్నికల్లో బరిలో నిలబడబోయే నాయకులూ ఆశావహులు ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అనగా రాష్ట్ర మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణము,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్,గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల లోపు పేదవారికి ఉచిత కరెంట్,రాజీవ్ ఆరోగ్యశ్రీ ధ్వారా పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యము,రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతులకు 9 వేల కోట్లతో భరోసా,భూమిలేని వారికీ సంవత్సరానికి 12000 రూపాయలు,సన్న వడ్లకు ఒక కింటాల్ కి 500 రూపాయల బోనస్,అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు,అర్హులైన వారికీ తెల్ల రేషన్ కార్డులు,రేషన్ కార్డు దారులకు సన్న బియ్యము పంపిణి,సీఎం రిలీఫ్ ఫండ్,షాదీ ముబారక్,కల్యాణలక్ష్మి,ఎస్సి వర్గీరణ,బి.సి లకు 42 శాతము రిజర్వేషన్,నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ధ్వారా 60 వేల ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ,త్వరలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు రాజీ యువ వికాసం ధ్వారా సబ్సిడీ లోన్స్,రైతులకు రెవిన్యూ పరమైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల భూ సమస్యలు తొలిగిపోయేలా భూ భారతీ చట్టం తదితర సంక్షేమ పథకాలను ప్రతి గ్రామములో ప్రతి గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించి చెప్పాలి అన్నారు.గత పాలకుల వైఫల్యాలను తెలియచేయాలి ,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సారథ్యములో ఇబ్రహీంపట్నం నియోజకవర్గము ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆద్వర్యములో జరుగుతుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియపరచాలి అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికలలో అధిష్టానం కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్తిగా ఎవరిని ప్రకటించిన అందరూ కలసి కట్టుగా పనిచేసి జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు,వార్డు మెంబెర్స్ తో సహా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని యాచారం మండలము లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులూ రామావత్ శ్రీనివాస్ నాయక్,గడల మల్లేష్,లిక్కి పాండు రంగారెడ్డి,తిరుమలేష్,మస్కు కుమార్ పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను భూస్థాపితం చేద్దాం

■ బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని పిలుపు

■ కన్నారావుపేట ఎంపీటీసీ స్థానం తిరిగి బిఆర్ ఎస్ ఖాతాలో వేస్తాం మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్

■ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్



నల్లబెల్లి జులై 18 తెలంగాణ పత్రిక :నల్లబెల్లి మండలంలోని నారక్కపేట, ఆర్షణపల్లి, కన్నారావుపేట బిఆర్ ఎస్ పార్టీ ఎంపీటీసీ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని , మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ బానోతు హరినాద్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలేపు రాజేశ్వర్ రావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ బాద్యుడు గందే శ్రీనివాస్ గుప్తా, ఎం. మోహన్ రెడ్డి మాట్లాడుతూ మార్పు మార్పు అని నమ్మిన ప్రజలు అడుగడుగునా కాంగ్రెస్ రైతు రుణమాఫీ, నెలకు 4000 పెన్షన్లు, మహిళలకు 2500 నగదు, రైతు భరోసా, 24 గంటల విద్యుత్, తులం బంగారం లాంటి మోస పూరిత వాగ్దానాలు ప్రజలు ఇప్పుడే గమనిస్తున్నారన్నారు. మృతి చెందిన రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ఎగ్గొట్టి ఆ కుటుంబాలను రోడ్డు పై వేసిందన్నారు.కావున కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను బిఆర్ ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలన్నారు.. సమావేశంలో నారక్కపేట, ఆర్షణపల్లి, రాంతీర్థం, ఆరయపల్లి, కన్నారావుపేట, శనిగరం, మామిడ్లవీరయపల్లి, బుచ్చిరెడ్డిపల్లిప్, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్ లు, పార్టీ అనుబంధ సంఘాల బాద్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ గద్దెను కూల్చివేసిన ఇరిగేషన్ అధికారులు

■ కూల్చిన చోటనే తిరిగి ఏర్పాటు చేయాలని ఆందోళనకు దిగిన మండల విశ్వబ్రాహ్మణ సంఘం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 18 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న నమాజ్ చెరువు కట్టపై మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతనముగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఏర్పాటు కోసం ఇటీవలే భూమి పూజ చేశారు అట్టి పనులు జరుగుతున్న తరుణంలో శుక్రవారం రోజున ఇరిగేషన్ అధికారులు కూల్చివేశారు ఆగస్టు 6న జయశంకర్ జయంతి పురస్కరించుకొని విగ్రహావిష్కరణ చేయాలని కార్యక్రమంలో భాగంగా జయశంకర్ విగ్రహ గద్దె నిర్మాణ పనులు ప్రారంభించారు నమాజ్ చెరువు కట్ట పైన విగ్రహ ఏర్పాటు చేయద్దని ఇది ఎఫ్టియల్ పరిధిలో ఉంటుందని ఇరిగేషన్ డి ఈ నర్సింగ్ ఆదేశాల మేరకు నిర్మాణంలో ఉన్న గద్దెను జెసిబి సహాయంతో నేలమట్టం చేశారు. ఇట్టి విషయం తెలుసుకున్న మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు బగ్గుమన్నారు పెద్ద ఎత్తున సభ్యులు కూల్చివేసిన స్థలానికి చేరుకొని రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సిద్ధింపజేసిన గొప్ప మహనీయుడు జాతిపిత అలాంటి వారి విగ్రహం ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదు అన్నారు విగ్రహ గద్దె కుల్చిన చోటనే తిరిగి ఏర్పాటు చేసే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు

# సకల సదుపాయాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

■ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి, జులై 18:** ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, వంటశాల, భోజనశాల, వసతి గృహంలో వసతులు, పడకలు, మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ,





వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, శు ద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట పిల్లలు, మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం పాఠశాల భవనంపై నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరిగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే

■ 110 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

■ పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు

■ మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ జూలై 18(తెలంగాణ ప్రతిక):** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10



ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహెూన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య, షాకీర్, మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్, నాగరాజ్ ,రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, నర్సయ్య, దిలీప్, శేఖర్, సంతోష్ , జనార్ధన్, రాజేష్, గణేష్, సాయి, శివ,రాజేష్, రాజారెడ్డి, నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

■ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైనూర్ మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, అవుట్ పేషంట్ విభాగం, మందుల నిల్వలు, సదుపాయాలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్యులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు. సకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని పవర్ గూడలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి





పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గదులు, పిల్లలకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు, పిల్లల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణులకు వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించడంతోపాటు సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకుని సరైన పౌష్టికాహారం తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం గల పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి వచ్చే విధంగా అవసరమైన మందులు, పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అనంతరం బూసిమెట్ట శిబిరాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే మా ప్రభుత్వం లక్ష్యం

■ గ్రామాల అభివృద్ధికి పకడ్బంది చర్యలు.

■ గత పాలకులు పేద ప్రజలను నట్టేట ముంచారు.

■ నూతన రేషన్ కార్డుల మంజూరు ద్వారా పేద ప్రజలు ఆనందపడుతున్నారు

■ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 18 ( తెలంగాణ పత్రిక) :** పెద్దపల్లి మండలంలోని కాపులపల్లి కనగర్తి గ్రామాల్లో శుక్రవారం రోజున పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తదుపరి ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందజేసి స్థానిక నాయకులతో కలిసి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించి వారి కళ్ళల్లో ఆనందం చూసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. సంవత్సరంనర కాలంలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేస్తున్నామని ప్రతి గ్రామంలో



లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నామని అందులో భాగంగానే నేడు కాపులపల్లి, కనగర్తి గ్రామాలలో ఇందిరమ్మ గృహాల మంజూరు అభివృద్ధి కార్యక్రమాల నిర్మాణాలు చేపట్టామన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నామని గత పది సంవత్సరాలు రేషన్ కార్డ్ డబుల్ బెడ్



రూమ్ ఇచ్చిన పాపాన గత ప్రభుత్వం పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 31 కోట్ల రూపాయల బోనస్ ను అందించిన ఘనత మనదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుండి చివరి ఆయకట్ట వరకు రైతులకు నీరందిస్తున్నామని 29 రాష్ట్రాలలో సన్న బియ్యం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా నీరు పేదలందరికీ సన్న బియ్యం అందించి మూడు పూటలా భోజనం చేసేలా తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. 80% పై చిలుకు మందికి కరెంట్ బిల్లు ఉచితంగా వస్తుందని అన్నారు గత పాలకులు దళిత కాలనీలను చీకటిమయం చేసి వారు, కారు చీకట్లో మగ్గేలా పాలనను కొనసాగించారని ముక్కు పిండి కరెంట్ బిల్లులు బస్సులు చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇచ్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని ఫ్రీ బస్సు ను మహిళలకు అందిస్తున్నామని రైతు భరోసాను ఇచ్చామన్నారు. సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో సన్న వడ్లు పండించాలని చెప్పి రైతులను నట్టేట ముంచారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేసిన ఘనత తమదేనని నియోజకవర్గంలో గతంలో ఇసుకను అమ్ముకున్న పాలకులు ఉన్నారని ప్రస్తుతం తాము అతి చౌకగా ఇసుకను అందిస్తున్నామని అన్నారు. సంవత్సర నర కాలం పూర్తయిందని ఇంకా మూడున్నర సంవత్సరాల కాలం మిగిలి ఉందని ఇచ్చిన హామీలను అన్నింటిని దశలవారీగా అమలు పరుస్తున్నామని హామీ ఇచ్చారు. అనంతరం రేషన్ కార్డుల ఇందిరమ్మ గృహాల ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీడీఓ, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు 2069 నూతన రేషన్ కార్డుల పంపిణీ





**నర్సంపేట జులై 18 తెలంగాణ పత్రిక :** నియోజకవర్గంలోని సిటిజన్ క్లబ్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి నూతన రేషన్ కార్డుల పంపిణీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలను అన్ని రంగాల్లో ప్రోస్తహించి ఆర్థికంగా బలోపేతం అయ్యేటట్లు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం వివిధ పథకాలు ప్రవేశపెట్టామని అన్నారు.త్వరలోనే నర్సంపేట పట్టణ కేంద్రంలో పెట్రోల్ బంక్ మహిళల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండల మహిళా సమాఖ్యలకు అందించిన ఆర్టీసీ బస్సుల నియోజకవర్గ ఆరు మండలాల మహిళా సమాఖ్యలకు ప్రతీ నెల రూ.70 వేల ఆదాయం వస్తుందని అన్నారు. అదే విధంగా నర్సంపేట నియోజకవర్గంలో మొదటి విడతలో 2064 నూతన రేషన్ కార్డులు,10209 కుటుంబ సభ్యుల అదనంగా నమోదు చేసిన కార్డులు అందించినట్టు తెలిపారు. రేషన్ కార్డుల కార్యక్రకమం నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు బ్యాంక్ లింకేజీ ఋణాలు, వడ్డీ లేని ఋణాల , ప్రమాద భీమా చెక్కులు అందిచారు.కార్యక్రమంలో కలెక్టర్ సత్యశారద ,జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, డీఆర్డీఓ కౌసల్య దేవి, డీఎస్ఓ కిష్టయ్య, ఆర్డీఓ ఉమారాణి,మార్కెట్ చైర్మెన్లు పాలాయి శ్రీనివాస్, హరీష్ రెడ్డి, వైస్ ఛైర్మెను హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి ఆర్థిక సహాయం



**మంగపేట,జులై18 (తెలంగాణ పత్రిక) :** మండలంలో బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు జాగటి చిన్న (28) ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు రెండు చోట్ల విరిగి ఆపరేషన్ కావడంతో వారి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని విషయం మిత్రుల ద్వారా తెలుసుకొని జాగటి చిన్నకు రమణక్కపేట గ్రామ మాజీ సర్పంచ్ గుణంలో రాముడు దానంలో కర్ణుడు నిరు పేదలకు ఆపద అంటే నేను ఉన్నాను అంటూ సహృదయంతో ముందుకు వచ్చి చెయ్యి అందించి ఆర్థిక సహాయం చేసే వ్యక్తిత్వం గల గొప్ప మనుస్సు ఉన్న డాక్టర్ కొమరం సుమతి మోహన్ రావు దంపతులు యాక్సిడెంట్ అయి మంచానికి పరిమితం అయినా జాగటి చిన్నకు బియ్యం నిత్యావసర వస్తువులు వైద్య ఖర్చుల కొరకు కొంత నగదు రూపంలో రూపాయలను వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మంగపేట ద్వారా పంపించారు ఈ కార్యక్రమంలో పోలసాని శ్రీనివాస్ రెడ్డి జానపట్ల జయ రాజు ఉగ్గుమల్ల గణేష్ గడ్డం ప్రశాంత్ బొడ ప్రవీణ్ పాల్గొన్నారు.

# వివేకానంద హై స్కూల్ మండల విద్యాధికారి మానయ్య రికార్డులను పరిశీలించి

**తెలంగాణ పత్రిక జూలై 18రాయికోడ్ మండల:** కేంద్రంలోని జంబ్గి (కె)శివారు లోని శ్రీ వివేకానంద హై స్కూల్ ను శుక్రవారం నాడు మండల విద్యాధికారి మానయ్య సందర్శించడం జరిగింది. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటి



ంచారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ పట్లోళ్ల విట్టల్ ఎంఈఓ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లీనా, రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి, జూలై 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తగ్గి ప్రజలను మోసం చేసిందన్నారు హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు అసెంబ్లీ తీర్మానం చేసిన తరువాత ఆర్డినెన్స్ చేసిన చెల్లేధని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరి స్తుంద న్నారు కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో మాటా డించారాని. హామీనే మర్చిపోయారని విమర్శించారు సర్పంచ్ జెడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన పెట్టిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచిం చారు నాయకులు గ్రామాల వారిగా మండలాల వారిగా కార్యకర్తలను సమయత్వం చేయాలని సూచిం చారు. ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మికి వెళ్ళాలి లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మర్చిపో యారని విమ ర్శించారు ఇది ప్రజలకు వివరించి సమయత్వం చేయాలన్నారు. ప్రభుత్వం అధికారం చేప ట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికల నిర్వహించడం లేదని కోర్టు మొట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమాయత్త అయ్యిందని విమర్శించారు

# ఇసుక క్వారీలను సందర్శించిన రాష్ట్ర, జిల్లా మైనింగ్ అధికారులు

■ హిమ్మత్ నగర్ గ్రామస్తులతో మైనింగ్ అధికారులు మంతనాలు..

■ పలు విషయాలపై వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు..

**వీణవంక ప్రతినిధి, జులై 18( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలంలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని ఇసుక క్వారీలను రాష్ట్ర అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా అధికారి వినయ్ కుమార్ కలిసి శుక్రవారం సందర్శించారు. అనంతరం హిమ్మత్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు చేపట్టిన గ్రామస్తులతో చర్చలు జరపగా, గ్రామస్తుల ఎజెండాలోని కొన్ని విషయాలను తెలుపుతూ, మా గ్రామస్తులకు ఇసుక క్వారీలలో ఉపాధి కల్పించాలని, ఒక లారీకి చొప్పున 500 రూపాయలు ఇవ్వాలని, పోతిరెడ్డిపల్లి గ్రామ క్వారీ వెళ్లే రోడ్డు మా గ్రామస్తుల భూమి నుండి వెళ్తుందని, మాకు సంబంధించిన నిధులు రావాలని, కొండపాక రెవెన్యూ విలేజ్ కు సబ్ రిజిస్టార్ నుండి గ్రామ పంచాయతీలో నిధులు జమవుతున్నాయని, మాకు సగం నిధులు ఇవ్వాలని, ఎస్టీ నిధులు మొత్తం కొండపాక గ్రామపంచాయతీలో



జమవుతున్నాయని, మా గ్రామానికి కూడా ఇవ్వాలని, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ గ్రామాలను కలుపుతూ, శ్రీరాముల పేట లింక్ రోడ్డు వేయాలని, ఇసుక క్వారీలలో ఉపాధి కోసం మా గ్రామస్తులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల కార్యకర్తలు, గ్రామ కుల పెద్దలు, యువకులు,
హిమ్మత్ నగర్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలి

■ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే





**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని గ్రామపంచాయతీలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి వివరాలను పోర్టల్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి వాడ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి మిషన్ భగీరథ, వ్యవసాయ, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులకు 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖల ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేసే అంశంపై అందించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామపంచాయతీలలో 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా వాస్తవిక సమాచారాన్ని నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీలో మొత్తం సాగు విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల రకాలు, పశువులకు అందుబాటులో ఉన్న పశుగ్రాసం వివరాలు, గ్రామపంచాయతీలో బ్యాంకు సేవలు, బ్యాంకు మిత్ర, నగదు డిపాజిట్లు - ఉపసంహరణ సేవలు గ్రామపంచాయతీ పరిధిలో అందుబాటులో ఉన్న వివరాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న అర్హుల కుటుంబాల సంఖ్య, గ్రామ పంచాయితీల పరిధిలో కబ్జా నివాస గృహాల వివరాలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల ప్రజలపై జరిగిన ఘటనల వివరాలు, ఏమైనా జరిగి ఉంటే వాటి ప్రస్తుత స్థితిగతులు, గ్రామపంచాయతీలలో ఆరోగ్య భీమా కలిగిన కుటుంబాల సంఖ్య, అందుబాటులో ఉన్న నర్సరీలు, సామాజిక పింఛన్లు, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగ పింఛనుల సంఖ్య, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందుతున్న కుటుంబాల వివరాలు, విద్యుత్ సౌకర్యం కలిగిన ఇండ్ల సంఖ్య ఇతర పూర్తి వివరాలను ట్రైనింగ్ మేనేజ్మెంట్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సమాచారాన్ని క్లుప్తంగా నమోదు చేయాలని, పూర్తి వాస్తవిక సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ఏఐ అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తాం

■ జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయి
■ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి




**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 18 (తెలంగాణ పత్రిక):** ప్రస్తుతం ఆధునిక యుగంలో ఉన్నాం... జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలోని విపంచి కళా వేదికలో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాషలో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలోనైనా, ఇతర ఏ రంగంలోని వారైనా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు. ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయని... జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలను పొంది ప్రజల మన్ననలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్, డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్ మార్కండేయ, భాషా తప్పుఒప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే.రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు షూలు టై బెల్టులు పంపిణీ చేసిన

■ మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి



**నల్లబెల్లి జులై 18 తెలంగాణ పత్రిక :**నారక్క పేట గ్రామం లోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పిల్లలకు షూస్, టైస్, బెల్టులు పంపిణీ చేసి, తాను చదువుకున్న పాఠశాలకు ఏదైనా సహాయం చేయాలని పాఠశాలను ఉన్నతంగా అభివృద్ధి చేయాలనే కృషితో ఈ కార్యక్రమానికి నాంది పలికిన మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి . నారక్క పేట గ్రామం లోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో పిల్లలకు షూస్, టైస్ ,బెల్టులు పంపిణీ చేసిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి ఈ సందర్భంగా మాట్లాడుతూ తను చదువుకున్న పాఠశాలలో శుక్రవారం రోజు పిల్లలకు షూస్, టైస్, బెల్టులు పంపిణీ చేయడం చాలా సంతోషమన్నారు, అదేవిధంగా ఈ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించినట్లయితే సహాయాన్ని అందియ్యడానికి సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఉపాధ్యాయ బృందం పాఠశాలల్లోని ప్రతి విద్యార్థిని విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయ బృందాన్ని కోరుతూ ఇలాంటి ప్రభుత్వ పాఠశాలలను గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు,తర్వాత ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు గుండెబోయిన సదానందం ఉపాధ్యాయ బృందం మా స్కూల్ కి తన సొంత ఖర్చులతో షూస్ కొనిచ్చిన డా"భానోతు సారంగపాణి కి టైస్ , బెల్టులు కొనిచ్చిన వక్కల చంద్ర మౌళి కి ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తల్లిదండ్రులు, మాజీ ఎంపిటిసి ఓదెల రవి, తిప్పారపు రాంబాబు, పెంట శివ,వక్కల తిరుపతి, సూరబోయిన రాంబాబు,ముట్నేని చంద్ర శేఖర్, పెరమండ్ల సురేష్, తిప్పారపు నాగరాజు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రజా పాలన ప్రగతి బాట రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి మండల ప్రతినిధి జులై 19 (తెలంగాణ పత్రిక):** భీమదేవరపల్లి మండలంలో ములకనూరు లోని వెంకటసాయి గార్డెన్స్ లో నూతన రేషన్ కార్డులు ,కళ్యాణ లక్ష్మి చెక్కులు , సీఎంఆర్ఎఫ్,ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ,స్టీల్ బ్యాంక్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,ఇతర అధికారులు ,ముఖ్య నేతలు.. హుస్నాబాద్ నియోజకవర్గంలో నిన్న కోహెడ మండలం లో గవర్నర్ గారి ద్వారా స్టీల్ బ్యాంక్ ప్రారంభం చేసుకున్నాం.. ఈ మండలంలో 44 మహిళా సంఘాలు ఉంటే 21 మొదటి దశలో ఇస్తున్నాం.. త్వరలో 23 సంఘాలకు ఇస్తాంప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుస్తాం.. పెళ్ళిళ్ళు శుభకార్యాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తగ్గించి స్టీల్ సామాగ్రి వాడాలి ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉంది వేడి అన్నం ప్లాస్టిక్ కవర్ లో వేసుకొని తినడం వల్ల అది విషం గా మారి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వస్తాయి..అందరూ స్టీల్ వస్తువులు మెదుగా ఇస్తారు వాడాలి నియోజకవర్గంలో 340 హొటల్ ఉంటే హొటల్ కి 100 చొప్పున 34 వేలు గ్లాస్ లు అందించాంభీమదేవరపల్లి మండలంలో 49 హొటల్ లకు 4900 స్టీల్ గ్లాసులు అందించాం..ప్లాస్టిక్ లో చాయ్ తాగడం వల్ల మనకి మనం పైసలు ఇచ్చి కాన్సర్ తెచ్చుకుంటున్నట్టు.. గత 10 ఏళ్లలో ఈ మండలానికి ఒక్క డబుల్ బెడ్ రూం కూడా రాలేదు.. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. మొదటి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం..ఇప్పుడు రెండవ దశ ఇల్లు వస్తున్నాయిప్రతి ఇంటి నిర్మాణానికి 8 ట్రాక్టర్ ల ఇసుక ఉచితంగా ఇస్తున్నాంమీకు ఇల్లు కట్టుకోవడానికి పెట్టుబడికి మహిళా సంఘాల నుండు లక్ష రూపాయల రుణం ఇస్తారు..400- 600లోపే ఇల్లు నిర్మించాలి అని చెప్పింది..ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి తో ముందుకు పోతున్నాం..10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు వస్తున్నాయి..గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేకపోయింది.. 1286 రేషన్ కార్డులు భీమదేవర పల్లి మండలానికి మంజూరు అయ్యాయిడబ్బులు ఉన్నోళ్లు మాత్రమే తినే సన్న బియ్యం అందరికీ పంపిణీ చేస్తున్నాం 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల చేశాం..పంట పెట్టుబడి సహాయం కింద అందించాంరైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేశాం..200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం . 500 కి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం..ఆర్టీసీ లో ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. దాదాపు 7 వేల కోట్ల రూపాయలు మహిళలు అదా చేశారుమహిళలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారుమహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.. బస్సులకు మహిళలను యజమానులను చేసిందిమహిళా సంఘాల ద్వారా బస్సులు అందించాం10 సంవత్సరాల తర్వాత మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.. ఇప్పుడే 40 లక్షల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు చెక్కులు అందించాం సోలార్ పవర్ ప్రాజెక్టులు మహిళలకు ఇస్తున్నాం..మహిళలు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం కార్యక్రమాలు తీసుకుంది రాబోయే కాలంలో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తాం.. గత ప్రభుత్వం గల్లా ఖాళీ చేసింది... ఆర్థిక విధ్వంసం చేశారు.

# నిజామాబాద్ నగరంలో 450 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18 :** నిజామాబాద్ నగరాన్ని అడ్డాగా చేసుకుని రెండు దశాబ్దాలుగా గంజాయి,దేశిదారు, గుడుంబా లాంటి మత్తుపదార్థాలను విక్రయిస్తు పోలీస్,అబ్కారీ శాఖకుసవాల్ గా మారిన ఖాజాబిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు.తన ఇంటి వద్ద ద్వారక నగర్ లోబహిరంగంగా గంజాయిని విక్రయిస్తున్న ఖాజాబినిశుక్రవారం ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐ.స్వప్నఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి 450 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఖాజాబిపై నిజామాబాద్ నగరంలోని ఒకటవటౌన్ పోలీస్ స్టేషన్ తో పాటు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లలో పలుమార్లు కేసులు నమోదు అయ్యాయి.ఖాజాబీ పై 8 సంవత్సరాల క్రితం చివరి సారిగా ఎఫ్ఎఆర్ నమోదు కాగా గత కొంత కాలంగా తనఇంటి వద్దనే ఎవ్వరికి అనుమానం రాకుండాఎండు గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు తెలిసి ఎన్ఫోర్స్ మెంట్ పక్కా సమాచారంతో దాడి చేసిఅరెస్టు చేసి రిమాండ్ కు తరిలించారు.ఈ దాడిలోఎన్ ఫోర్స్ మెంట్ ఎస్ఐలు నర్సింహచారీ, రామ్‌కుమార్,హెడ్ కానిస్టేబుళ్లు రాజన్న,భూమన్న,శ్రీను ప్రసాద్,కానిస్టేబుళ్లు బోజన్న, హమీద్, శివ,గంగారాం,శ్యాం సుందర్, సాయి కుమార్, సుకన్య,మంజులలు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా



**నేరేడుచర్ల జులై 18 (తెలంగాణ పత్రిక) :**నేరేడుచర్ల పట్టణంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన గవర్నమెంట్ కాలేజీ చదువుతున్న కావేరి కి సైకిల్ ను బిఆర్ యస్వి రాష్ట్ర నాయకులు రాపోలు నవీన్ కుమార్ పంపిణీ చేశారు. బిఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం బిఆర్ యస్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగ నాగరాజు మాజీ ఎంపీపీ చిన్నబోయిన సైదులు, మాజీ ఎంపీటీసి లింగయ్య యాదవ్ ముస్లిం మైనారిటీ పట్టణ అధ్యక్షులు ఎండీ హుస్సేన్, మహిళ నాయకురాలు ఖైరబీ పెద్దపంగ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటి వేణు కుమారున్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు



**(తెలంగాణ పత్రిక జులై 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**పొంగులేటి శీనన్న ముఖ్య అనుచరుడైన కరాటే వేణు పెద్ద కుమారుడికి స్వల్ప అస్తస్థకు గురై చిన్న సర్జరీ అయిన కారణంగా శీనన్న అనుచరులైన ఉమ్మినేని కృష్ణ. చల్లా రామకృష్ణారెడ్డి. మొగిలిచర్ల సైదులు. చింతమల్ల గురుమూర్తి.తిరుమల్ రెడ్డి. విప్లవ్ కుమార్. వెనిగళ్ళ నాగేశ్వరరావు జల్లిపల్లి ప్రసాద్. మరియు ముఖ్య నాయకులు కలిసి పరామర్శించడం జరిగినది.

## జర్నలిస్టులకు ప్రభుత్వ అండగా ఉంటుంది ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

■ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పిడమర్తి గాంధీని సన్మానించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ : జూలై 18 :**జర్నలిస్టు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వ అండగా ఉంటుందని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇచ్చారు. కోదాడ పట్టణంలో నూతనంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా ఎన్నికైన పిడమర్తి గాంధీని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అంజన్ గౌడ్ తో కలిసి సన్మానించారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని పేర్కొన్నారు. సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

# గట్టు సింగారం కేజీబీవీ బాలికలకు ఆరోగ్య పరీక్షలు



**కూసుమంచి, జులై 18 ( న్యూస్ తెలంగాణ పత్రిక ) :**కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు శుక్రవారం కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ విజిట్ చేసి పిల్లలను ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా వైద్యులు విద్యార్థినిలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా వారికున్న సమస్యల గురించి వివరించారు. మానసికంగా ఉత్సాహంగా ఉల్లాసంగా ఉండాలని విద్యార్థులకు బోధించారు. అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ జబ్బుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధి కారి అజిత కుమారి, స్కూల్ ఏఎన్ఎం సరిత, పి.హెచ్.సి ఏఎన్ఎం సునీత సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత



**వీర్నపల్లి తెలంగాణ పత్రిక జులై 18:** రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ముందు వివిధ గ్రామాల 11మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ రాముల నాయక్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలిసి 11 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాకేష్ గౌడ్, గజన్ లాల్ ,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రమౌళి, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ ,నాగరాజు, సంతోష్ నాయక్,రవి ,ఆర్ ఐ శివ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నీరుడు సాయమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు




**(తెలంగాణ పత్రిక జులై 18 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో):** తిరుమలాయపాలెం మండలం రఘునాధపాలెం గ్రామానీకి చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ మాతృమూర్తి నీరుడు సాయమ్మ 95 సంవత్సరాల వృద్ధ వయసు కలిగిన వారు అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ శుక్రవారం దేవుని సన్నిధిలో నిద్రించుచుండెను విషయం తెలుసుకున్న మాలమహానాడు ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంతేటి వీరభద్రం కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ ఉన్నం రాజశేఖర్ మాల మానాడు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ తిరుమలయపాలెం మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ మాల మహానాడు మండల గౌరవ సలహాదారులైన నీరుడు లాజర్ తిరుమలాయపాలెం మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కాశమల్ల మహేందర్ ఎలమద్రి ఆంజనేయులు సంకి దేవ సుందర్ తదితరులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం వారి కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసినారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
శనివారం, జూలై 19, 2025
కరీంనగర్



## శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి



**జన్నారం భోజనపు సురేందర్ జూలై 18 (తెలంగాణ పత్రిక):** శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనుష సూచించారు. శుక్రవారం జన్నారం మండలంలోని బంగారు తండా, హాస్టల్ తండాలలో వారు పర్యటించి ప్రజలతో సమావేశం నిర్వహించారు. అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువత చదువుపై దృష్టి సారించి అభివృద్ధి బాటలో నడవాలని అన్నారు. గిరిజన గ్రామాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గండ్రపల్లి పాక్స్ చైర్మెన్ ను పరామర్శించిన ప్రణవ్



**హుజురాబాద్ జూలై 18 (తెలంగాణ పత్రిక):** జమ్మికుంట మండల పరిధిలోని గండ్రపల్లి పాక్స్ ఛైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు ప్రమాదవశాత్తూ గాయపడగా చికిత్స పొందుతున్న ఆయన్ను శుక్రవారం హన్మకొండలోని రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.అనంతరం ఆయనకు అందుతున్న చికిత్స గురించి డాక్టర్లను అడిగి తెలుసుకొని,మెరుగైన చికిత్స అందించాలని కోరారు.అయన వెంట జమ్మికుంట మండల అధ్యక్షుడు పరుశురాం రావు,హుజూరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్,పాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలల్లో అకస్మాత్తుగా చేసిన ఎంఈఓ ఆన్‌లైన్ విద్యార్థుల వివరాల నవీకరణ తప్పనిసరిగా చేయాలని



**తెలంగాణ పత్రిక జూలై 28 రాయకోడ్ మండల:** విద్యాధికారి టి. మనయ్య గారు ఈరోజు శ్రీ వివేకానంద హైస్కూల్ ను సందర్శించారు. ఈ సందర్శనలో పాఠశాల తరగతి గదులలో బోధన ప్రక్రియను, పిల్లల భద్రతా చర్యలను సమీక్షించారు.అలాగే పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు యు డి ఐ ఎస్ సిఈ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విద్యార్థుల వివరాల నవీకరణ తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి యు డి ఐ ఎస్ డి డేటాలో నమోదు కావాలన్న సూచనలు చేశారు.అంతేకాక, 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణాత్మక తరగతి నిర్వహించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించాలన్న ఉద్దేశంతో మార్గదర్శనం చేశారు.ఈ కార్యక్రమంలో రాయకోడ్. ప్రాథమిక ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులుబి శ్రీనివాస్ గారు పాల్గొన్నారు

## పిచ్చి మొక్కలను నివారణకు గడ్డి మందు చేయించిన పంచాయతీ కార్యదర్శి శివశంకర్



**తెలంగాణ పత్రిక జూలై 18 రాయికోడ్ మండల:** కేంద్రంలో వివిధ వార్డులో ప్రధాన రోడ్డుపై పిచ్చి మొక్కలను పిచికారి చేయించిన పంచాయతీ కార్యదర్శి శివ శంకర్ ఆధ్వర్యంలో వేయించారు కారోబార్ సత్తయ్య పర్యవేక్షణలో శుక్రవారం ఉదయం పంచాయతీ సిబ్బంది ఊరువాడ అంతా తిరుగుతూ పిచ్చి మొక్కల పిచికారిని వర్షాకాలం సందర్భంగా పిచ్చి మొక్కలను పిచికారి చేయడంతో గ్రామం పరిశుద్ధంగా ఉంచాలని లక్ష్యంగా ముందు జాగ్రత్తగా వ్యాధులు అంటకుండా పిచ్చి మొక్కలను తొలగించడం పిచికారిని చేయడంతో గ్రామం ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలని కార్యదర్శి తెలిపారు

## రేగా కాంతారావు తల్లి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భూపతి



**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 18 జూలై ( తెలంగాణ పత్రిక) :** ఈరోజు కరకగూడెంలోని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ శ్రీ “రేగా కాంతారావు” స్వగృహం నందు స్వర్గస్తులైన వారి తల్లి గారైన “రేగా నరసమ్మ చిత్రపటం వద్ద పుష్పలతో నివాళులు అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బి ఆర్ ఎస్ పార్టీ చంద్రుగొండ మండలఉపాధ్యక్షులు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి

- పోలీస్ శాఖలో విషాదం



**హుజురాబాద్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :** ప్రస్తుత హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా



**శివంపేట/ తెలంగాణ పత్రిక18 :** శివంపేట మండల కేంద్రంలోని చంది గ్రామంలో బంగారు గని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయమును స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం స్థానికుల ద్వారా అందజేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఎల్లం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య సురేష్, మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో గ్రూపు రాజకీయాలు ఉండవు

- గ్రూపులు ఉంటే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల్లో ఉంటాయి..
- వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో ఉండవు ...ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పని పనిచేస్తారు.
- పార్టీ భావజాలానికి అనుగుణంగా నడిచే వాళ్లకే భవిష్యత్తు..
- కమిట్మెంట్ తో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుంది.. వాళ్లకే సముచిత పదవులు, పోటీ చేసే అవకాశాలు..
- జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి జెండా ఎగరవేస్తాం...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**హుజురాబాద్ జూలై 18 (తెలంగాణ పత్రిక) :** కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో గ్రూపులు ఉంటాయి కానీ , భారతీయ జనతా పార్టీలో ఏ గ్రూపు ఉండదని, హుజురాబాద్ నియోజకవర్గం బీజేపీలో ఈ వర్గం ఆ వర్గమంటూ ఎలాంటి గ్రూపులు లేవని , ఇదంతా తప్పుడు ప్రచారమని , పార్టీ శ్రేణులు ఇలాంటి విషయాలను , ప్రచారాలను నమ్మవద్దని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంటలో బిజెపి హుజూరాబాద్ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న పార్టీ సిద్ధాంతం కోసం నిస్వార్థంగా, కమిట్మెంట్ తో పనిచేసే నాయకులు , కార్యకర్తలు కోట్లాదిమంది బిజెపిలో ఉన్నారని తెలిపారు. వ్యక్తి పూజ, గ్రూపులు బిజెపిలో అసలు ఉండవని , ప్రతి ఒక్కరు పార్టీ జెండా కిందే పనిచేస్తారన్నారు. పార్టీ సిద్ధాంతానికి వ్యతిరేకంగా పనిచేసే వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. పార్టీ భావజాలానికి అనుగుణంగా , పార్టీ భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే వారికి బిజెపిలో తగిన గుర్తింపు ప్రాధాన్యత ఉంటుందన్నారు. కమిట్మెంట్ తో పనిచేసిన వారికి బిజెపిలో గుర్తింపు ఉంటుందని, వాళ్లకే పార్టీలో సముచిత స్థానం, పదవులు , పోటీ చేసే అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం బిజెపి కి కంచుకోటగా మారిందని, లోవడ జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికతో బిజెపి చరిత్ర సృష్టించిన విషయాన్ని ఎవరు మరిచిపోలేదన్నారు. కార్యకర్తల, నాయకుల సమిష్టి కృషి, కటోర శ్రమతో నాడు అధికార బీఆర్ఎస్ పార్టీ నీ బిజెపి దీటుగా ఎదుర్కొందని తెలిపారు. వందల కోట్లు ఖర్చుపెట్టిన, అధికార దుర్వినియోగానికి పాల్పడిన, కార్యకర్తలు నాయకులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన గత కెసిఆర్ ప్రభుత్వానికి బిజెపి చుక్కలు చూపెట్టిందన్నారు. అలాంటి హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం గ్రూపు రాజకీయాలనీ తప్పుడు ప్రచారం చేస్తూ , కొంతమంది పార్టీ శ్రేణులను అయోమయానికి, గందరగోళానికి గురిచేయాలని ప్రయత్నించడం అవివేకమన్నారు. హుజురాబాద్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డికి పార్టీ సముచిత స్థానం ఇచ్చిందన్నారు . అనేక పార్టీ ప్రోగ్రామ్ లలో ఇన్చార్జి బాధ్యతలను , ఎన్నికల నిర్వహణలో కన్వీనర్ బాధ్యతలను కూడా గౌతం రెడ్డికి ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. గౌతమ్ రెడ్డి రాజీనామా ఆయన వ్యక్తిగత విషయమన్నారు. పార్టీ మాత్రం గౌతమ్ రెడ్డికి సముచిత స్థానం, పదవులు ఇచ్చి గుర్తింపునిచ్చిందన్నారు. వ్యక్తి కోసం పనిచేస్తే పార్టీలో ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు.వర్గాలు గ్రూపులు అంటే ఉపేక్షించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. పార్టీ కోసం పనిచేసిన వారికి రాబోయే ఎన్నికల్లో తగిన గుర్తింపు లభిస్తుందని, వారందరికీ పార్టీ టికెట్లు , అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాబోయే స్థానిక స్థానిక సంస్థ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గం లో బిజెపి సత్తా చాటి చెప్పి, కాషాయ జెండా ఎగరవేయడానికి పార్టీ శ్రేణులు అందరూ సమాయత్తం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కార్యదర్శులు నర్సింహ రాజు,బింగి కర్నాకర్,జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిదులు మసాడి ముత్యం రావు,తుమ్మ శోభన్ బాబు, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగూరి సమ్మిరెడ్డి,బీజేపీ సీనియర్ నాయకుడు జీడి మల్లేష్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి రాకేష్ ఠాకూర్, మహిళ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి రామారెడ్డి,మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని రాజు,బైరెడ్డి రమణా రెడ్డి,తుర్పాటి రాజు,మాజీ సర్పంచులు రావుల సంపత్, బండారు తిరుపతి మరియు హుజురాబాద్ నియోజక వర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి

- వస తి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు
- ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి.
- మంత్రి ధనసరి సీతక్క.





**ఏటూరునాగారం(ములుగు) జులై18 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి వారి భవిష్యత్‌కు తోడ్పాటు అందించాలని, విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనా ర్టీ హాస్టల్లు, సంక్షేమ శాఖ అధికారుల తోరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల మీద నమ్మకం కలిగి ఈ 2025-26 విద్యా సంవత్సరం వసతి గృహాల్లో చదివే విద్యార్థులశాతం పెరిగిందన్నారు.చదువుకోవడానికి సుదూర ప్రాం తాల నుంచి వచ్చే విద్యార్థులకు ఇక్కడి వాతావరణం అలవాటయ్యే వరకూ ప్రిన్సిపాళ్లు శ్రద్ధ వహించాలని, వారి మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ హాస్టళ్లను ఆర్‌బీఎసకే బృందాలు సందర్శించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజే యాలని, వంటకు నాణ్యమైన సరుకులను వినియోగించాలన్నారు. విద్యార్థుల వసతి గదులు, పడకలు, మూత్రశాలలు శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. శుద్ధమైన తాగునీటిని అందించాలని చెప్పారు పారిశుధ్యం, రోజువారీ మెనూ, ప్రతీ విద్యార్థి హెల్త్ చార్ట్, వైద్య శిబిరా ల ఏర్పాటు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టే విధంగా వార్డెన్లు కృషి చేయాలన్నారు. వసతి గృహాల్లో స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ, ప్రతీనెల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలన్నారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని, ఆహార తయారీ ప్రదేశాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలగకూడదని, పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్య ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పరిశుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వంట గది, డైనింగ్ హాల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాని హెచ్చరించారు. వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు అనారోగ్య బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యపరీక్షలునిర్వహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలపై నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు. పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు.పిల్లలు ఏమైనా మత్తు పదార్థాలు వాడినట్లయితే వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. గత సంవత్సరం ఏలాంటి సమస్య లేకుండా ఇంటర్ లో ప్రథమ స్థానంలో, టెన్త్ లో ములుగు జిల్లాకు 8 వ స్థానం రావడం జరిగిందను అన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ 83 హాస్టల్ ల వార్డెన్లు, టీచర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలకు హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి

- పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసు పల్లి శశిధర శర్మ,



**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జులై 18 (తెలంగాణ పత్రిక):** ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరు చేయాల పీ ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధరశర్మ కోరారు. శుక్రవారం వర్గల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, నరసింహ రెడ్డిల ఆధ్వర్యంలో వర్గల్ మండలంలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో శశిధరశర్మ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యా వ్యవస్థకు పునాదిలాంటివని చెప్పారు. ప్రాథమిక విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఉన్నత విద్యా వ్యవస్థ ఆటంకాలు లేకుండా కొనసాగుతుందని అన్నారు. ఉన్నత పాఠశాలల్లో ఉన్న విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రత్యేకంగా ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరు చేయాలని కోరారు. పాఠశాలల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు ఉపయోగించ వద్దని కోరారు. ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు మంజూరు కాబోతున్నాయని చెప్పారు. సీ పీ ఎస్ రద్దు కోసం పీ ఆర్ టీ యూ పోరాడుతుందని తెలిపారు. జూలై చివరి వరకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుంటే పిఆర్టియు ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు తోకల చంద్రశేఖర్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నరసింహ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వంటేరు నరసింహారెడ్డి, సుభాశ్ చంద్రా రెడ్డి, అరవింద, వెంకటేశ్వర్లు, మల్లికార్జున స్వామి ,చౌదర్పల్లి ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, కన్నా రెడ్డి, వరాల ప్రశాంత్ కుమార్, జయపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దిశా కమిటీ సమావేశం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలి
- చేవెళ్ల పార్లమెంటు సభ్యులు,దిశ ఛైర్మన్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి






**ఇబ్రహీంపట్నం జూలై 1(తెలంగాణ పత్రిక):-** దిశ అంటే ఒక మార్గం,అభివృద్ధి అని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలయ్యేలా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ,పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్య,వైద్యం, గ్రామీణ నీటి సరఫరా,వ్యవసాయం,గ్రామీణ అభివృద్ధి ,బ్యాంకర్లు, పంచాయితీ రాజ్,శిశు సంక్షేమం,పౌర సరఫరాలు, పరిశ్రమలు,పశు సంవర్ధక శాఖ,మిషన్ భగీరథ,రూరల్ వాటర్ సప్లై,జాతీయ రహదారులు,గృహ నిర్మాణ శాఖ,మార్కెటింగ్,అటవీ,ఇరిగేషన్,ఆర్అండ్ బి,మున్సిపల్ శాఖల అధికారులతో చేపట్టిన పనులు,పథకాలు అమలుపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి ఎంపీ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు,వాటి ప్రయోజనాలు,ఎంత సబ్సిడీ అందుతుందనేది ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు తెలుసుకోవాలని,ప్రభుత్వ పథకాలపై గ్రామాలు,మండల,పట్టణ కేంద్రాల్లో సభల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాలో మష్రుమ్ (పుట్టగొడుగుల) పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని,అదే విధంగా గాలివానకు జిల్లాలో ధ్వంసమైన జిల్లాలో పాలీహౌస్ల పునరుద్దరణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ,ఉద్యానవన శాఖల అధికారులకు తెలిపారు.అంగన్వాడీలు,పాఠశాలల్లో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని,గుడ్డుతో పాటు సోయామిల్క్ అందించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి ఎంపీ సూచించారు.ముఖ్యంగా జిల్లాలోని చెరువుల్లో ఆంధ్రా,ఇతర రాష్ట్రాల నుంచి దళారీలు వచ్చి సొసైటీలను లీజుకు తీసుకుని చేపలు పట్టడంతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు.జిల్లాలోని మత్స్యకారులకు చేపలు పట్టే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ ఇప్పించి కావాల్సిన వలలను కూడా అందజేయాలని,తద్వారా స్థానిక మత్స్యకారులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుందని ఎంపీ సంబంధిత శాఖ అధికారికి సూచించారు.జిల్లాలో ఇదివరకే నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో స్థానికులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా హౌసింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని,చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని డబుల్ ఇండ్లకు సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు.బ్యాంకు రుణాల విషయంలో చాలా ఫిర్యాదులు వస్తున్నాయని,జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా అన్ని రంగాలకు విరివిగా రుణాలను అందించాలని ఎంపీ బ్యాంకర్లను ఆదేశించారు.ముద్ర,విశ్వకర్మ పథకాలతో పాటు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా అభివృద్ధికి చెందేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి సత్వరమే రుణాలు అందేలా చొరవ తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రధాన,ఇతర రహదారులను పూర్తి చేయాలని,చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఎంపీ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు.అనంతరం చేవెళ్ల,రాజేంద్రనగర్ ప్రాంత రైతుల కోసం మిల్క్ సెంటర్ ఏర్పాటు చేయాలని దిశ కమిటీ సభ్యులు ఎంపీకి విన్నవించారు.జిల్లాలోని ఆయా ఆసుపత్రుల్లో పశు సంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉండడం లేదని దిశా కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తేగా,ఆయన స్పందిస్తూ గోపాలమిత్ర పథకంలో భాగంగా అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి పశువులకు సత్వరమే వైద్య సేవలు,సలహాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.దిశ సమావేశంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తమ నియోజకవర్గాల్లోని సమస్యలను ఎంపీ,కలెక్టర్ దృష్టికి తెచ్చారు.దిశ సమావేశంలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య,కసిరెడ్డి నారాయణరెడ్డి,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్,డీఆర్డీఓ శ్రీలత,డీపీఓ సురేష్ మోహన్,జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి,వ్యవసాయ శాఖ అధికారి ఉష,ఉద్యానవన శాఖ అధికారి సురేష్,తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపారస్తులుగా మారాలి

- స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్స్, పెట్రోల్ బంక్స్ ఏర్పాటు
- మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది
- బ్యాంకు లింకేజి ద్వారా 32.06 కోట్లు,12.99 కోట్ల వడ్డీ రాయితీ చెక్కు అందజేత
- ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొన్న
- కోదాడ శాసన సభ్యురాలు
- నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**కోదాడ : జూలై 18 :**మహిళలు వ్యాపారస్తులుగా మారేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ లోని మేళ్లచెర్వు కాశినాథమ్ పంక్షన్ హాల్ నందు జరిగిన కోదాడ నియోజకవర్గం లోని 6 మండలాల మహిళా సమాఖ్య సభ్యులతో ఇందిరా మహిళ శక్తి సంబరాలు -2025 లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎవరి మీద ఆధార పడకుండా స్వయంగా ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ఎస్ హెచ్ జి ల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తుందని తెలిపారు. ఎస్ హెచ్ జి ల ద్వారా టైలరింగ్, డైరీ పారం, కోళ్ల ఫారం,ఇందిరా మహిళా శక్తి ద్వారా క్యాంటీన్స్, బస్సు లు, బ్యూటీ పార్లర్,మిల్క్ పార్లర్, ఫిష్ మొబైల్స్ వాహనాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ లాంటివి ఏర్పాటు చేసుకొనేందుకు రుణం అందించి స్వయంగా ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని తెలిపారు.త్వరలో గోదాం లు,మునగాలలో మహిళలకి పెట్రోల్ బంక్ , అనంతగిరి మండలం శాంతి నగర్ లో అలాగే మునగాల మండలం రేపాల గ్రామంలో సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని వీటి ద్వారా మహిళలు వ్యాపారం చేసి కోటీశ్వరులుగా మారాలని ఆకాక్షించారు.స్త్రీ నిధి ద్వారా లోన్ తీసుకున్న గొండ్రియా ల గ్రామ లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఎంత ఆదాయం వస్తుందని అడగగా 92000 లోన్ తీసుకొని రెండు గేదెలు తీసుకొని ప్రతి నెల 9000 రూపాయలు ఆదాయం వస్తుందని రేణుక తెలిపారు.ప్రభుత్వ విద్యార్థులకి యూనిఫారం లు కుట్టినందుకు 1,78,000 రూపాయలు ఆదాయం వచ్చిందని తెలిపారు.తదుపరి మహిళలకి ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించాలని అలాగే ఎ వ్యాపారం ద్వారా ఎంత ఆదాయం వస్తుందో మహిళలకి తెలియజేయాలనీ అలాగే వ్యాపార శిక్షణ ఇవ్వాలని తెలిపారు.కోదాడ నియోజకవర్గం లో 5050 సంఘాలలో 51900 మంది సభ్యులు ఉన్నారని అలాగే మిగిలిన మహిళలు తప్పకుండా ఎస్ హెచ్ జి లో చేరాలనిసూచించారు. ప్రభుత్వం మీ ఆలోచనలకి అనుగుణంగా వ్యాపారం చేసేందుకు ప్రభుత్వం పెట్టుబడికి ఆర్థిక సహాయం అందిస్తుందని ప్రతి మహిళ 20,000 రూపాయలు నెలకి సంపాదించి మహిళా సాధికారత సాధించాలని ఆకాక్షించారు.తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ కొత్తగా ఎంపిక అయినా మహిళా సంఘ అధ్యక్షులకి, ఉపాధ్యక్షులకి శుభాకాంక్షలు తెలుపుతూ గతంలో కొన్ని తప్పులు జరిగాయని మరలా వాటిని పునరావృతం కాకుండా చూసుకోవాలని కొత్త అధ్యక్షులకి సూచించారు. ప్రభుత్వం మహిళా సంఘాలకి పెట్టుబడి సహాయం అందిస్తుందని మీరు మంచి ఆలోచనతో ఎ వ్యాపారం చేస్తే అధిక లాభాలు వస్తాయో ఎంపిక చేసుకొని వస్తే మీకు పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు.
ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కి 64 లక్షల సహాయం అందిస్తామని దీని ద్వారా గ్రామాల నుండి ప్లాస్టిక్ సేకరించి కేటగిరిలావారీగా విభజించి రి సైకిలింగ్ చేసి వ్యాపారస్తులకి అమ్మాలని సూచించారు. గతంలో పెద్ద పెద్ద వారు పెట్రోల్ బంక్ లు నడిపారని త్వరలో మా మహిళచే 1.20 కోట్ల రూపాయలతో పెట్రోల్ బంక్ , 15 లక్షలచే ధాన్యం భద్రపర్చుటకి గోదాం లు నిర్మాణం, సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు కి పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు.సమాజంలో స్థిరమైన మార్పు మహిళల ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రతి నెల సంఘం సభ్యులు మీటింగ్ లు నిర్వహించాలని, అలాగే మండల సమాఖ్య మీటింగ్ లకి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోశాధికారులు హాజరు అయి తమ సమస్యలు తెలియజేయాలనీ సూచించారు.
రూపాయి సంపాదించాలంటే ఎంత కష్టమో రూపాయి సేవ్ చేయాలన్నా అంటే కష్టం అని తెలిపారు. గతంలో బ్యాంకు రుణాలు తీసుకొని పిల్లల ఫిజ్ లు, ఇంట్లో అవసరాలు, అప్పులు తీర్చారు అని ఇప్పటి నుండి అలా చేయరాదు అని మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఎంబ్రయిడరి మగ్గం వర్క్, టైలరింగ్,పచ్చళ్ళ తయారీ లాంటి వ్యాపారం ఎంచుకొని భయపడకుండా, ధైర్యంగా ఉండి, నమ్మకం తో వ్యాపారం చేసి లాభాల బాట పట్టాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం తో 10,700 మంది నూతనంగా అడ్మిషన్ తీసుకున్నారని టీచర్లతో పాటు తల్లిదండ్రులు కుడా శ్రద్ద పెట్టాలని తెలిపారు.మహిళలకి ఐరన్ లోపం తో బలహీనంగా ఉంటున్నారని బలంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది కాబట్టి మంచి పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడీ ల ద్వార అందిస్తున్నామని సూచించారు.
వచ్చే సంవత్సరం నాటికి ప్రతి మహిళా వ్యాపారస్తులుగా మారాలని సూచించారు.తదుపరి కోదాడ నియోజకవర్గం లోని బ్యాంకు లింకేజి ద్వారా 232 మహిళా సంఘాలకి 32.06 కోట్లు,3862 మహిళా స్వయం సంఘాలకి బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీ కింద 12,99,07,000 చెక్ ని సభలకి అందజేశారు.ఈ సమావేశంలో ది ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ,ఇందిరా మహిళా శక్తి డైరెక్టర్ సునీత,ఎ పి డి సురేష్, ఎ పి యమ్ లు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

- 5 వేల జరిమానా విధించిన స్పెషల్ పోక్స జడ్జిజయంతి.
- నిందితుని శిక్ష పడేలా కృషిచేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ పరదోషి పంకాజ్

**సంగారెడ్డి జులై 18 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి :**సంగారెడ్డి జిల్లా కోర్టులో మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన గారగాల శిక్ష విధిస్తూ ఐదువేల జరిమానా విధించిన స్పెషల్ ఫోక్స్ జడ్జి జయంతి. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ. పరితోష్ పంకాజ్ నీరం సంఖ్య 13 5/2018 సెక్షన్ 376, 511 ఐపిసి, 12- పోక్స్ యాక్టివ్, గుమ్మడిదల పోలీస్ స్టేషన్ వివరాల్లోకి వెళితే గుమ్మడిదల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మైనర్ బాలికపై అత్యాచార ప్రయత్నం కేసులో ఫిర్యాది కూతురు వయస్సు ఏడు సంవత్సరాలు, రెండవ తరగతి చదువుతూ, రోజు సాయంత్రం ట్యూషన్ కి వెళ్ళేది రోజు మాదిరిగానే తేదీ 12 .11 .2018 నాడు సాయంత్రం ట్యూషన్ కి వెళ్లగా అక్కడ గ్రౌండ్ ఫ్లోర్లో నివాసముంటున్న నిందితుడు ఆకుల వీరేశం సమయం రాత్రి 7:30 గంటల సమయంలో పిరువాది కూతుర్ని తన రూమ్ లోకి తీసుకొని వెళ్లి అత్యాచార ప్రయత్నం చేయబోయాడని అట్టి వ్యక్తిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని గుమ్మడిదల పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి ఎస్ .హెచ్ .ఓ రాజేష్ నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ అనంతరం న్యాయస్థానంలో చారి సీడ్ దాఖలు చేయగా, కేసు పూర్వపరాలను విన్నా స్పెషల్ ఫోకస్ కోర్టు జడ్జి జయంతి నిందితులకు వీరేశం కు, ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ, రూ. 5 000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. నిందితుని వివరాలు ఆకుల వీరేశం తండ్రి వెంకయ్య, వయస్సు 37 సంవత్సరాలు, సిల్క్ చేయడం మండలం మెదక్ జిల్లా రాందాస్ గూడ.
నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు పబ్లిక్ ప్రాస్యూల్టర్ సు రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారి రాజేష్ నాయక్, ఇన్స్పెక్టర్ ప్రస్తుత ఎస్పై భరత్ భూషణ్,
కోర్టు డ్యూటీ హెచ్ సి, సురేష్ కుమార్ కోర్టు లైజెనింగ్ అధికారి హెడ్ కానిస్టేబుల్ శంకర్, కే సత్యనారాయణ ఎస్ఐలను ఎస్పీ అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

- కోదాడ డివిజన్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- డివిజన్లో 4171 నూతన కార్డులు
- కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కార్డులు 9201





**కోదాడ : జూలై 18 :**కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం రోడ్డులో గల దేగ బాబు ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి, జిల్లా కలెక్టర్ తేజస్నంద్ లాల్ తో కలిసి నూతన రేషన్ కార్డుల పంపిణీ జరిగింది, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోనె సన్నబియ్యం పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సీఎం ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ జిల్లాలోనే జరిపించారని కలెక్టర్ తేజస్ తెలిపారు. జిల్లాలో అర్హులైన పేదవారికి ఆహార భద్రత కల్పించి, ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, పేద ప్రజలు రేషన్ కార్డులు ఎప్పుడు వస్తాయో అని ఎదురు చూశారని, ఈరోజు ఆ శుభ సమయం వచ్చిందని తెలిపారు. కోదాడ డివిజన్లోని 6 మండలాల్లోని కోదాడ ,చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే, మండలాలలోని 174 చౌక దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందిఅని తెలిపారు. కోదాడ డివిజన్లో నూతన రేషన్ కార్డులు 4171 అర్హులైన పేదవారికి రావడం జరిగిందని ,అలాగే కొత్త కుటుంబ సభ్యుల పేర్ల నమోదు అయినవి 9201 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన ,మీసేవ కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను విచారణ జరిపి అర్హులైన వారికి ఇవ్వడం జరిగిందన్నారు.అనంతరం కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురు చూశారని గత ఏ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు ,తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఎల్లప్పుడూ కొత్త పథకాలను ప్రవేశపెడుతుందని దానిలో భాగంగా హుజూర్నగర్ నందు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా క్యాబినెట్ మంత్రులు ఆలోచించి హుజూర్నగర్ నందు సన్న బియ్యం పథకం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని ,అలాగే జులై 14 వ తారీఖున సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి గ్రామం నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించారని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎంత ఖర్చైనా ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందించాలని రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని శాసనసభ్యులు తెలిపారు. ప్రతి శాసనసభ్యుడికి ఈ కార్యక్రమం ఎంతో తృప్తిని ఇచ్చిందని అన్నారు. దశాబ్ద కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న ఎవ్వరూ పట్టించుకోలేదని ,తమ ప్రభుత్వం పేదలను వారి కుటుంబాలను ఆదుకోవాలని సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు. రేపటినుండి మండల కేంద్రాలలో నూతన రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్య అని కోదాడ డివిజన్లో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఇండ్లు మంజూరైన కుటుంబాలకు నూతన బట్టలు కూడా పంపిణీ చేసి వెళ్లారని
ఈ సందర్భంగా గుర్తు చేశారు, అందరు జాగ్రత్త గా రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకాలకు ఇది ఉపయేగంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, మోతె మండల తాసిల్దార్, సీనియర్ అసిస్టెంట్ శైలజ, డిటి సూరయ్య, ఆర్ఐ రాజేష్ ,జగదీష్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ని నివారించవచ్చు పోలీస్ కమిషనర్ వెల్లడిలి

- క్యాన్సర్ పట్ల అవగాహన చేయడం అభినందనీయం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 18:** ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ ను నివారించవచ్చని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, అన్నారు.శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందు క్యాన్సర్ హాస్పటల్ ఆవరణంలో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అమెరికాలో వైద్య విద్య చదువుకున్న 12 మంది విద్యార్థులను అభినందించారు. ఇందుర్ క్యాన్సర్ హాస్పటల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 250 మందికి ఎక్స్రే ఈసీజీ బ్లడ్ షుగర్ క్యాన్సర్ కు సంబంధించిన స్క్రీనింగ్ చేయడం అభినందనీయం అన్నారు. ఎవరైనా ముందుగా గుర్తిస్తేనే ఏ వ్యాధినైనా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ నడవడికను అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని సూచించారు. ప్రతి మనిషి ఏదో ఒక విధంగా సహాయం చేయాలని తెలిపారు. ఆ సహాయం వల్ల ఇతర కుటుంబాలకు ఎంతో ప్రయోజనం పొందుతుందని అన్నారు. అలాగే గ్రేస్ ఫౌండేషన్ ద్వారా పోలీసులందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలపడం అభినందనీయమన్నారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారులు శ్రీరామ్ అయ్యర్, జంపన్న వర్మ, శ్రీధర్ శేషాద్రి, రవీంద్రనాథ్ సూరి, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ ప్రతిమరాజ్, డాక్టర్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్‌తో పాటు బిస్కెట్లు తింటారా.. మరి ఈ విషయాల గురించి తెలుసా



గిస్తుంటారు. తీపి, ఉప్పు, క్రీమ్ ఇలా ఒక్కొక్కరిదీ ఒక్కో అభిరుచి. మార్కెట్‌లో లైట్, డైట్ బిస్కెట్లు కూడా అందుబాటులోకి వచ్చాయి. వివిధ రకాల తృణధాన్యాలు, ఓట్స్ ఆధారిత బిస్కెట్‌లు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. అయితే, అధికశాతం బిస్కెట్లను రిఫైన్డ్ ఫ్లోర్, చక్కెరలు, ప్రాసెస్డ్ కొవ్వులతో చేస్తారు. ఫలితంగా ఇవి ఆరోగ్యంపై ప్రభావం కచ్చితంగా చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు.టీ తాగేటప్పుడు అధిక శాతం మంది తినే బిస్కెట్‌లలో రిఫైన్డ్ ఫ్లోర్, చక్కెరలు, ప్రాసెస్డ్ ఫ్యాట్స్ అధికంగా ఉంటాయి. వీటిల్లో ఉత్త కెలొరీలు మినహా ఎలాంటి పోషకాలు ఉండవు. కాబట్టి వీటిని రోజూ అస్సలు తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఇక క్రీమ్ బిస్కెట్‌లతో పోలిస్తే సాధారణ బిస్కెట్‌లు మెరుగైనవన్న అభిప్రాయం కూడా జనాల్లో ఉంది. కానీ, ఈ రెండూ దీర్ఘకాలంలో అనారోగ్యాలకు దారితీస్తాయి. రక్తంలో చక్కెరలు, కొలెస్టెరాల్, బీపీ, కొవ్వులను సరిగా నియంత్రించుకోలేని పరిస్థితి వస్తుంది.ఇలాంటి బిస్కెట్‌లను రోజూ తింటే కచ్చితంగా బరువు పెరుగుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బిస్కెట్స్ తినే వారి మెటబాలిక్ హెల్త్ కచ్చితంగా దెబ్బ తింటుందనేది నిపుణులు చెప్పే మాట. అధిక కొలెస్టెరాల్, షుగర్ వ్యాధి వంటి వాటి బారిన పడే ముప్పు పెరుగుతుంది. కాబట్టి, అందుబాటులో ఉన్న బిస్కెట్‌లలో మంచివి ఎంచుకునేందుకు వాటి ప్యాకేజీలపై ఉన్న లేబుల్స్‌ను
జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవాలి.ఉదాహరణకు.. బిస్కెట్ లేబుల్స్‌పై రిఫైన్డ్ ఫ్లోర్, హైడ్రోజినేటెడ్ ఫ్యాట్స్, చక్కెరలు ఉన్నాయని రాసుంటే వాటి జోలికి వెళ్లకుండా ఉండటమే మంచిది. హై ఫైబర్, మిల్లెట్స్, షుగర్ లేకుండా చేసిన వాటినే కొనుగోలు చేయాలి. చాయ్‌తో పాటు తీసుకునే అన్ని బిస్కెట్లు అనారోగ్యానికి దారి తీయకపోయినప్పటికీ వీటి విషయంలో వీలైనంత జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

## వర్షాకాలం.. ఈ కూరగాయలు తినే ముందు 100 సార్లు ఆలోచించండి



కూరగాయలు ప్రయోజనకరంగా ఉంటాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎందుకంటే వాటిలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. కూరగాయలను క్రమం తప్పకుండా తీసుకుంటే, అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతారు. అయితే, వర్షాకాలంలో ఈ కూరగాయలు తినడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, ఏ కూరగాయల గురించి వారు హెచ్చరిస్తున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..వర్షాకాలంలో కాలీఫ్లవర్ తినడం మంచిది కాదు, ఎందుకంటే తేమ కారణంగా బ్యాక్టీరియా, పురుగులు పెరిగే అవకాశం ఉంది. కాలీఫ్లవర్‌లో తేమ ఎక్కువగా ఉండటం వలన, అది త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కడుపు ఇన్ఫెక్షన్లకు కూడా కారణం కావచ్చు.వంకాయవంకాయలలో కూడా టేప్‌వార్మ్ కనిపించే అవకాశం ఉంది. కోసేటప్పుడు పురుగులు కనిపిస్తే, మొత్తం వంకాయను పారవేయాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కొన్ని పురుగులు వంట తర్వాత కూడా జీవించగలవు, వీటిని తింటే ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దాని లార్వా మెదడులోకి ప్రవేశిస్తే, అది ప్రాణాంతక పరిణామాలను కలిగిస్తుంది.

## వేతన జీవులకు అక్కరకొచ్చే 50-30-20 ఫార్ములా




కొందరికి అవసరాలకు సరిపడా డబ్బు ఉండదు. మరి కొందరికీ ఖర్చు విషయంలో అదుపు ఉండదు. దీంతో ఎంత సంపాదించినా నెలాఖరుకు రిక్త హస్తాలే మిగులుతాయి. అయితే, ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు ఓ ముఖ్య సూచన చేస్తున్నారు. ఈ సూచనను యథాతథంగా ఫాలో అయితే లైఫ్‌లో నిశ్చితంగా ఉండొచ్చట. మరి వారు చెబుతున్నా 50-30-20 ఫార్ములా ఏంటో ఈ కథనంలో కూలంకషంగా తెలుసుకుందాం.నిపుణులు చెప్పేదాని ప్రకారం, నెల నెలా వచ్చే జీతాన్ని మూడు భాగాలుగా విడగొట్టాలి. ఒకటి అవసరాల కోసం, రెండోది మనసుకు నచ్చిన ఖర్చుల కోసం, మూడో భాగాన్ని పొదుపు కోసం కేటాయించాలి. అవసరాల కోసం శాలరీలో 50 శాతాన్ని కేటాయించాలి. ఇక ఇష్టాయిష్టాలు తీర్చుకునేందుకు మరో 30 శాతం ఖర్చు పెట్టొచ్చు. చివరిగా మిగిలిన 20 శాతాన్ని మాత్రం ఖచ్చితంగా భవిష్యత్ అవసరాల కోసం పొదుపు చేయాలి. ఈ స్మార్ట్ ప్లాన్‌ను ఎలాంటి మినహాయింపులు లేకుండా అమలు చేస్తే జీవిత చరమాంకంలో ఇబ్బందీ ఉండదు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఈ ఫార్ములాతో ఇప్పటికే లాభపడ్డారు కూడా.మనిషి జీవించేందుకు కావాల్సిన వాటిని అవసరాలని అంటారు. వీటి కోసం పన్ను చెల్లించగా మిగిలిన జీతంలో 50 శాతాన్ని కేటాయించాలి. ఈ బడ్జెట్‌కు మించి అవసరాలు ఉంటే వెంటనే లైఫ్ స్టైల్‌లో మార్పులు చేసుకోవాలి. ఉదాహరణకు ఇంటి అద్దె, పచారీ సామాన్లు, వైద్యం, ఇన్సూరెన్స్ వంటి వాటిల్లో సర్దుబాటు చేసుకోవాలి.
ఇక బతకడానికి అవసరం కానివన్నీ కోరికల కిందకే వస్తాయి. వీటి కోసం శాలరీలో 30 శాతం వరకూ ఖర్చు పెట్టొచ్చు. ఉదాహరణకు మీకు నచ్చిన లగ్జరీ కారు కొనుగోలు, ఏదైనా ఫారిన్ ట్రిప్, నచ్చిన సినిమాకు వెళ్లేందుకు చేసే ఖర్చులు కోర్కెల విభాగంలోకే వస్తాయి. ఈ ఖర్చులతో కేవలం భావోద్వేగ పరమైన సంతృప్తి మాత్రమే కలుగుతుంది. మనసును అదుపులో పెట్టుకుంటే ఇవి లేకపోయినా సంతోషంగా ఉండొచ్చు.

## బంగారం కొనాలనుకునేవారికి షాక్.. మళ్లీ పెరిగిన ధరలు



వేల ఏళ్ల నుంచి వన్నె తగ్గని, ఫేడ్ అవుట్ అవ్వని ఖనిజం ఏదైనా ఉంది అంటే అది కచ్చితంగా బంగారమే అని చెప్పాలి. రోజు రోజుకు బంగారం డిమాండ్ పెరుగుతూ పోతోందే తప్ప తగ్గటం లేదు. జనం బంగారాన్ని ఒంటిమీద నగలాగా మాత్రమే కాకుండా భవిష్యత్ పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. అందుకే ప్రపంచం నలుమూలలా ఉన్న జనం బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష దగ్గర ట్రేడ్ అవుతోంది.భాగ్య నగరంలో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,330 రూపాయల దగ్గర..10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,050 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,500 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది.

## హురున్ యువ పారిశ్రామికవేత్తల్లో శశాంక్ గుజ్జుల, అనుపమ్ పెదరాల




**న్యూఢిల్లీ:** దేశంలో 30 ఏళ్లలోపు యువ పారిశ్రామికవేత్తల జాబితాలో క్విక్ కామర్స్ స్టార్టప్ జెప్టో సహ వ్యవస్థాపకులైన అదిత్ పలిచ, కైవల్య వోహ్రా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. మొత్తం 79 మంది యంగ్ ఆంత్రప్రెన్యూర్ల వివరాలతో కూడిన ఈ జాబితాను అవెండస్ వెల్త్, హురున్ ఇండియా సంయుక్తంగా గురువారం విడుదల చేశాయి. హైదరాబాద్‌కు చెందిన ఎడ్యుటెక్ స్టార్టప్ నెక్స్ట్‌వేవ్ సహ వ్యవస్థాపకులు శశాంక్ రెడ్డి గుజ్జుల, అనుపమ్ పెదరాలకు కూడా ఈ లిస్ట్‌లో స్థానం లభించింది. మిర్యాలగూడకు చెందిన 28 ఏళ్ల శశాంక్ గుజ్జుల, ఏలూరు జిల్లా పెదరాయి గ్రామానికి చెందిన 30 ఏళ్ల అనుపమ్ పెదరాల వరుసగా 29, 30 స్థానాల్లో ఉన్నారు. కాలేజీ విద్యార్థులకు ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో వీరు 2020లో నెక్స్ట్‌వేవ్‌ను ప్రారంభించారు. కాగా, రిలయన్స్ ఇండస్ట్రీసకు చెందిన అనంత్ అంబానీ, రాధిక అంబానీతో పాటు అదానీ గ్రూప్‌నకు చెందిన సాగర్ అదానీ సహా చోటు లభించింది.